Tanjore Saraswathi Mahal Series No. 95

Mannarudasavilasamu

MAHARAJA SERFOJI'S SARASWATHI MAHAL LIBRARY, THE TANJORE TANJORE.
RECEIVED
6 - AUG 1962

423

By

RANGAJAMMA

Tanjore Saraswathi Mahal Series No. 95

MANNARUDASAVILASAMU

(Padya Kavya)

By

RANGAJAMMA

THE TANJORE MAHARAJAH SERFOGI'S SARASWATHI MAHAL LIBRARY ✣ TANJORE ✣

Edited By

V. Sundara Sarma,
PANDIT,
SARASWATHI MAHAL LIBRARY,
THANJAVUR.

423

Published By

Sri S. Gopalan, B.A., B.L.,
HONORARY SECRETARY,
FOR THE ADMINISTRATIVE COMMITTEE,
T. M. S. S. M. LIBRARY,
THANJAVUR.

A. C. **1962**] *S'aka* **1884** [*Price:* **Rs. 5/-**

This book has been published with grant in aid under the Scheme of Publication of classics etc. Sponsored by The Ministry of Scientific Research and Cultural Affairs, Government of India.

ఈ గ్రంథము భారతప్రభుత్వపు వైజ్ఞానిక పరిశోధన మఱియు సాంస్కృతికవ్యవహారముల మంత్రిత్వశాఖయొక్క యార్థికసాహాయ్యమున "సాంస్కృతికగ్రంథప్రచురణప్రణాళిక" క్రిందఁ బ్రచురింపఁ బడినది.

తంజావూరు సరస్వతీమహల్ ప్రచురణము – 95

మన్నారుదాసవిలాసము

(పద్యకావ్యము)

రంగాజమ్మ విరచితము

పరిష్కర్త
విఠలదేవుని సుందరశర్మ,
పండితుఁడు,
సరస్వతీమహల్ గ్రంథాలయము,
తంజావూరు.

తంజావూరు సరస్వతీమహల్ గ్రంథాలయ నిర్వాహక సంఘార్థమై
గౌరవ కార్యదర్శి యగు
శ్రీయుత S. గోపాలన్, B.A., B.L., గారిచే
ప్రచురింపఁబడినది.

A. C. 1962] *S'aka* 1884 [మూల్యము రూ. 5/-

PREFACE

It is well-known that the Nayak Kings who ruled in Thanjavur from 1532 to 1673 and the Maratha Kings who ruled from 1676 to 1855, were lovers of literature and some of them were themselves poets, musicians, artists and authors. The Telugu sections of the Saraswathi Mahal Library bear eloquent testimony to the literary achievements during the Nayak period. It may not be inappropriate to describe the telugu literary works of this period as constituting what may be called the Tamil School of Telugu Literature.

Ramabbadramba, Madhuravani and Rangajamma, are the names of some of the well-known poetesses of this period. The work published in this volume is called Mannarudasavilasamu, a poetic work by the great authoress Rangajamma who adorned the court of Sri Vijayaraghava Nayak, the last of the Nayaks of Tanjore who ruled from 1633 to 1673. It is a Padya Kavya or a regular poetic work depicting the life history of King Vijayaraghava. As King Vijayaraghava was a great devotee of Lord Mannaru or Lord Rajagopalaswamy at Mannargudi in Thanjavur district, the talented poetess has given her work the title of Mannarudasavilasamu. The same theme as in this work was also the motif of her Opera which also bears the same title as this work. This opera was published already by the Andhra Sahitya Parishad at Cocanada in the year 1927. But this poetic work is now published by us for the first time.

Telugu scholars consider that the quality of the poetry contained in this work is of a remarkably high order. Our Telugu pandit Sri V. Sundara Sarma who has done a thorough and excellent job of this work has contributed an introduction to this work, in which he has discussed the peculiarities of this work. It is note-worthy that Rangajamma wove into the texture of her Telugu several Tamil expressions which fit in admirably.

We are thankful to Mr. V. Sundara Sarma for the valuable contribution he has made.

As this work is mainly connected with Sri Rajagopalaswamy Temple at Mannargudi, we thought it necessary to include a few photographs relating to the temple. We are grateful to Sri T. P. Venkatachalam, B. A., Executive Officer, Sri Rajagopalaswamy Devasthanam, Mannargudi, for his kind co-operation in taking the photographs of the temple.

This is one of the eleven works in regional languages which we have taken up for publication with financial aid of the Union Government under the scheme entitled "Publication of Classics". We express our deep gratitude to the Union and State Governments for the timely grants which help us to publish this and other valuable manuscripts found in our library.

THANJAVUR,
15—7—1962.

S. GOPALAN,
Honorary Secretary,
T. M. S. S. M. Library.

శ్రీ

భూమిక

తంజావూరు సరస్వతీమహల్ గ్రంథాలయమునుండి ప్రచురింపఁబడుచున్న యాంధ్రగ్రంథములలో నీ మన్నారుదాసవిలాసముకూడ నొకటి యగును. దక్షిణాంధ్ర భాషావికాసమునకు సంబంధించినంతవఱకు తంజాపురాంధ్రనాయకరాజ యుగము పెద్దగఁ బేరుప్రఖ్యాతుల నార్జించుకొన్నది. ఆంధ్రసారస్వతచరిత్రలోనే తంజాపురాంధ్రవాఙ్మయ మొక ప్రత్యేకవిభాగ మై నాటి సారస్వతోద్యమ ప్రత్యేకతను దిగంతముల కుఁ జాటు దై యుండుట సారస్వతోపాసకు లందఱకును దెలిసిన విషయమే. ప్రబంధములు, ద్విపదలు, యక్షగానములు, పదములు, కీర్తనము లిత్యాది సకలవిభాగములలో నానాఁడు వెల్లివిరిసిన యాంధ్రకవిపండితుల ప్రతిభ తరతరాలకు మార్గదర్శక మైనది. విజయనగరమునఁ గృష్ణదేవరాయలవలె తంజావూరులో రఘునాథనాయకుఁడు (1614–1633) సంస్కృతాంధ్రసారస్వతపోషకుఁడుగాఁ బ్రసిద్ధిఁ గాంచెను. సారస్వతారాధనలోను సారస్వతోపాసకుల గౌరవించుటలోను రఘునాథుఁ డపరభోజుఁ డని విఖ్యాతి నందుకొనెను.

రఘునాథనాయకుని తర్వాత నతని కుమారుం డైన విజయరాఘవనాయకుఁడు (1633–1673) దక్షిణాంధ్రనాయకరాజ్యసింహాసనము నధిష్ఠించి యనుస్యూతముగ సారస్వతోద్యమమును సాగించెను. అతని లేఖినికూడ కొన్ని యపూర్వగ్రంథములను సృజించినది. అవి యన్నియు 17-వ శతాబ్దపు సారస్వతోద్యమచిహ్నములుగా నేటికిని మనముం దున్నవి. కామరుసు వెంకటపతి సోమయాజి, చెంగల్వ కాళకవి మొదలయిన యుద్దండకవిపండితులతో నిండియుండిన దీతని యాస్థానము. ఆనాఁడు తెలుఁగుతల్లి తంజావూరులో నింతింతనరాని గౌరవమును బొందెన దనుట సత్యదూరము కాదు

రఘునాథవిజయరాఘవనాయకుల యాస్థానములలోని విశేష మేమన వనితారత్నములుగూడ నాస్థానకవయిత్రులుగా నట స్థానమును వహించుటయే. రఘునాథనాయకుని కాలమున రామభద్రాంబ, మధురవాణి మొదలగు స్త్రీరత్నము లాస్థానకవయిత్రులుగా వెలసి రనుట రంగాజమ్మయొక్క యీ క్రింది పద్యమువలన స్పష్ట మగుచున్నది

తే. గీ. అయ్య(దినముల) రామభద్రమ్మ మధుర
వాణికాంబయు సరసగీర్వాణభాష
నిట్టి కృతులను రచియించి యిలను గీర్తిఁ
జాలఁ గాంచిరి సుకవులు సన్నుతింప.

(మన్నారుదాసవిలాసము ప్ర. ఆ. ప–18.)

రంగాజమ్మ

విజయరాఘవనాయకుని యాస్థాన మంటపమునఁ జేరొక్కనఁదగిన స్థానము నాక్రమించిన విదుషీమణులలో రంగాజమ్మ చాల ముఖ్యురా లని చెప్పవలసి యున్నది. తంజావూరులో మొట్టమొదటిసారిగా విజయరాఘవనాయకునిచేత నే కనకాభిషేకముఁ గొన్న యాంధ్ర విదుషీరత్నముగదా! రంగాజమ్మ. బహుభాషా కోవిదయు విదుషీమణియుఁ గవయిత్రియు నగు రంగాజమ్మ కృతులను గుఱించియు, నాస్థానమున నామె స్థానమును గుఱించియు, విజయరాఘవ నాయకునికి నామెకును గల సంబంధమును గుఱించియు విపులముగా [1]"ఉషాపరిణయము" అను గ్రంథముయొక్క యుపోద్ఘాతమునఁ జర్చింపఁబడియున్నది. మరల నవి యన్నియు నిట జేరొక్కనుట చర్వితచర్వణమే కాఁగలదు.

మన్నారుదాసవిలాసము

మన్నారుదాసవిలాస మను మఱియొక గ్రంథముకూడ యక్షగానరూప మున నీ రంగాజమ్మచేతనే విరచింపఁబడియున్నది. ఆ గ్రంథము కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తువారిచే 1927-వ సంవత్సరమునఁ బ్రచురింపఁబడియున్నది. ఆ గ్రంథముయొక్క మఱియొక తాళపత్రప్రతియే యిది యగు నను భ్రమతో సవివరణసూచీపత్రమున నీ గ్రంథముకూడ ముద్రితగ్రంథముల కోవలోఁ జేర్చఁబడి యున్నది.* కాని పరిశీలనానంతర మిది యముద్రిత మని తేలినది. తంజాపురాధీశుఁ డైన విజయరాఘవనాయకునికి మన్నారుదాసుఁ డనియు మఱియొక పేరు ప్రసిద్ధి యైనది. మన్నారుగుడి క్షేత్రమున వెలయు శ్రీరాజగోపాలస్వామిభక్తుఁ డగుటయు నాతని యనుగ్రహవిశేషబలమున నితఁడు జన్మించుటయు నీ ప్రసిద్ధికి కారణము లైనవి. అతని చరిత్రయే యిందుఁ బ్రధానకథావస్తు వగుటకతన నిది "మన్నారుదాసవిలాస"మని పేరొక్కనఁబడియున్నది.

మాతృకలు

ఈ 'మన్నారుదాసవిలాస' ప్రబంధమునకు తంజావూరు సరస్వతీమహల్ గ్రంథాలయమున రెండు మాతృకలు గలవు. రెండు మాతృకలును దాటియాకు

---

1. రంగాజమ్మకృతి యైన యీ యుషాపరిణయ ప్రబంధము తంజావూరు సరస్వతీమహల్ గ్రంథాలయమువారిచే 1955-వ సంవత్సరమునఁ బ్రచురింపఁబడియున్నది. పరిష్కర్త—శ్రీ విశల దేవుని సుందరశర్మ.

* See the Descriptive catalogue of the Telugu Manuscripts in the T. M. S. S. M. Library, Tanjore. Vol. I. No. 213 and 214; Published by Andhra University in the year 1933.

అలో వ్రాయఁబడినవియే. మొదటిది (D. 213) M. 245 సంఖ్యగల యది గ్రంథ లిపిలో వ్రాయఁబడియున్నది. రెండవది (D. 214) M. 246 సంఖ్యగల యది తెలుఁగులిపిలో వ్రాయఁబడియున్నది. మొదటిదానిలో 287 ఆకులును, రెండవ దానిలో 126 ఆకులును గలవు. పంచమాశ్వాసపు అసంపూర్ణమైన 116-వ పద్యముతో 246 సంఖ్యగల తెలుఁగులిపి గ్రంథము నిలిచిపోయినది. అద్దానికి దర్వాతి భాగము కొంతవఱకు 245 సంఖ్యగల గ్రంథలిపిగ్రంథమున లభించుచున్నది. కడకు పంచమాశ్వాస మసంపూర్ణముగనే యున్నది. అయినను స్వల్పభాగము మాత్రమే పంచమాశ్వాసమున లోపించినది. ఇంచు మించు గ్రంథభాగ మంతయు నున్నట్లే గ్రంథస్థితిని జూచిన దోఁచగలదు. ఈ రెండు మాతృకలను బరిశీలించి చూడ గ్రంథలిపిని వ్రాయఁబడియున్న మాతృక చాల ప్రాచీన మైనదిగను జాల వఱకు శుద్ధ మైనదిగను నుండుటచే నీ రెండు మాతృకలలోను గ్రంథలిపిమాతృక మూలగ్రంథ మగు నని చెప్పవచ్చును. రెండు గ్రంథముల పరిశీలనానంతరమే యీ ముద్రణము జరిగినది. గ్రంథలిపిలో వ్రాయఁబడియున్న గ్రంథము "క" గ్రంథముగాఁ బరిగణింపఁబడియున్నది. కొంతవఱకు శుద్ధముగను మంచి స్థితిలోను నున్నందున తెలుఁగులిపిమాతృక యీ ముద్రణమునఁ బ్రధానగ్రంథముగా స్వీకరింపఁబడియున్నది. ప్రధానగ్రంథమందలి పాఠములను దిద్దుపట్ల యథామాతృకా పాఠములు క్రింద (Foot Note) "క" గ్రంథపు పాఠములతోఁగూడ నివ్వబడి యున్నవి. దొరకుచున్నట్టి రంగాజమ్మ కృతులలో నీ మన్నారుదాసవిలాసము కట్టకడపట ముద్రింపఁబడున దైనను నామెచే మొట్టమొదట రచింపఁబడిన దీగ్రంథమే యనుట విజ్ఞలోక మెఱిఁగినదే.

ప్రతిపాద్యము

ప్రబంధరూపమునఁ దన చరిత్రమును వర్ణింపుచు శ్రీరాజగోపాలస్వామి యొక్క ఫాల్గుణోత్సవమునుగూడ నందు వర్ణింపు మను విజయరాఘవనాయకుని కోర్కెయే రంగాజమ్మయొక్క యీ కృతికి మూలము. తంజాపురాంధ్రనాయక రాజుల పరంపరలో వచ్చిన విజయరాఘవనాయకుఁడు సకలరాజ్యభోగములతో విలసిల్లుచు నిలవేల్పును జంపకవననేతయు నగు శ్రీరాజగోపాలస్వామికి ఫాల్గుణోత్సవమును జేయ సంకల్పించుట ప్రథమాశ్వాసమునఁ బ్రతిపాద్యము.

శ్రీరాజగోపాలస్వామియొక్క ఫాల్గుణోత్సవనిర్వాహణార్థము విజయరాఘవనాయకుఁడు బయలుదేరుట, వసంతాగమనము, ఫాల్గుణోత్సవవర్ణనము, తదవసరమున రాజచంద్రుని పుత్రిక యగు కాంతిమతి సౌధాగ్రసీమనుండి శ్రీరాజగోపాలుని సేవించి చక్కని పతిని గోరుట, కాంతిమతి విజయరాఘవుని చక్కదనమును జూచి మోహించుట, విజయరాఘవుఁడు పరివారముతో నిజనివాసమునకు

మరలుట, కాంతిమతి స్వప్నమున విజయరాఘవునితోఁ గలిసి మేల్కని మోహపరవశ యై పరితపించుట, చెలులు కాంతిమతికి శైత్యోపచారములఁ జేయుట, వనకేళి, జలకేళి, మన్మథారాధనాదులు ద్వితీయాశ్వాసమునఁ బ్రతిపాద్యములు.

కాంతిమతియొక్క మాన్మథప్రలాపములు, విలాసవతియను చెలి కాంతిమతియొక్క స్థితిని గని కారణం బడుగుట, విలాసవతి విషయములనన్నియు నెఱింగి విజయరాఘవుఁ గూర్చ సమ్మతించుట, విజయరాఘవునొద్దకు విలాసవతి బయలుదేరి యతనికిఁ గాంతిమతీసౌందర్యాతిశయచాతుర్యాదులఁ దెలియఁజేసి యామెను బెండ్లియాడుటకు నాతని సమ్మతింపఁజేసి మరలివచ్చి కాంతిమతికి జరిగిన వృత్తాంతములనెల్ల నెఱింగించుట, కాంతిమతి యామె సామర్థ్యమునకు మెచ్చుకొనుట, ఇత్యాదులు తృతీయాశ్వాసప్రతిపాద్యములు.

విజయరాఘవుఁడు మన్మథబాణవిద్ధుఁడై పరితపించుట, యతని కాంతలు కలవరపడుట, విషయము నెఱింగిన శ్రీనివాసతాతయాచార్యులు విజయరాఘవుని సమాశ్వాసపరచి, వివాహనిశ్చయార్థము రాజచంద్రుని గాంచి వివాహము నిశ్చయించుట, యావార్తను విజయరాఘవున కెరుకసేయ నతఁ డానందించుట యిత్యాదులు చతుర్థాశ్వాసమునఁ బ్రతిపాదితములు.

పంచమాశ్వాసమునఁ గాంతిమతీవిజయరాఘవుల వైవాహికవైభవము, సంయోగవియోగశృంగారవర్ణనయు, కాంతిమతితోఁ గూడి విజయరాఘవుఁడు తంజాపురమున కేతెంచి సుఖంబున నుండుట మొదలగునవి వర్ణితములు.

విచిత్ర కథ

* మద్రాసు ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున "అల్లాడ విజయభూపతి సింహవిలాసము" అను నొక ప్రబంధ మున్నది. అయ్యది రాచవీటి నరపతి పుత్రిక యగు సౌందరీదేవిచే రచింపఁబడియున్నది. ఆమె తల్లి పేరు మౌక్తికాంబ. సౌందరీదేవి తన భర్త యగు అల్లాడ విజయభూపతిసింహుని శృంగారచరిత్రమును వర్ణింపుచు వ్రాసిన ప్రబంధ మిది. కాని విజయరాఘవుని చరిత్రను వర్ణింపుచు రంగాజమ్మచే వ్రాయఁబడిన యీ మన్నారుదాసవిలాస ప్రబంధమునే కర్త పేరు

* See the Descriptive catalogue of the Telugu Manuscripts in the Govt. Oriental Mss. Library, Madras, Vol. II. Prabandhas – Srngaraprabandhas (Part II) Page No. 1040 Ms. No. 786.

It is understood that the above Ms. was transfered to the Sri Venkateswara University Oriental Institute, Tirupathi.

కృతినాయకుని పేరు మొదలగు వానినిమాత్రము మార్చివేసి మిగిలిన భాగముల నటులనే యుంచఁగా సిద్ధించిన గ్రంథ మిది. ఇది బాహాటముగా జరిగిన గ్రంథ చౌర్యముతక్క వేరు కాదు. అదియునుగాక సౌందరీదేవియొక్క యునికియే సందేహాస్పద మౌటను జరిత్ర రుజువుచేయుటయు వింతలో వింత. పై "యల్లాడ విజయభూపతిసింహవిలాస" మతిస్వల్ప మగు మార్పులతో నీ రంగాజమ్మకృతి యగు మన్నారుదాసవిలాసమే గాని వేరు కాదనుట స్పష్టము. నాయకనామాదుల మార్పుల కాస్కారములేని చోట్ల మన్నారుదాసవిలాసములోని పద్యముల నటులనే యాగ్రంథమునందుఁ జూడఁగలుగుటయు నీ యభిప్రాయమును మఱింత బలపరచు చున్నది. చూడుడు:—

మన్నారుదాసవిలాసము — ద్వితీయాశ్వాసము ప. — ౯.

ఉ. ఎంతయు వేడ్కగాంచ నవనీశు మహోత్సవముం గనుంగొనఁ
గాంతలు తాము లోకమునఁ గల్గు బుధోత్తము లేఁగుదేర న
త్యంతమనోహరాకృతిని దానును వచ్చె వసంత మంత నే
కాంతసుగంధవాసితదిశాంతలతాంతము సంతసంబునన్.

అల్లాడ విజయభూపతిసింహవిలాసము — ద్వితీయాశ్వాసము

ఉ. ఎంతటి వేడ్కఁగాంచె నవనీశుమహోత్సవముం గనుంగొనఁ
గాంతలు దాము లోకమునఁ గల్గు బుధోత్తము లేఁగుదేర న
త్యంతమనోహరాకృతిని దానును వచ్చె వసంత మంత నే
కాంతసుగంధవాసితదిశాంతలతాంతము సంతసంబునన్.

ద్వితీయాశ్వాసము	అల్లాడ
మన్నారుదాసవిలాసము	విజయభూపతిసింహవిలాసము

మొదటి పద్యము

క. శ్రీవిజయరాఘవాధిప భూవలయప్రాజ్యరాజ్యపోషణదక్షా! శ్రీవత్సకలితవక్షా! శ్రీవిజితఘనప్రకాశ! చెంగమలేశా!	క. శ్రీవిజయభూపతినృప భూవలయప్రాజ్యరాజ్యపోషణదక్షా! శ్రీవత్సకలితవక్షా! శ్రీవరమహేంద్రపురీశ! శ్రీలక్ష్మీశా!

అదియునుంగాక యీక్రింది పద్యములను బరిశీలించిన నామె చేసిన గ్రంథ చౌర్యము బట్టబయలు కాఁగలదు. కడపటి చరణమున యతిస్థానమునకు సరివచ్చు

నట్లుగాఁ దనకృతినాయకుని పేరును బొందించలేకపోయినది సౌందరీదేవి. అదే పద్యము రంగాజమ్మ యొక్క మన్నారుదాసవిలాసమునం దీ క్రింది విధమున సకల విధము లగు పొందికలతో సమరియుండుటయు గమనించఁదగినది. చూడుడు:—

ముక్తపదగ్రస్త సింహావలోకన కందపద్యము.

ధీ రాజిలఁ జన వీరా
వీరాయితకేళి నిన్ను వెలకుఁ గొనేరా
నేరాల కేమి రారా
రారాపులు మాని విజయ**రాఘవధీరా!**

మన్నా. దా. వి., ఆశ్వా – 3. ప. – 16.

ధీ రాజిలఁ జన వీరా
వీరాయితకేళి నిన్ను వెలకుఁ గొనేరా
నేరాల కేమి రారా
రారాపులు మాని విజయ**భూపతిధీరా!**

అల్లాడ విజయభూపతిసింహావిలాసము.

పై విషయముల నన్నిటిని బాగుగఁ బరిశీలించిన తరువాత సుస్పష్టముగఁ దేలిన గ్రంథచౌర్యమును గమనించినచోఁ జింతించని సహృదయుఁ డుండఁడు.

వైశిష్ట్యము

రంగాజమ్మ యొక్క మొట్టమొదటి ప్రబంధ మగు నీ మన్నారుదాసవిలాసము సకలవిధములఁ బ్రత్యేకత వహించియుండుట గమనించఁ దగినది. ఇందుఁ దన నాయకునే కృతినాయకునిఁ జేసి యాతని యిలవేల్పగు శ్రీరాజగోపాలునిఁ గృతిభర్తగఁ జేసెను. సారస్వతదృష్టిలో మాత్రము కాకుండఁ జారిత్రికముగాఁ గూడ నొకింత ప్రాముఖ్యము గల దీ గ్రంథమునకు. ఆనాటి సాంఘికవ్యవహారములు, ఆచారములు, సంప్రదాయములు మొదలగున వెన్నియో యీ మన్నారుదాసమున గోచరించఁగలవు. 17-వ శతాబ్దమున భూపాలకు లాదిగా సకలజనుల వస్త్రాభరణాదులు, భక్ష్యాదులు కూడ దీని నాధారముగఁగొని కొంతవఱకు నిర్ణయింపవీ లున్నది. ఇందలి భోజనవచనము దక్షిణదేశమున నానాఁడు వాడుకలో నుండిన భక్ష్యవిశేషముల నన్నిటిని దెలుపును. వానిలోఁ గొన్ని నేఁడు వ్యవహారములో లేకపోవుటయు, గొన్నింటి స్వరూపమే తెలియకయుండుటయు, గొన్నింటి పేళ్లు మాత్రము పరిచితము లై యుండుటయు విశదమే.

శైలి

రంగాజమ్మకృతులు సారస్వతప్రపంచమునకుఁ గ్రొత్త కావు. శృంగార రసతరంగితమృదుమధురకవితాసందర్భము లాఁమెయొక్క యితరగ్రంథములందు వలె నిందును మనోజ్ఞము లై రసికరంజకము లై యున్నవి. పురాణేతిహాసాదులలోని ప్రసిద్ధేతిహాసమునుగాక ప్రభువునకు సంబంధించిన కథనే ప్రధానకథావస్తువుగాఁ గొని సమకాలికు లైనవారు ప్రబంధమును రచించి రసజ్ఞమండలి తలలూప ప్రభువుచే సెబా సనిపించుకొనుట చాల కష్ట మనుట విజ్ఞలోకవిదిత మే. అట్టి గౌరవమును విజయరాఘవనాయకునిచేఁ బడసిన యీ రంగాజమ్మయొక్క కవితామాధుర్యమును వేరుగఁ జెప్పఁ బనిలేదు.

శ్రీరాజగోపాలస్వామియొక్క ఫాల్గుణోత్సవమును వర్ణించుపట్లఁ గొన్ని తమిళపదములను గూడఁ బ్రయోగించియున్న దీ రంగాజమ్మ. అవి యుత్సవనిర్వహణమునఁ గొన్ని సందర్భములను సూచించు పారిభాషికపదము లై యున్నవి. వైష్ణవసంప్రదాయసిద్ధము లగు వానిని యథాతథముగాఁ బ్రయోగించియుండుటయు గమనించఁదగినది. చూడుడు:—

1.	వైరముడి	ఆశ్వాసము	2	పద్యం	23
2.	తిరువంది కాపు	,,	2	వచనం	49
3.	సేతి	,,	2	,,	49

ఈ విధముగఁ దమిళపదములను మాత్రమేకాక *"సేన" యిత్యాది వ్యావహారికాంధ్ర పదముల ప్రయోగములను గూడ నిందు జూడవచ్చును.

చంపకారణ్యక్షేత్రము (మన్నారుగుడి)

* ఈ చంపకారణ్యక్షేత్రమున వెలయు శ్రీరాజగోపాలస్వామిని నిలవేల్పుగాఁగొని యారాధించుట బహుశః రఘునాథనాయకుని కాలమునుండి ప్రారంభింపఁబడియుండ నొప్పును. మన్నారుగుడిక్షేత్రవాసుఁ డగు శ్రీరాజగోపాలస్వామియొక్క యనుగ్రహమున నీ విజయరాఘవుఁ డుదయించె నని విజయరాఘవుని

---

1. వైరముడి = వజ్రములు పొదిగిన కిరీటము.
2. తిరువందికాపు = దృష్టిదోషపరిహారార్థము చేయు (హారతివంటి) క్రియ.
3. సేతి = శయనాగారము.

*సేన = చాల. ఈ పదము రాలయసీమలో నధికముగాఁ జిత్తూరుమండమున 'అధికము' అను నర్థమునఁ బ్రయోగింపఁబడుచున్నది. ఆశ్వా — 2. పద్యం — 61.

*ఈ మన్నారుగుడి యను చంపకారణ్యక్షేత్రము తంజావూరి కాగ్నేయ దిగ్భాగమున సుమారు 35 మైళ్ళ దూరమున గలదు. ఇచ్చటి పుణ్యతీర్థమునకు హరిద్రానది యని పేరు.

కాలపు కృతు లెల్ల నుద్ఘోషించుచున్నవి. అట్టిదే నిజమైనచో వారికి కులదైవముగా నాదేవుఁడు వెలయుటలో నాశ్చర్య ముండదు. విజయరాఘవుని కృతు లన్నిటిలోను శ్రీరాజగోపాలస్వామిప్రార్థనయె యాది *పద్యమై యొప్పును. అతిప్రాచీనమై యొప్పు శ్రీరాజగోపాలదేవాలయమం దనేకస్థలముల నాయకరాజుల కాలపు శిల్పకళావైదగ్ధ్యము నేటికిని మనల భ్రమింపఁజేయుచున్నది. ప్రతివారును జూచి యానందింపఁదగిన శిల్పసౌందర్యముతో నిండియున్న దాదేవాలయము.

నారదముని యొక్క యుపదేశమున వహ్నిముఖమహర్షి యొక్క కుమారులైన గోప్రళయ గోభిల మహామునులు పరవాసుదేవుని యొక్క కృష్ణలీలావైభవాదుల దర్శించి ముక్తిని బడసి రని క్షేత్రమాహాత్మ్యము వివరించుచున్నది.

దేవాలయమునఁ గల శిలాశాసనాదులఁ గొన్నింటిని బరిశీలించిన నాదేవాలయ మతిప్రాచీన మగుట తెలియఁగలదు. చోళరాజులనాటి శిలాశాసనములు గొన్ని దేవాలయమునకు సంబంధించిన కొన్ని విషయముల వ్యక్తీకరించునవి యై యున్నవి. విశేషించి రాజాధిరాజచోళమహారాజు యొక్క పేరందు గానంబడుటచే నించుమించు క్రీ. శ. 11-వ శతాబ్దపు శాసనము లని వానిని నిశ్చయింపవచ్చును. రాజాధిరాజచోళుఁడు క్రీ. శ. 1012 నుండి 1044 వఱకు చోళమండలమును బరిపాలించిన రాజేంద్రచోళుని పుత్రులలో నొకఁడు. అట్టిపట్ల నీ దేవాలయనిర్మాణాదులు క్రీస్తుశకము 10-వ శతాబ్దమునకుఁ బూర్వమే జరిగియుండవచ్చునేమో యనుట సమంజసమే యగును. కాని నేటి దేవాలయపు ఆకృతి, యందలి మంటపములు, శిల్పకళానిపుణత యిత్యాదు లన్నియు నాయకరాజుల కాలమును జెప్పక చెప్పుచున్నవి. అపూర్వవైశిష్ట్యములతోఁ గూడిన యీ దేవాలము విషయమున విశేష శ్రద్ధఁ జూపి 17-వ శతాబ్దమున నాయకరాజు లనేకమంటపాదుల నిర్మాణాదులచే

---

*విజయరాఘవుని కృతులలో నాదిపద్యమై యొప్పు శ్రీరాజగోపాలస్తుతి.

సీ. భోజకన్యాముఖాంభోజరాజమరాళ !
సత్యాఘనస్తనస్తబకభృంగ !
జాంబవతీవిలోచనచకోరశశాంక !
మిత్రవిందాతటిన్మేఘరూప !
భద్రావశావశాభద్రదంతావళ !
వరసుదంతామనోవనమృగేంద్ర !
లక్షణారూపకలాపినీపర్జన్య !
భానుసుతాలతాపారిజాత !

తే. గీ. షోడశస్త్రీసహస్రచక్షుఃప్రసార !
హారసారమసారమోహనశరీర !
విజయరాఘవభూపాలభజనలోల !
కేలు మోడ్చెద రాజగోపాల ! నీకు.

నా దేవాలయము నభివృద్ధికిఁ దెచ్చి నిత్యోత్సవాదికైంకర్యముల నాదేవు నారాధించువారై ధన్యచరితులైరి. నాటి వైభవము కుందకయుండుటను దేవాలయమున నేటికిని మనము చూడవచ్చును.

ఈ రీతిగ శ్రీ రాజగోపాలనిత్యసేవాతత్పరు లగు నాయకరాజులు విశేషించి విజయరాఘవుఁడు తన భక్త్యతిశయవిశేషమును బ్రకటించుకొని తన్మూలముగ నితరుల కాదేవుని మహిమాతిశయముల నెఱిఁగించుటకై తన శిలావిగ్రహములనే యా దేవాలయమున స్థాపించెను. గర్భగృహద్వారమునకు ముందున్న వాకిలిదగ్గర విజయరాఘవనాయకుఁడు సపత్నీకుఁడై కరములు మొగిడ్చి యాదేవుని సతతము సేవించునట్లు శిలావిగ్రహము లున్నవి. మఱియు గర్భగృహద్వారమునకుఁ బూర్వము భార్యాసమేతుఁడైన విజయరాఘవనాయకుఁడు భక్తిపారవశ్యమున శ్రీరాజగోపాలునకు దండప్రణామం బాచరించునట్లు చెక్కించఁబడిన శిలావిగ్రహములు దేవాలయసందర్శనస్వామిసేవాతత్పరులై వచ్చువారి నందఱిని భ్రమింపఁజేయఁ గల విధముగ నమరియున్నవి.

ఈ మన్నారుదాసవిలాసప్రబంధమునకును నా శ్రీరాజగోపాలుఁడే కృతిభర్త యగుటయు, కృతినాయకుఁడైన మన్నారుదాసుని యిష్టదైవమును గులదైవమును నగుటయు నీ కృతిని శ్రీరాజగోపాలస్వామి ఫాల్గుణోత్సవవర్ణనము ప్రాధాన్యము వహించుటయు గారణముగా నీ గ్రంథమునకును నా దేవాలయమునకును నెంతేనియు సంబంధము గల దనుటలో సందియము లేదు. అందుచేత నా దేవాలయమునకు సంబంధించిన కొన్ని ఛాయాచిత్రములును దేవాలయమునందలి (పైనఁ బేర్కొన్న) విజయరాఘవనాయకాదుల శిలావిగ్రహములయొక్క ఛాయాచిత్రములును నీ గ్రంథమునఁ బ్రచురించుటకు సంకల్పించఁబడినవి. ఆ సంకల్పము కార్యరూపమును ధరించుట కనుకూలముగ నీ గ్రంథాలయకార్యనిర్వాహకసమితి గౌరవకార్యదర్శి యగు శ్రీయుత S. గోపాలన్, B A., B. L., గారు దయతో వానిని సంగ్రహించుట కనుమతి నొసంగిరి. పై ఛాయాచిత్రములను దీయుటకు మన్నారుగుడి శ్రీరాజగోపాలస్వామి దేవస్థానపు నిర్వాహకాధికారి యగు శ్రీయుత T. P. వెంకటాచలం, B. A., గారు అన్ని విధముల సౌకర్యములను గలుగఁజేసి సహకరించిరి. పైవారి కివే మా హార్దాభివాదములు. ఆయాచిత్రముల వివరణ మాయాచిత్రములతోడనే యివ్వఁబడియున్నది.

ఉపసంహారము

తంజాపురాంధ్రనాయకరాజుల వైభవోన్నతికిఁ బ్రబలనిదర్శన మగు 17-వ శతాబ్దపు దక్షిణాంధ్రసాహిత్యములో విశిష్టస్థానము నాక్రమించఁగల ప్రబంధమగు నీ మన్నారుదాసవిలాసమును బరిష్కరించుటకు నన్ను నియమించి మిగులఁ

ప్రోత్సాహ మొనరించినవారును నీ గ్రంథాలయ నిర్వాహకసంఘ గౌరవకార్యదర్శియు నగు శ్రీయుత S. గోపాలన్, B. A., B. L., గారికి నా హార్దాభివందనముల సమర్పించుచున్నాను. విజయరాఘవవిలాసమును విజయవంతముగఁ బ్రచురించుపట్ల నిర్దుష్టముగను త్వరితముగను ముద్రణ సాగించి తోడ్పడిన చిత్తూరు "విజయ" ముద్రణాలయమువారి కివే మా హార్దధన్యవాదములు.

రంగాజమ్మవిరచిత మగు నీ మన్నారుదాసవిలాసము సహృదయాంధ్రపాఠక మహాజనుల హృదయావర్జక మై చారిత్రకసాహిత్యగవేషణావిచక్షణుల పరిపూర్ణాదరణకుఁ బాత్రము కాఁగలదని యాశించి యింతటితో విరమించుచున్నాను.

నమః శ్రీరాజగోపాయ చంపకారణ్యవాసినే।
హేమాబ్జనాయికాసక్తనేత్రాబ్జాయ పరాత్మనే॥

శమ్.

తంజావూరు,
30–5–1962.

విశలదేవుని సుందరశర్మ.

విషయసూచిక

ప్రథమాశ్వాసము

విషయము	పుట
ఇష్టదేవతాస్తుతి	1
సుకవిస్తుతి	2
కృత్యవతారిక — విజయరాఘవనాయకుఁడు (కథానాయకుఁడు)	3
కథానాయకుని వంశాభివర్ణన	6
విజయరాఘవనాయకుని జన్మప్రకారము	11
విజయరాఘవవైభవము	13
షష్ఠ్యంతాలు	15
కథాప్రారంభము — తంజాపురవర్ణన	16
వారస్త్రీవర్ణన	18
చాతుర్వర్ణ్యవర్ణన	19
గజతురగపదాతివర్ణన	19
విజయరాఘవుఁడు శ్రీరాజగోపాలస్వామికి ఫాల్గుణోత్సవముఁ జేయ సంకల్పించుట	20

ద్వితీయాశ్వాసము

విజయరాఘవుఁడు శ్రీరాజగోపాలస్వామి ఫాల్గుణోత్సవమునకు బయలుదేరుట — వసంతాగమనము	23
విజయరాఘవుఁడు సర్వాలంకారభూషితుఁడై శ్రీరాజగోపాలస్వామి ఫాల్గుణోత్సవమును దిలకించి వినుతు లొనర్చుట—ఫాల్గుణోత్సవవర్ణన	26
రాజచంద్రునిపుత్రి కాంతిమతి సౌధాగ్రసీమనుండి శ్రీరాజగోపాలుని దర్శించి చక్కనిపతి గావలె నని కోరుట	29
కాంతిమతి విజయరాఘవుని జూచి యతని యందచందముల కాశ్చర్యపడి యతని గుణములఁ గీర్తించుచు మోహించుట	31
విజయరాఘవుఁడు నిజాంగనలతో నంతఃపురంబుం జేరుట	34
కాంతిమతి స్వప్నమున విజయరాఘవునితోఁగలసి మోహపరవశ యగుట	35
చెలులు కాంతిమతిం గని పలుకరించుట	36

పుట

కాంతిమతికి విజయరాఘవునిపై మోహ మధికరించుట — కింకర్తవ్యతా మూఢ యై కాంతిమతి పరితపించుట 37
కాంతిమతి యున్నతి రెఱింగిన చెలులు శైత్యోపచారముఁ జేయ నెంచి కాంతిమతిని వనకేళి కాహ్వానించుట - వనకేళి 40
చెలులు కాంతిమతితోఁ గలసి జలకేళి సల్పుట 44
మన్మథారాధనము 47
సూర్యాస్తమయ చంద్రోదయవర్ణన 48

తృతీయాశ్వాసము

చెలులు కాంతిమతికి శైత్యోపచారములఁ జేయుట 51
శైత్యోపచారము నిష్ఫల మగుట—మన్మథబాణవిద్ధ యగు కాంతిమతియొక్క మాన్మథప్రలాపము 52
కాంతిమతిస్థితి నెఱింగిన సఖులలో నొకతె యగు విలాసవతి యను చెలి కారణం బడుగుట 55
కాంతిమతి సకలవృత్తాంతంబులను విలాసవతికిఁ దెలియఁజేసి విజయరాఘవుఁ గూర్పఁగోరుట — విలాసవతి సమ్మతించుట — సూర్యోదయవర్ణన 58
కాంతిమతి యనుమతిఁ గైకొని విలాసవతి విజయరాఘవునొద్దకు బయలుదేరుట 60
విలాసవతి విజయరాఘవుఁజేరి కాంతిమతీసౌందర్యాతిశయమును, చాతుర్యమును వర్ణించి యామెను బెండ్లియాడ వేడుట, మన్నారుదాసుఁడు (విజయరాఘవుఁడు) సమ్మతించుట 62
విలాసవతి కాంతిమతివద్దికి మరలి సకలవృత్తాంతబుల నెరుకపరచుట 68
విలాసవతి చేసిన యుపకారమునకుఁ గాంతిమతి యామెను మెచ్చుకొనుట 70

చతుర్థాశ్వాసము

మన్నారుదాసుఁడు మాన్మథశరాహతుఁడై ప్రలాపించుట 73
మన్నారుదాసుని కాంత లతనిపై ఖరి నెఱింగి కలవరపడుట 79
మన్నారుదాసుని కాంతలమూలముగ విషయము నెఱింగిన శ్రీనివాస తాతయాచార్యులు పూర్వజన్మ వృత్తాంతంబులఁ జెప్పి విజయ రాఘవుని సమాశ్వాసపరచుట 80
శ్రీనివాసతాతయాచార్యులు వివాహనిశ్చయార్థమై రాజచంద్రునివద్ది కేతెంచుట — వివాహ నిశ్చయము 83
శ్రీనివాసతాతయాచార్యులు వివాహమంగళవార్తను మన్నారుదాసున

పుట

కెజింగించుట — మన్నారుదాసుడును మన్ననారును సేవించి యానందించుట 80

పంచమాశ్వాసము

రాజచంద్రునితోఁ గలసి శ్రీనివాసతాతయాచార్యులు కాంతిమతీవిజయ రాఘవుల వివాహమునకు ముహూర్తమును నిశ్చయించుట 92
పట్టణ వివాహమంటపాలంకరణము 93
శ్రీనివాసతాతయాచార్యులు మన్నారుదాసునకు వివాహమంగళ పూర్వాంగములను జరిపించుట — కంకణధారణము 94
కాంతిమతీవైవాహికాలంకరణము — కంకణధారణము 97
మన్నారుదాసుఁడు వైభవము చెలఁగ వివాహమంటపముచేరుట — రాజచంద్రుఁడు సగౌరవముగా నతని నాహ్వానించి కన్యాదానము చేయుట 99
వధూవరపరస్పరావలోకనము 101
మాంగల్యధారణము — తలంబ్రాలు — సప్తపది — బువ్వము 102
నాగవల్లి 106
పాన్పు 108
రాజచంద్రుఁడు వధూవరులకు బహుమతుల నొసంగి పుత్రికకు బుద్ధులు సెప్పుట 108
అప్పగింత 110
కాంతిమతిని దల్లి యాశీర్వదించుట — వధూవరు లూరేఁగుట 111
పడఁతులు శయనాగారము నలంకరించుట — సంయోగవియోగ శృంగారములు 113
ఏకశయ్యావిరహము 117
మేలుకొలుపు 118
కాంతిమతితోఁ గూడి విజయరాఘవుఁడు శ్రీరాజగోపాలు ననేకవిధంబుల నుతించి జనులు బహుభంగులఁ బొగడ నిజనగరంబైన తంజావురిని బ్రవేశించి సుఖంబున నుండుట 118
విన్నపము 119
ఫలశ్రుతి 122

తప్పొప్పులు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
46	21	మేైన	మేలైన
63	12	ప్రముఖ బు	ప్రముఖంబు
71	26	పృధ్వీ	పృథ్వీ
72	1	క్ష్మాపతి !	క్ష్మాపతి
89	8	కుసుమధామం	కుసుమదామం
108	23	తురాలు	తురాయి

మన్నారుదాసవిలాసము

(పద్యకావ్యము)

ప్రథమాశ్వాసము

ఇష్టదేవతాస్తుతి

శ్రీ రుచిరాంగియై వెలయు చెంగమలాంబిక రూఢి సంతత
శ్రీరమణీయవైభవవిశేషముల౯ గను మన్ననారు తా
సారె సుపుత్రపౌత్రులను శాశ్వతలక్ష్ములొసంగి వేట్కఁ దు
ర్వారభుజాబలు౯ విజయరాఘవభూవరు బ్రోచుగావుతన్. 1.

శా. శ్రీవిద్యానిధి కొల్చువారి కెప్పుడు౯ క్షేమాయురారోగ్యల
క్ష్మీవాణీమతి కాంతికీర్తి మహిమల్ చేకూర్చు శ్రీవత్సు రా
జీవాక్షు౯ సకలామరేంద్రతిలకు౯ శ్రీరాజగోపాలకు౯
సేవింతు౯ గృతి మత్కృతిప్రబలలక్ష్మీసిద్ధిఁ బ్రార్థింపుచున్. 2.

ఉ. బంగరుతమ్మిదోయి కరపద్మముల౯ ధరియించు భామ హే
మాంగవిభాభిరామ కనకాబ్జమున౯ గొలువున్న కొమ్మ మా
చెంగమలమ్మ సత్కరుణచేతను దామరతంపరై [1]మహి౯,
రంగలరంగ నీ విజయరాఘవభూవరుఁ బ్రోచుగావుతన్. 3.

చ. ఫణిపతి తా వహించు మహిభారము సర్వము నిర్వహించు నీ
ప్రణుతబలాఢ్యుఁ డంచు నుతి బల్మరు సేయుచు వేమొగంబుల౯
గణనకు నెక్కఁ పద్యపదగద్యనిబంధనచారుసూక్తిధో
రణులను సారెకు౯ విజయరాఘవశౌరికి నిచ్చుఁగావుతన్. 4.

క. పక్షీంద్రుఁ డధికశీతల
దాక్షిణ్యావిలోకనామృతస్ఫుటధార౯
బక్షంబు మిగుల నెప్పుడు
రక్షించుంగాత విజయరాఘవనేతన్. 5.

1. మహిన్

ఉ. వేత్రముఁ గేలఁబూని యదువీరునికిం దగు సైన్యపాలుఁడై
శాత్రవకోటి నీ టడఁచి చాల జయంబు లొసంగు మేటి యా
సూత్రవతీప్రియుండు బలసూదనముఖ్యుల నేలు నేత స
న్మైత్రి జెలంగ సంతతము మన్నరుదాసునిఁ గాచుగావుతన్. 6.

తే. గీ. విజయరాఘవమేదినీవిభునిఁ గన్న
తండ్రి గురువును దైవంబు తానె యగుచుఁ
జెలువుమీరు శతక్రతు శ్రీనివాస
తాతయాచార్యచరణపద్మములుఁ గొలుతు. 7.

క. పన్నగశాయిచరిత్రము
పన్నగ ద్రవిడప్రబంధఫణితి నుడువు నా
పన్నిద్దరాళువార్లఁ బ్ర
పన్నుల సన్నుతులు సేసి భావింతు మదిన్. 8.

తే. గీ. మన్ననారుకరగ్రహమహిమ నహిత
చయములును గెల్చి హితులకు జయము లొసఁగు
శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గములకు
వందనంబు లొనర్తు నే వరుసతోడ. 9.

సుకవిస్తుతి

క. కేల్మోగిచెద మృదుసూక్తుల
కల్మికినై నెమ్మనమునఁ గడఁగెడు భక్తిన్
బల్మరు సుజనాదృతికిన్
వాల్మీకివ్యాసముఖ్యవరకవితతికిన్. 10.

క. ఆదిమఫణి యన బుధు ల
త్యాదరమునఁ బాదుకాసహస్రముఖకృతుల్
వేదెఱఁగుల రచియించిన
వేదాంతాచార్యవర్యు వేడ్కఁ దలంతున్. 11.

ఉ. ధారుణిపైఁ బరార్థముల దారు హరింపుచు నుండు దుష్కవుల్
ధీరసభాంతరంబులను దిరుపడంగ (మెలంగ నే)ర్తురే
కోరి పరార్థజాలములె కొంకక కైకొనుచుండు చోరకుల్
శారదచంద్రచంద్రికల శంకఁదొరంగి చరింపనేర్తురే. 12.

కృత్యవతారిక

విజయరాఘవనాయకుఁడు

(కథానాయకుఁడు)

వ. అని ఇష్టదేవతావందనంబును సుకవిజనాభినందనంబును కుకవిజననిందనంబును గావించి యే (నొక్క)ప్రబంధంబు సరసవచనరచనాచమత్కారంబు తోరంబుగా ధీరజనంబుల కింపుమీర రచియింపు తలంపున నుండ నొక్కశుభదినంబున. 13.

సీ. ఏ రాజచంద్రుండు శ్రీరాజగోపాల
సేవాధురీణుఁ డై చెలఁగుచుండు
నే రాజతిలకంబు హేమాబ్జనాయికా
వరతనూభవుఁ డన వన్నెకెక్కు
నే రాజశేఖరుఁ డిలలోనఁ బదియాఱు
దానంబు లొకముహూర్తమునఁ జేసె
నే రాజసింహుండు వీరాధివీరుఁ డై
పరవీరులను గెల్చె బాల్యమునసె

తే. గీ. యతఁడు రఘునాథభూపవరాత్మజుండు
మానినీజనమోహనమన్మథుండు
భూరికీర్తిప్రకాశితభువనతలుఁడు
శ్రీల విలసిల్లు తంజాపురీవిభుండు. 14.

వ. వెండియు నఖండనిజవైభవనిర్జితాఖండలుండును, ఖండితప్రతీపభూపాలమండలుండును, మండలాధిపకిరీటకోటిచిరత్నరత్నరంజితపాదారవిందుండును, అరవిందబంధుబంధురప్రతాపభాసురుండును, సత్త్రపూరితాన్నదానసంతర్పితభూదేవతాలతుండును, మన్నారుదాసనామాంకిత(విశాలవ)క్షుండును, శారదాధ్వజాంకుండును, సంగరరంగనిశ్శంకుండును, కళావత్యంబికా (గర్భ) సుధాంబుధిచంద్రుండును నగు నవ్విజయరాఘవేంద్రుండు నిండు వేడుకతో ... బలుగ రాణించు నాణిము(త్య)ంబుల కుచ్చులను మగరాల నిగరాల నీడలు దేరుగోడ బంగారుమెఱుంగుల రంగారు కంబంబులను, డంబుగల పగడంబుల బ్రోదిగను (ల) దేలను గుంపులైన కెంపుల పిడిగలుగు కొడిగలును, గప్పుగల (చొక్కంపు)నీలంబుల జాలంబులం బ్రకాశించు పద్మరాగానుబంధంబుగల ద్వారబంధంబుల(ను, పద్మ)రాగంబుల చెక్క-

డంబుల చొక్కటంబై వాటంబులైన కవాటంబులను, పెచ్చుపచ్చల తీరునం గనుపట్టు రాకట్టునేలలను, మెండుకొను బొండుమల్లెల నుల్లసంబాడు తెల్లజల్లులను, శ్రీమద్రామాయణాది కథాసంవిధానంబులం బ్రకటంబు లగుచిత్రపటంబులను, సరిగకుట్టుపనుల గనుపట్టు హొంబట్టు మేలుకట్టులను, రాజరాజసభాతులిత[1]విలాసం బగు రాజగోపాలవిలాసంబున యత్నంబునం బరచిన నూత్నరత్నకంబళంబులమీఁదఁ దద్దయు నొద్దికయగు రతనంపుగద్దియయందుఁ దీరుగాఁ బేరోలగంబై యొకపడఁతి యడపంబును, నొకమంజువాణి కాళంజియు, నొకపువ్వుంబోఁణి పావడయు, నొకబిత్తరి బెత్తంబు, నొకవాలుగంటి వాలును, ఒకయండజయాన గిండియునుం బూని పరిసరంబునఁ గొలువుసలుప, వామభాగంబున హేమపీఠంబున శతక్రతు శ్రీనివాస తాతయాచార్యవర్యుండు శ్రీమద్రామాయణభాగవతభారతార్థంబు లుపన్యసింపుచునుండ, నాజయలక్ష్మి యనందగు నాజమ్మయు, సంపదల సొంపలరు చంపకవల్లెమ్మయు నిరుగడల సరస నొరసుక కూర్చుండ, ప్రఖ్యాతనయులగు తనయులును, సకలగుణపాత్రు లగు పౌత్రులును, నెమ్మిగల ముమ్మనములును, అతులితాలాపవిజితశారిక లగు కుమారికలును, యథోచితప్రదేశంబుల నిండియుండ; మఱియు నాదండ నిస్తులగుణప్రశస్త యగు కస్తూరెమ్మయు, నతివిశాలనయనాంబుజ యగు నంబుజవల్లెమ్మయు, ప్రఖ్యాతికీర్తి గల మోహనమూర్తమ్మయు, సరసగుణనిష్ణాత యగు కృష్ణాజమ్మయు,ఇల మేలనందగు నలమేలమ్మయు, నాట్యచాతుర్యవిఖ్యాత యగు సీతమ్మయు, మహనీయతర రూపరేఖ యగు మదనరేఖమ్మయు, మొదలుగాఁగల కాంతామణులు సంతసంబున వసంతకేళిక వినుపింప, ముంగల మఱికొంద ఱంగనామణులు రంగురక్తులు మీఱ సంగీతమేళంబు గావింప సమ్మదమ్మునం బొదలుచు మఱియు నందు కొంద ఱిందువదనలు [2]మధురరసముం జిలుకు మంజరియును, మఘవగురుశ్లాఘనీయం బగు రఘునాథాభ్యుదయంబును, సంగతులం గనుపట్టు చెంగమలవల్లీపరిణయాది నాటకంబులును, హృద్యంబు లగు గద్యపద్యంబులును, రుహారంబు లగు కైవారంబులును, దండకంబులు తారావళులు మొదలుగాఁ దాము రచియించిన రసబంధురంబు లగు ప్రబంధంబులును, మన్ననారున కంకితంబుగా నెన్నిక మీర నానాట విన్నవించిన విన్నపంబులును, దండ నుండి వినికి సేయుచు నుండు నయ్యవసరంబున. 15.

---

1. క: విలాసంబులగు. 2. మధురసముంజిమంజిలుకు.

తే. గీ. అతులకవితాప్రసంగసంగతులు వెలయఁ
ప్రౌఢి నను జూచి యమ్మోటి పసపులేటి
వెంకటేంద్రుని సత్పుత్రి విమలగాత్రి!
కలితసద్గుణరాజి! రంగాజి వినుము. 16

సీ. కుందముల్ వికసించు నందముల్ మీరంగఁ
గందముల్ రచియించు కౌశలంబు
ప్రాసముల్ బహుయతిన్యాసముల్ వెలయంగ
సీసముల్ హావణించు చిత్రమహిమ
జాతు లలంకారరీతులు దనరంగ
గీతులు రచియించు చాతురియును
పదములు మృదురసాస్పదము లౌర యనంగఁ
బదములు జెప్పెడు ప్రౌఢిమంబు

తే. గీ. నుచితవైఖరి ద్విపదలు రచనసేయ
ననిశమును రాయసములు వ్రాయంగఁ జదువ
సమయ (మెఱుఁ)గుచుఁ గార్యభాగములు దెలుప
నిపుణభావంబు జగతిలో నీక చెల్లు. 17

తే. గీ. అయ్యది(నముల) రామభద్రమ్మ మధుర
వాణికాంబయు సరసగీర్వాణభాష
నిట్టికృతులను రచియించి యిలను గీర్తిఁ
జాల గాంచిరి సుకవులు సన్నుతింప. 18

శా. శృంగారైకరసంబు(లోఁ) బదములన్ జెల్వొంద మెప్పించి తా
సంగీతజ్ఞుల మేలు నా నుభయభాషాచాతురి న్నీ విక
న్రంగత్ప్రౌఢిఁ బ్రబంధ మొక్కటి యొనర్పంగావలె న్మత్కృతిన్
రంగాజీ! భవదీయవాగమృతధారావైఖరుల్ మీరఁగన్. 19

వ. అట్టి ప్రబంధంబును శ్రీరాజగోపాలున కంకితంబు గావింపుము. మఱియు నేతత్ప్రబంధంబునకు నత్యధికమహత్వంబు గలుగ మన వీటం జెన్నారు మన్నారుల ఫాల్గుణమహోత్సవాదిదివ్యవైభవంబులు వర్ణింపు మని యానతిచ్చి మెచ్చువచ్చు జాంబూనదాంబరతాంబూల మాల్యంబులు నమూల్యంబు లగు మణిభూషణంబులు నొసంగ నెంతయు నంతరంగంబున సంతసింపుచు నేఁ దలంచు తలంపునకు

మద్భర్తవు మహీభర్తవు నైన స్వామి సకలవిద్యావిశేషంబుల సవతు లేని నాసవతు లైన యింద అిందుముఖుల ముందఅనుం గటా క్షించి యింపుమీరఁ గృతి నిర్మింపు మని యానతిచ్చితిరి గనుక ధన్య నై మాన్య నైతి; నాహృదయసదనంబున ముదంబున నెలకొనియుండు నా థుండవు గావునఁ గొదవలు దీర్చి నావచనకుసుమార్చనలు గైకొమ్మని నెమ్మితోఁ బ్రమొక్కిన మిక్కిలి నన్ను లాలించి సన్నిధి నున్న శతక్రతు శ్రీనివాస తాతయాచార్యవర్యులకు దండప్రణామంబు లాచరించి యమ్మహామహుని యాశీర్వాదంబును ననుమతియును గైకొమ్మని యెనుం గావున, నా మనంబున జాజులుం బ్రసాదంబు నయ్యె నని యుప్పొంగుచుఁ జెంగటఁ గనకాసనంబున నున్న యయ్యాచార్య వర్యు సేవించినఁ జేర రావించి సంభావనమ్ము మీర దీవించి యిట్లనియె. 20

కథానాయకుని వంశాభివర్ణన

క. చతురాస్యుం డనఁ దగు నీ
పతి యిటు నిను గారవించి బహుమతి మీరన్
గృతి రచియింపు మనన్ భా
రతికిన్ బ్రతివత్తు వమ్మ రంగాజమ్మా! 21

క. నీవు రచియించు నీకృతి
భూవలయమునం బ్రసిద్ధి బొందఁగఁ జాలన్
దీవించెద మిప్పుడు స
ద్భావముతోఁ బూను మిటు ప్రబంధ మొనర్పన్. 22

వ. అని యానతిచ్చి మఱియు నేతత్కథాసంవిధానంబునకుఁ బ్రధాన నాయకుండును నీప్రాణనాయకుండును నగు నివ్విజయరాఘవచంద్రుని వంశంబుఁ బ్రశంసించెద నని యిట్లనియె. 23

సీ. మహనీయతర మైన మణికిరీటమువాఁడు
మకరకుండలకాంతిమహిమవాఁడు
కరముల శంఖచక్రములుఁ దాల్చినవాఁడు
కౌస్తుభశ్రీ గల్గు గళమువాఁడు
వైజయంతి ధరించి వన్నె కెక్కినవాఁడు
శ్రీవత్సమున మించి చెలఁగువాఁడు

నీలంపుచాయల నెమ్మేను గలవాఁడు
కనకాంబరముఁ గటిఁ గల్గువాఁడు

తే. గీ. సకలకల్యాణగుణముల సాటి లేని
లక్ష్మి నురమున నెలకొల్పు లక్షణాఢ్యుఁ
డఖిలజగములఁ గరుణచే నరయువాఁడు
వేదవేదాంతవేద్యుఁ డై వెలయువాఁడు. 24

వ. మఱియును. 25

సీ. నెమ్మొగంబున నవనీసురాన్వయమును
జెలువొంద నుదయింపఁ జేయు ఘనుఁడు
బాహుకాండంబులఁ బార్థివసంతతి
వినుతికి నెక్కఁగాఁ గనిన మేటి
యూరుయుగంబున నొనర్ప వైశ్యకులంబు
నవనిపై వెలయించు నమరవిభుఁడు
చరణపద్మంబుల జగతి నాలవజాతిఁ
బ్రబలఁ జేసిన జగత్పావనుండు

తే. గీ. నాభిపంకరుహంబున నలుమొగముల
ఘనత కెక్కిన తనయునిఁ గన్న ప్రౌఢ
భవ్యగుణహారి రాజగోపాలశౌరి
చెంగమలవల్లితోఁ గూడి చెలఁగుచుండు. 26

వ. అట్టి మహామహిమంబు గల్గిన. 27

ఉ. శ్రీలలనామనోజ్ఞ పదసీమ సముద్భవ మంది ధాత్రిపైఁ
జాలఁ బ్రసిద్ధిఁ గాంచి సరసంబుగఁ దగ్ గొనియాడువారికిన్
మేలొనగూర్చుచున్ వెలసి మిక్కిలిఁ దన్పుచు జీవనంబులన్
నాలవజాతి యొప్పు సుమనస్తటినీసదృశప్రచారమై. 28

క. ఆజాతి నుద్భవించిరి
భూజనహితచర్యు లార్యపోషణధుర్యుల్
తేజోధను లతులితయశు
లాజిధనంజయు లనేకు లవనీనాథుల్. 29

వ. అంత. 30

క. ఆవంశంబునఁ గృష్ణధ
రావరుఁ డుదయించె నిజకరస్థితచక్ర
శ్రీవత్సశోభితుం డై
తా వెన్నునిరీతి బారితపరౌఘుం డై. 31

క. ఆకృష్ణక్ష్మావరునకు
స్వాకృతిమకరాంకుఁ డసమశరదలితపరా
నీకుఁ డగు తిమ్మినాయఁడు
ప్రాకటయశుఁ డుద్భవించెఁ బ్రద్యుమ్నుఁ డనన్. 32

క. ఆ తిమ్మినృపాలునకుఁ
ఖ్యాతగుణాలంబ గోపమాంబకుఁ దిమ్మ
క్ష్మాతలపతి యుదయించె ది
[1]శాతతయశుఁ డాహవమున ననిరుద్ధుం డై. 33

సీ. అతులకీర్తివిశాలుఁ డాతిమ్మనరపాలుఁ
డంగనామణి బయ్యమాంబవలన
నందనులను గాంచె నలువొంద నలువుర
హరి నలుగే లన నలరువారిఁ
బెదమలభూపాలుఁ జినమల్లనరపతిఁ
బెదచెవ్వనృపతినిఁ జిన్నచెవ్వ
వసుమతీనాథుని వారిలోపల నల
చిన్నచెవ్వనృపాలశేఖరుండు

తే. గీ. శ్రీల విలసిల్లి పట్టాభిషిక్తుఁ డగుచు
భూమిఁ బాలించెఁ బ్రజలకు సేమ మొదవ
రాజగోపాలపదపద్మరాజమాన
[2]మానసాంభోజుఁ డై యసమానమహిమ. 34

క. అవ్వనజాసను రాణినిఁ
బువ్వులవిలుకానిమామఁ బురహరుగిరి నా
చెవ్వనరపాలుకీర్తులు
నవ్వును నిజధవళిమంబునన్ సంతతమున్. 35

---

1. శాతతయశుఁ డాహవమున. 2 భావితాంభోజుఁ డై.

క. అల చినచెవ్వనృపాలున
కలఘుగుణాలంబ మూర్తిమాంబకు సుతుఁ డై
విలసిల్లె నచ్యుతక్ష్మా
తలనాథుం డచ్యుతుండె తప్ప దనంగన్. 36

క. కరపద్మశంఖచక్రము
లరు దగు గరుడధ్వజంబు నతులితపీతాం
బరముఖచిన్హము లుండఁగ
ధర నచ్యుతుఁ డనెడు పేరు దగు నాతనికిన్. 37

సీ. మన్ననారునకును మహనీయగోపుర
ముఖము లౌ కైంకర్యముల నొనర్చె
రామసేతువునఁ దీర్థము లెల్లఁ బ్రకటించి
యిల మహాదానంబు లెల్లఁ జేసె
రంగధామున కంతరంగ ముప్పొంగఁగా
రత్నాంగియుఁ గిరీటరాజ మొసఁగె
శ్రీముష్ణముఖ్యవిశేషస్థలంబుల
సకలవైభవముల సొంపుఁ జేసె

తే. గీ. [1]నౌర నాలుగు దిక్కులయందు శౌరి
కతఁడు జేయని కైంకర్య మరయఁ గలదె!
పాండ్యతుండీరముఖ్యభూపతుల గెల్చె
సొరిది నాఘనుఁ డసహాయశూరుఁ డగుచు. 38

క. ఆయచ్యుతభూవరునకు
నాయతసత్కీర్తి మూర్తిమాంబకు విమతా
జేయుఁడు రఘునాథమహీ
నాయకుఁ డుదయించె సజ్జనస్తుతమతియై. 39

వ. అమ్మహామహుండు. 40

సీ. అల రామదేవరాయల విరోధము మానఁ
జేసి సింహాసనాసీనుఁ జేసెఁ
బంపులఁ దద్వైరిబలముల సాధించి
సేపాళభూపాలు నిలిపె మగుడ

1ఔ. అవుర.

బలిమిచే నెదురించు పరుల పాళెంబులుఁ
గొల్లలాడించెను జెల్లుగాఁగ
మేలుమే లన జనుల్ చోళగు సాధించి
చోళదేశము బ్రోచె శుభము లొదవ

తే. గీ. స్వామిహితసఖ్యరిపుజయస్వజనరక్ష
ణముల నచ్యుతు శ్రీరఘునాథునకును
సాధుకర్ణాటలక్ష్మీసనాథునకును
సాటివత్తురె నృపతులు జగతిలోన. 41

ఉ. సారభుజాబలంబునను జక్కదనంబున సద్గుణంబులన్
ధీరనుతప్రతాపమున దిక్కులు మిక్కిలి నిండు కీర్తులన్
ధారుణి బ్రోచు నేర్పున నుదారదయన్ గవితాచమత్కృతిన్
శ్రీరఘునాథభూమిపరిణీమణికిన్ సములే నృపాలకుల్. 42

సీ. దిన మొకలక్ష భూదేవతోత్తములకు
సత్రంబుఁ బెట్టు శేస్వామివ్రతము
ప్రతివత్సరంబు తప్పక యె షోడశమహా
దానముల్ సేయు శేధన్యు పూన్కి
యనిశంబు శ్రీవైష్ణవావళికిని నగ్ర
హారంబు లిచ్చు శేయధిపు మతము
కవుల విద్వాంసులఁ గనకవర్షంబులఁ
గాచి రక్షించు శేఘనుని రీతి

తే. గీ. యామహామహుఁ డచ్యుతక్ష్మామహేంద్ర
తనయవర్యుఁడు రఘునాథధరణివిభుఁడు
నవ్యగుణయుక్తి శ్రీరఘునాథుఁ డగుచు
ధాత్రిఁ బాలించె విబుధసంతతులు బొగడ. 43

వ. అంత. 44

క. ఆవెంపరాజపుత్రి క
ళావత్యంబికను, చెంజి లక్ష్మమ్మను స
ద్భావముతో రఘునాథ
క్ష్మావరుఁడు వరించె బంధుజనములు బొగడన్. 45

క. చంద్రునకు రోహిణి హరి
శ్చంద్రునకుం జంద్రమతియు సతి యగుగతి ని
స్తంద్రయశోనిధి రఘునా
థేంద్రునకుఁ గళావతెమ్మ హితమతి వెలసెన్. 46

వ. మఱియును. 47

చ. అతులితవాగ్విలాసమున నంబుజసంభవురాణి, రూపునన్
రతి, పతిభక్తికై భవమునన్ సతి, యోర్పున భూమిదేవి, యీ
యతివ యటంచు నెంచ వినయంబు నయం బమరన్ గళావతీ
సతి రఘునాథశౌరి కనిశంబును సేవలు సేయు భక్తితోన్. 48

ఉ. అమ్మనుజాధినాథుని ప్రియాంగన లై యలరారు చెంజి ల
క్ష్మమ్మ కళావతీసతియు నాత్మజరత్నముఁ గాంచ నెంచి చెం
గమ్మను రాజగోపహరి నర్థిఁ దలంపుచు జాల నెమ్మదిన్
బమ్మిన వేడ్క సల్పిరి తపంబులు దానములున్ వ్రతంబులున్. 49

విజయరాఘవనాయకుని జన్మప్రకారము

సీ. శ్రీరఘునాథధాత్రీతలాధీశ్వరుం
డాసతులనుఁ గూడి యనుదినంబు
సకలధర్మంబులు సలుపుచు నొకనాఁడు
నామతీర్థంబున నంతరమున
భాసురలీలఁ బద్మాసనాసీనుఁ డై
హృదయపంకజమున గుదురు గాఁగ
శ్రీరాజగోపాలశౌరిఁ జెంగమలేశు
వేడ్కతో భావింప వెన్నుఁ డలరి
తే. గీ. యెదుట సన్నిధిసేసి నీ కిత్తు వరము
వేఁడు మన సంతసంబున విజయమహిమ
నీమహీమండలం బెల్ల నేలఁ జాలు
తనయు మాకిమ్ము దేవకీతనయ! యనిన. 50

క. మెచ్చితిమి నీదు కోర్కికి
నచ్చుతరఘునాథభూప! యటులనె నీకున్
మెచ్చికఁ దనయుఁడ నై ధర

నచ్చుగ నీసాధ్వీగర్భమం దుదయింతున్. 51

తే. గీ. శ్రీవి విజయాఢ్యు సుతుని వేఁడితివి గనుక
శీల మము రాఘవునిగఁ గొల్చితివి గనుక
విజయరాఘవనామంబు వెలయఁ దాల్చి
చెలఁగి వెయ్యేండ్లు పుడమి రక్షింపుచుండు. 52

క. అని యానతిచ్చిన న్లై
నను గనుగవ విచ్చి చూచి నలుదిక్కులు న
జ్జననాథకులశిఖామణి
మన మప్పు డానందరసనిమగ్నము గాఁగన్. 53

క. సంపూర్ణమనోరథుఁ డై
చంపకవననాథునకును సకలసపర్యల్
సొంపునఁ గావింపుచుఁ జలి
యింపని సద్భక్తితోడ నెంతయుఁ బొగడెన్. 54

వ. ఇవ్విధంబున నవ్వసుంధరాపురందరుండు రక్తారవిందేందిరారాజగోపాలకుల
పూజలు గావించి చెలువు మీరఁ గొలువు సింగారంబై పేరోలగం బుండి
మాయయ్యా తాతయాచార్యవర్యుం గనుంగొని యిట్లనియె. 55

సీ. శ్రీతాతయార్యదేశికవర్య! మేము మీ
మహితోపదేశక్రమమున నేఁడు
నేమంబు మీరంగ నామతీర్థం బయి
చెలువమన్నారు నంచితవిహారు
రాజీవదళనేత్రు రమణీయతరగాత్రు
మంజులలాటు సన్మణికిరీటు
వేత్రహస్తుని సర్వవిబుధప్రశస్తుని
మదిలోన భావింప నెదుట నతఁడు

తే. గీ. వెలసి వలసిన వరములు వేఁడు మనిన
పొంగి విజయాఢ్యుఁ డైన సుపుత్రు వేఁడ
మమ్ము రాఘవునిగఁ గొల్చుమహిమవలన
విజయరాఘవుఁ డన నుద్భవింతు ననియె. 56

వ. అనిన నయ్యాచార్యవర్యుండు నెయ్యంబుతో నిట్లనియె. 57

తే. గీ. వినుము రఘునాథజననాథ! విశదముగనె
యరసియున్నార మిట్టి వృత్తాంత మెల్లఁ
గలుగు దనయుండు విజయరాఘవుఁ డతండు
జననవేళనె మీకును జయ మొసంగు. 58

వ. అని యానతిచ్చు నమ్మహామహునకు నతులమణిభూషణంబులు ననేక కనకాంబరంబులు రాసులుగా నొసంగి భూసురాశీర్వాదంబులు గైకొని సుఖంబున నుండునంత. 59

చ. హితమతి యైన యచ్యుతనరేంద్రుని శ్రీరఘునాథనేత క
య్యతివ కళావతీపతికి నాహవవైరిమదాపహారి యై
సుతుఁ డుదయించె సర్వగుణశోభితుఁ డాశ్రితపారిజాత మ
ప్రతిమబలాఢ్యుఁ డీవిజయరాఘవశౌరి జయానుసారి యై. 60

క. కురిసెన్ బువ్వులవానలు
మొరసెన్ సురదుందుభులు ప్రమోదంబున న
చ్చరలేమలు నటియించిరి
తరచుగ హర్షించి రఖిలధరణీజనముల్. 61

తే. గీ. అపుడు రఘునాథభూజాని హర్షమునను
తాతయార్యుల యనుమతిఁ దనయునకును
శౌరి యానతియిచ్చినచందముననె
ధ్రువముగ నొనర్చె విజయరాఘవసమాఖ్య.

విజయరాఘవవైభవము

వ. ఇక్కుమారకుండు. 63

సీ. తొలుఁదొల్తఁ బసిఁడియుయ్యల నూఁగు వేళనే
తోరహత్తుగతులఁ దూఁగ నేర్చె
దాది పల్కులు నేర్పుతఱినె శ్రీరాజగో
పాలు నామము లెల్లఁ బలుక నేర్చె
నక్షరాభ్యాసంబునపుడె గ్రామములకు
వేడ్క నొప్పంబులు వెట్ట నేర్చె
గరిడిలోపల సాము దొరకొన్నవేళనే
తునెలుగా వైరులఁ దునుమ నేర్చె

తే. గీ. జనకుఁ డీతఁడు సుజ్ఞానజనకుఁ డనుచు
నను దినముఁ దండ్రిసేవ సేయంగ నేర్చె
మన్ననారులభక్తుఁడై చిన్ననాఁడె
యితఁడు మన్నారుదాసాఖ్య నెసఁగ నేర్చె. 64

సీ. శ్రీరాజగోపాలశౌరి కంకితముగా
మంజరీముఖకృతుల్ మహి నొనర్చె
రాయలు సాహిత్యరాయపెండేరంబు
శారదాధ్వజము నొసంగ నెగడె
నపరిమితంబుగా నగ్రహారంబులు
సేసి శ్రీవైష్ణవశ్రేణి కొసఁగె
ద్వారకాపురికన్న దక్షిణద్వారక
మిగుల వైభవముల నెగడఁ జేసె

తే. గీ. ధరణిసురులకు ననివారితముగ నన్న
దాన మొనరించువ్రతమె నిత్యముగ బూనె
నితరమతముల నిరసించి యిలను వెలయ
వైష్ణవమతంబె నిలిపె శాశ్వతము గాఁగ. 65

సీ. జగతిఁ దులాపురుషహిరణ్యగర్భముల్
బ్రహ్మాండఘటకల్పపాదపములు
రహి కెక్క గోసహస్రహిరణ్యకామధే
నువులు హిరణ్యాశ్వ మవల గలుగు
హేమాశ్వరథమును హేమహస్తిరథంబు
పంచలాంగలధరల్ పరఁగు విశ్వ
చక్రకల్పకలశాసప్తసాగరరత్న
కామధేనువులు నాక్రమముతోడఁ

తే. గీ. గలుగునట్టి మహాభూతఘటము మఱియు
నొనర తిథివారనక్షత్రయోగకరణ
దానము లుభయతోముఖిదానములును
వేయు వరసల గావించు విభుఁ డితండు. 66

సీ. వరకుమారుం డయి, యరుణాబ్జనాయికా
స్తన్యంబు గ్రోలిన ధన్యుఁ డితఁడు
శ్రీరాజగోపాలశౌరిని వెయ్యేండ్లు

పూజ సేయుచు నుండు పుణ్యుఁ డితఁడు
పుత్రులఁ బౌత్రులఁ బుత్రికామణుల ము
మ్మనుమలఁ గనునట్టి ఘనుఁ డితండు
క్రమమున రామాయణము వేయు మారులు
పారాయణము సేయు ప్రభు వితండు

తే. గీ. మహిమ మీరంగ మాచేత మఘశతములు
నవని సేయించునట్టి మహాత్ముఁ డితఁడు
మనుజమాత్రుఁడె! రఘునాథమండలేంద్ర
ఘనసుకృత పేటి విజయరాఘవకిరీటి. 67

క. ఇతని గుణంబులుఁ బొగడఁగఁ
జతురాస్యున కైన యట్టి శారద కైనన్
జతురత లేదన మఱి యిక
నితరులు వర్ణింప ధాత్రి నెంతటివారల్. 68

క. ఈ విజయరాఘవేంద్రుఁడె
ప్రావీణ్యము మీర నినుఁ బ్రబంధ మొనర్పం
గా వరియించెం గావున
శ్రీ వెలయఁగ నట్టి మహిమ చేకురు నీకున్. 69

వ. అని యానతిచ్చి సారసారస్వతంబుఁ గరుణించి యల్ల చెంగమలవల్లీ రాజగోపాలకృపాకటాక్షంబులు నాపయిం జాల నభివృద్ధిం బొంద బ్రార్థించెం గావున. 70

షష్ఠ్యంతాలు

క. శ్రీ రాజగోపహరికిని
వీరాసురమత్తదంతివిదళనహరికిన్
నారదగానాదృతికిన్
నీరజభవముఖ్యవినుతనిస్తులధృతికిన్. 71

క. కరధృతమణివేత్రునకున్
హరిమణినిభగాత్రునకును నరిజేత్రునకున్

సురరచితస్తోత్రునకున్
సరసిజదళనేత్రునకును సన్మిత్రునకున్. 72

క. కౌస్తుభమణివక్షునకున్
నిస్తులకరుణాభిరామనిజవీక్షునకున్
నిస్తంద్రయశోనిధికిన్
ప్రస్తుతగుణదివ్యరత్నభరణాంబుధికిన్. 73

క. దారితదానవతతికిన్
హారిహరిద్రానదీద్వరాప్తవిహృతికిన్
సారగుణస్తోమునకున్
వారిధికన్యామనోజ్ఞవరధామునకున్. 74

క. శ్రీవిజయరాఘవక్షితి
పావనశీలునకు సద్గుణాలవాలునకున్
పావనశుభనామునకున్
గోవిదజనవర్ణనీయగుణధామునకున్. 75

వ. అంకితంబుగా నే నొనర్పం బూను మన్నారుదాసవిలాసం బను మహాప్రబంధంబునకుం గథాసంవిధానం బెట్టి దనిన. 76

కథాప్రారంభము — తంజాపురవర్ణన

క. కంజాతబంధురథహయ
సంజాతశ్రమవినోదిసౌధపతాకా
మంజుళమృదుపవనముఁ గల
తంజాపుర మొప్పుచుండు ధారుణిలోనన్. 77

చ. కువలయమిత్రుఁ డౌచుఁ దనకుం దనయుం డగు చంద్రు మార్గమున్
నవముగ నడ్డగించు టిది న్యాయమె నీ కని వీటి సాలమున్
జవమునఁ గౌఁగిలింపుమను సారెకు వేఁడు సముద్రమో యనన్
నవిరళకూర్మనక్రమకరాదుల నొప్పు నగడ్త లప్పురిన్. 78

క. హరిహయుఁడు మున్ను నఱికిన
గురుతరపక్షంబులన్ మగుడఁ గాంచిన యా

గిరినివహం బనఁ బరఁగెడు
వరకేతనసౌధరాజి వరలు న్వీటన్. 79

చ. సతతముఁ దత్పురిన్ ద్విజులు సల్పెడు యజ్ఞములన్ భుజింపుచున్
గుతుకము మీర నం దిరవుకొన్న సుపర్వులఁ గూడు వేడ్కఁ జే
నతులవిమానసంగతుల నచ్చటికిం జనుదెంచునట్టి త
త్సతు లన సాలభంజికలు సౌధములన్ విలసిల్లుఁ జారుతన్. 80

చ. ఒఱపగు యాగధూమముల యున్నతి రాహువురీతి మించఁగా
సరసిజమిత్రుఁ డప్పురముచాయకునై చనలేక తేరుఁ దా
నిరుగడలన్ గడున్ భయపరీతమతిన్ నడపించఁ గాంచి యం
దరు నదియాదిగాగ నయనద్వయ మాతని కందు రెందులన్. 81

చ. పురిదెస ద్రోవగా నడచిపోవుతఱిన్ నవరత్నపూర్ణగో
పురముల దివ్యదీధితులు పొల్పగు మేనను బర్వ భానువుల్
కర మరుదారఁ జిత్రములుగాఁ గనుపట్టఁగ నాటనుండి భా
స్కరునకుఁ జిత్రభానుఁ డనఁ గల్గెను బేరు జగత్ప్రసిద్ధిగన్. 82

ఉ. నూత్నగృహాగ్రసీమను మనోహర యా పురలక్ష్మి చాలుగా
రత్నపుదీవియల్ వెలయ రాజెదుటన్ నటనం బొనర్పుచో
యత్నముతోడఁ జూచు విబుధావళి పూవులవానఁ దద్వధూ
రత్నముమీఁద నించె నన రాజిలుఁ జుక్కలు దానిపైఁ బయిన్. 83

ఉ. అప్పురితుంగశృంగసముదంచితకాంచనసౌధలక్ష్మి తా
డెప్పర మైన వేడుక నటించును యంత్రపయఃకణంబులన్
విప్పగునట్టి క్రొంజెమట వేమరు పౌరగృహావళీసఖుల్
చొప్పడ డాలు పావడల సూరెల నొత్తఁగ సారెసారెకున్. 84

ఉ. మాపులు వెన్నెలం గరఁగు మానితతత్పురసాంద్రచంద్రకాం
తోపలసౌధపఙ్క్తుల పయోఝరులన్ వినువాఁక యుబ్బఁగా
నాపర మేష్ఠి స్వర్గతల మంతయు వెల్లువబోవు నంచు నో
యేపునఁ దీర్చెఁ గాల్వలు మహీస్థలికిన్ బలిసద్మసీమకున్. 85

క. అప్పురిని రేలు నెలరా
యుప్పరిగెల దొరగు జలము లొప్పున్ ధరపై

విప్పుగ నెలపొడువునఁ దా
నప్పతిఁ గూడంగ గంగ యట వచ్చె ననన్. 86

వారస్త్రీవర్ణన

చ. మనసిజధన్వి జీర్ణకుసుమస్వశరాసనబాణముల్ రయం
బునఁ బడవైచి యన్నగరప్రౌఢమిటారుల తీరు[1] మీరు నా
కనుబొమవిండ్లుఁ జూపులను గట్టి లకోరులు బట్టి లోకముల్
మునుకొని గెల్చి యెంతయును మోదముతో విలసిల్లు నచ్చటన్. 87

చ. అల పురిలోపలం బరఁగు నంబురుహాక్షుల యొప్పుమీరు నా
గళముల నాభిజంఘలను గన్బొమలన్ మెరుఁగారు నారులన్
గెలువఁ దలంచి శౌరికిని సత్యము సేవ నొనర్చుచున్న దా
[2] జలజము చక్రమున్ గదయు శార్ఙ్గము నందకముం దలంపఁగన్. 88

ఉ. ఈ పదునాల్గు లోకముల నెన్నిక కెక్క జయింపఁజాలు బా
హాపటిమాఢ్యుఁ డౌ మరునకా శరపంచక మంచు నెంచి తా
నేపున లోకకర్త సృజియించిన బాణకదంబకం బనా
నాపురి వారకాంతల కటాక్షపరంపర నింపు నింపులన్. 89

ఉ. కన్నులు గండుమీలు తొలుకారుమెఱుంగులు మేను లెయ్యెడం
గన్నవి గావు కౌను లలకంబులు చొక్కపు టింద్రనీలముల్
చన్నులు కుంభికుంభములు [3] సారసముల్ పదముల్ దలంపఁగా
నన్నగరంబు కామినుల కన్యవధూటులు సాటి వత్తురే. 90

చ. అగణితధాన్యరాసులను నద్రిశతంబుల రత్నకోటులన్
నెగడెడు రాజవీథులను నీరధులం గనుపట్టు దట్టమౌ
పగడపుతీవచా లనఁగ భాసిలు నెప్పుడు నప్పురంబునన్
మిగులఁ జెలంగు వారతరుణీపదయావకరాగచిహ్నముల్. 91

చ. చవిఁ గనినారుగా యమృతసారము [4] నిర్జరులార! మీర లా
దివి నికఁ జూడుఁ డీయెడ మదీయనవామృత మంచు నెత్తు న
య్యవనికరాగ్రసీమ దగునట్టి ఘనామృతకుంభరాజినా
నవిరళనారికేళనివహంబుల బొండ్లము లొప్పు నప్పురిన్. 92

1. మీర 2. జలము 3. సారసములౌ పదముల్ 4. నిర్ఝరులార.

చాతుర్వర్ణ్యవర్ణన

ఉ. అంబుజసంభవుండు వినుఁ డాదియుగంబున యత్న మొప్ప య
జ్ఞం బొక టాచరించి యల శౌరినిఁ దన్పుట యేమి చిత్ర మం
చుం బురిలోని బ్రాహ్మణులు జూడఁ బ్రదక్షిణరీతి మీర య
జ్ఞంబులు [1]సేయుచుఁ దినము శౌరికి మోద మొనర్తు రెంతయున్. 93

అ. వె. అప్పురంబునందు నతివిచిత్రం బిది
క్రతువులందు ద్రవ్యరాసు లొసఁగి
యుత్తరాయణంబు నొగి దక్షిణాయనం
బుగ నొనర్తు రరయ భూమిసురలు. 94

క. శ్రీ [2]గలిగి చదువుసాముల
భోగంబుల త్యాగములను భుజశౌర్యములఁ
బాగగు రాజకుమారకు
లేగతి నల పరశురాము నెంచరు వీటన్. 95

క. నూటికి నొక్కొక్కటిగా
మాటికి నభివృద్ధిఁ గను సమగ్రధనములఁ
గోటిని పడగ లెత్తిన
మేటి కిరాటవ్రజంబు మించు న్వీటన్. 96

క. బలియును మున్నొక రెండడు
గుల నేల నొసంగలేక [3]కొదవపడె నెటం
చల పురి శూద్రులు శౌరికి
వలసిన గ్రామంబు లొసఁగి వరలుదు రెపుడున్. 97

గజతురగపదాతివర్ణన

చ. ధరఁ దమవంశమందు నొక దంతిపతిం దగఁ గాచినట్టి శ్రీ
హరిపద మౌ గదా యిది యటంచు మనంబున నెంచి యేమొ య
ప్పురిఁ జరియించు మత్తగజముల్ ప్రజ లెల్లను మెచ్చి చూడఁగాఁ
గరములు సాఁచి యాకసముఁ గౌతుక మొప్పఁగ నంటు సారెకున్. 98

1. సేయుచుండినను 2. శ్రీ గలిగి సదువుసాముల 3. కొదవపడ నెటం.

క. రయముల మారుతమానస
జయముల మును గనిన వగుట స్వామికి ననిలో
[1]జయముల నొసఁగఁగఁజాలెడు
హయము లనేకములు వెలఁగు నప్పురిలోనన్. 99

క. బాహుబలయుతులు నిజస
న్నాహంబులఁ జెలఁగు సింహనాదంబులచే
నాహవముల వైరిగజ
వ్యూహముల నడంచి వీట నొప్పుదురు భటుల్. 100

సీ. గజతురంగమధేనుకల్పనగంబులు
విద్రుమముక్తాదివీథిశతము
సహ్యజ మొదలైన సకలమహానదుల్
మానితధ్వజరాజమండలంబు
దీవులకై వచ్చి తిరిగిపోవుచు నుండు
వణిజు లాదిగఁ గల్గు వర్తకులును
అచ్చరలే వీర లనఁదగు నతులిత
సౌందర్యనిధు లైన జలజముఖులు

తే. గీ. దినదినంబును నభివృద్ధి గను విధంబు
నమితబుధతృప్తిఁ గలిగించు నమృతమహిమఁ
జెంగమలవల్లి మన్నారు చెలఁగుచుంకి
పాలసంద్రంబె యారఁ యప్పట్టణంబు. 101

విజయరాఘవుఁడు
రాజగోపాలస్వామికి ఫాల్గుణోత్సవముఁ జేయ సంకల్పించుట

వ. అప్పురంబున కధీశ్వరుండు. 102

సీ. తన చక్కదనము కందర్పచంద్రులకును
దేహాభిమానవృత్తిని హరింపఁ
దన దానమహిమ సంతానాభ్రములకును
బాటి దప్పిన వెల్లఁబా టొనర్ప

1. జయము లొసంగఁగ జాలెడు.

తన యశోగరిమంబు దశదిశాంగనలకుఁ
గోమ రైన వెలిబట్టుకోక లొసఁగఁ
దన ప్రతాపభరంబు దర్పితాహితులను
నగపంక్తులకు దవానలము గాఁగ

తే. గీ. శేషకూర్మవరాహేభశిఖరివరులు
గోపురము మోచు ప్రతిమల రూపుఁ దాల్ప
నిజభుజాదండమున ధాత్రి [1]నిల్పుచుండు
విజయరాఘవ మేదినీవిభువరుండు. 103

వ. మఱియు నీమహామహుండు. 104

సీ. తడలేవి నిత్యసత్రము బెట్ట ఱామంబు
కాంతల మధ్యభాగంబుఁ జేరెఁ
జల్లఁగాఁ బాలింప జగతి తాపం బెల్ల
నహితబృందంబుల నాశ్రయించెఁ
బ్రజల నిజాచార[2]పదవి వర్తిలఁ జేయ
దండంబు లాతపత్రముల నిల్చె
జగడంబులను గెల్వ శాత్రవాళిమదంబు
భద్రేభములయందుఁ బాదుకొనియె

తే. గీ. గాని యొండెడ నిజపదం బూనదయ్యె
మహితనిజభక్తి కలరుచు మన్ననారు
చెంగమలవల్లియును దాను జెలఁగ వీట
ధాత్రి వర్ధిల్లు మన్నారుదాసుఁ డితఁడు. 105

వ. అష్టైశ్వర్యసంపన్నుండై యిష్టోపభోగంబు లనుభవింపుచుఁ బారంపర్యంబుగా సంపదలు గలిగించు చంపకవననేతకు మహోత్సవపరంపరలు వెలయింపు తలంపున నుండు నయ్యవసరంబున. 106

క. మనసిజకోటివిలాసా!
కనకవనీనిత్యవాస! కాంచనవాసా!

1. నిల్పుచుండు. 2. పదవర్తిలఁ జేయ.

అనుపమితమందహాసా!
జననుతనిజదాస! వైరిసంఘనిరాసా! 107

క. చెంగమలాహృదయాంబుజ
సంగతపరభృంగలీల! సన్నుతశీలా!
రంగత్కరుణాసింధుత
రంగాయితనిజకటాక్ష! రాజీవాక్షా! 108

చ. పరమదయాగుణాభరణ! భాసురభక్తజనార్తివారణా!
వరమునిసంఘనిత్యనత! వాసవముఖ్యసురేంద్రవందితా!
శరనిధికన్యకారమణ! చంద్రదినేశ్వరచారువీక్షణా!
గుటుతనయప్రదాననుత! గోపవధూకుచకుంకుమాంకితా! 109

గద్య. ఇది శ్రీమద్రాజగోపాలకరుణాకటాక్షవీక్షణానుక్షణప్రవర్ధమానసారసారస్వతధురీణయు, విచిత్రతరపత్రికాశతలిఖితవాచికార్థావగాహనప్రవీణయు, తత్ప్రతిపత్రికాశతస్వహస్తలేఖనప్రశస్తకీర్తియు, శృంగారరసతరంగితపదకవిత్వమహనీయమతిస్ఫూర్తియు, అతులితాష్టభాషాకవితాసర్వంకషమనీషావిశేషశారదయు, రాజనీతివిద్యావిశారదయు, విజయరాఘవమహీపాలనిత్యసంభావితయు, విద్వత్కవిస్తుతగుణసేవితయు, పసపులేటివెంకటాద్రిబహుజన్మతపఃఫలంబును, మంగమాంబాగర్భశుక్తిముక్తాఫలంబును, రంగద్గుణకదంబయు నగు రంగాజమ్మవచనరచనాచమత్కృతిం జెన్నుమీరు మన్నారుదాసవిలాసం బను మహాప్రబంధంబునందు ప్రథమాశ్వాసము.

[1]శ్రీరామచంద్రాయ నమః

1. క. శ్రీరాజగోపాలాయ నమః

THE TANJORE MAHARAJAH SERFOGI'S SARASWATHI MAHAL LIBRARY. TANJORE

No. 1. Page 22.



మన్నారుగుడి, శ్రీ రాజగోపాలస్వామివారి దేవాలయపు ప్రధానగోపురము.

పత్నీసహితుఁడైన విజయరాఘవనాయకుఁడు
శ్రీ రాజగోపాలుని సేవించుట.

శ్రీ రాజగోపాలాయ నమః

మన్నారుదాసవిలాసము

(పద్యకావ్యము)

ద్వితీయాశ్వాసము

శ్రీవిజయరాఘవాధిప
భూవలయప్రాజ్యరాజ్యపోషణదక్షా!
శ్రీవత్సకలితవక్షా!
శ్రీవిజితఘనప్రకాశ! చెంగమలేశా! 1

వ. అవధరింపుము. 2

విజయరాఘవుఁడు శ్రీ రాజగోపాలస్వామి ఫాల్గుణోత్సవమునకు బయలుదేరుట; వసంతాగమనము

ఉ. ఎంతయు వేడ్కఁగాంచ నవనీశుమహోత్సవముం గనుంగొనన్
గాంతలు తాము లోకమునఁ గల్గు బుధోత్తము లేఁగుదేర న
త్యంతమనోహరాకృతిని దానును వచ్చె వసంత మంత నే
కాంతసుగంధవాసితదిశాంతలతాంతము సంతసంబునన్. 3

ఉ. సంతతకాంతిఁ జెన్నలరు సారసమందిరసీమ నిందిరా
కాంత వసింపఁ దేటు లధికంబుగ నెందును విందు లందఁగాఁ
గంతుఁడు నూత్నచాపశరకాండములన్ ధరియించి యొంతయున్
సంతస మందునట్లుగ వసంతము వచ్చె నితాంతలీలలన్. 4

క. ఆరాధామాధవులు వి
హారవనం బలరఁ జేయు నల యామునికిన్
జేరొనఁగిరి కాకుండిన
నౌరా! రాధాఖ్య మాధవాభిధ గలదే! 5

మ. పఱఁగన్ జైత్రుఁడు నవ్యచూతలతికాపాణిగ్రహం బందుచున్
మెఱయన్ వల్లికలున్ దరువ్రజములున్ మెచ్చొందఁగా నచ్చటన్
దెఱఁగొప్ప న్నిజపాణిపల్లవములన్ దీవ్యన్నవామోదముల్
నెఱయం దాల్చిన సేసఁబ్రా లనఁగఁ గన్పించెన్ బ్రసూనావళుల్. 6

క. బాహుబలశాలి మరుఁ డు
త్సాహంబున జగము గెలువఁ దరలెడుచో స
న్నాహంబుఁ దెల్పు తద్ఘన
కాహళికారవము లనఁ బికధ్వను లెసఁగెన్. 7

తే. గీ. కొమరు మీరిన నవపల్లవముల కాంతి
గాటమౌ సాంధ్యరాగంబుకరణి మించ
సపుడుఁ గనిపించె సందంద యందముగను
దారకంబు లనంగను గోరకములు. 8

క. తరుణీజనమానమద
ద్విరదంబుల మద మడంపఁ దివురు మరునికిన్
దర మగు రత్నాంకుశముల
మురువున గనుపట్టె నపుడు మోదుగుమొగ్గల్. 9

తే. గీ. మలయనిలయానిలుం డను మంత్రవాది
యచట భ్రమరాళిసరముఁ ద్రిప్పుచును మఱియుఁ
బొసఁగ గుసుమపరాగంబుభూతిఁ జల్లి
సల్పె యువతిమానగ్రహోచ్చాటనంబు. 10

లయగ్రాహి.

చల్లని సమీరములు మెల్లనె దిగంతముల నల్లుకొని పాంథతతియుల్ల మగలించెన్
సల్లలితచూతముల నెల్లెడల మెండుకొని మొల్లముగఁ బల్కు పికము ల్లలిఁ జెలంగెన్
గొల్ల లగు కల్వచెలి యల్లుని నిశాతతరభల్లము లనన్ వికచమల్లికలు మీరెన్
బల్లవసుమప్రచురవల్లికలఁ దాపుకొని పెల్లుగను దేఁటిగమి తెల్లమిగ మ్రోసెన్. 11

వ. ఇవ్విధంబున నివ్వటిలు నవ్వసంతసమయంబున నొక శుభదినంబున విజయ
రాఘవనరేంద్రుండు నిండువేడుకతోడఁ జెండలంకారుని ఫాల్గుణమహో
త్సవంబునకు మోదంబున మీఁదుగావించిన ధనంబులు ప్రకటంబుగా
శకటంబుమీఁద ముందుగా నధికారిసందోహంబులచేతం బంపుచు, భూరి
భేరీరవంబులు బోరుకలంగ సంగ్రామసముద్భటు లగు వీరభటులును,
విజితమారుతరయంబు లగు హయంబులును, విజయలక్ష్మీకారణంబు లగు
వారణంబులు నుల్లసిల్లు కొల్లారుబండ్లును, అతులితవిలాసవతు లైన వార
యువతులును నందంద సందడిగ నడవ, వందిమాగధబృందంబుల కైవారంబు
లును, నసంఖ్యంబు లగు బిరుదసంఘంబులు, హృద్యంబు లగు వాద్యంబులు,
పరిసరవర్తు లగు దొరలును, సామంతమంత్రిసమూహంబులు దండ నిండి
యుండ, మక్కువ గల జక్కవగుబ్బెతలు ధ్వజవ్యజనాతపత్రచామర
శతంబుల నూన, ప్రతిలేని రతనంపుపనిహరువుల నుల్లసిల్లు పల్లకుల
నిరుగడల హరువుమీరఁ బేరుగల నీరజాక్షులు నక్షత్రనాయకుం బరివేష్టించి
వచ్చు తారలతీరునం జనుదేర, పిఱుందఁ గ్రందుకొని రాజకుమారవర్గంబు
నిరర్గళభుజార్గళప్రకాశితకుంత కాంతులు వెలయ బలియు లై వెంటనంటి
నడవ, ధరణీమణినూపురం బన వీక్షణీయం బగు దక్షిణద్వారకాపురంబు చేరి.

వ. అంత. 13

సీ. విజయరాఘవమహీవిభుఁడు దాఁ గట్టించు
గోపురంబుల మించు గోపురములు
చక్రవాళాద్రితో సరిసేయఁ దగు కోట
నారసాతల మంటు నగడితలును
దిరుమాళిగెలచేతఁ దీరైన వీథులు
మేరుమందరముల మీరు తేర్లు
కృష్ణతీర్థంబు హరిద్రానదియు క్షీర
సాగరముఖలౌ సకలతీర్థ

తే. గీ. ములును జంపకవనశతంబులును మఱియు
మన్ననారులు వేంచేయు మండపములుఁ
గరితురంగమరథయోధవరగణంబుఁ
బరఁగఁ గన్గొనెఁ గన్నులపండువుగను. 14

విజయరాఘవుఁడు సర్వాలంకారభూషితుఁడై రాజగోపాలస్వామి ఫాల్గుణోత్సవమును దిలకించి వినుతులొనర్చుట, ఫాల్గుణోత్సవవర్ణన

వ. ఇవ్విధంబున నవ్విజయరాఘవక్షితీంద్రుండు దక్షిణద్వారకాపురవిశేషంబు లవలోకింపుచు నగరుఁ బ్రవేశించి మగువలుం దానును నిష్టగోష్ఠి నుండు సమయంబున, స్వామి! హేమాబ్జనాయికాసహితుం డై రాజగోపాలుండు విహంగరాజవాహనంబున వేంచేయు సమయం బని యవసరంబులవారు దెలుప నత్తఱి మత్తగజయాన లవ్విభుని చిత్తవృత్తి నెఱింగి. 15

సీ. నెలఁత యొక్కతె చేరి నిల్వుటద్దముఁ బట్టెఁ
  జెలువ యొక్కతె యోరసిగ యమర్చెఁ
జంద్రాస్య యొక్కతె జాజిసరుల్ జుట్టెఁ
  జాన యొక్కతె రుమాల్ జాఱుఁ గట్టెఁ
గలికి యొక్కతె దిద్దెఁ గస్తూరితిలకంబు
  కనకాంగి యొకతె చౌకట్లు బెట్టె
జాణ యొక్కతె బురుసాహిజారును బూన్చె
  సకియ యొక్కతె యరచట్టఁ దొడిగెఁ

తే. గీ. తరుణి యొక్కతె హారువుగా దట్టి గట్టె
  వనిత యొకతె దుప్పటి వలెవాటు వైచెఁ
బడఁతి యొక్కతె చెవుల జవ్వాది యుంచెఁ
  గొమ్మ యొక్కతె కుంకుమ నెమ్మి నలఁదె. 16

వ. ఇవ్విధంబున నవ్వనితలు కైసేయ మఱియు నమ్మనుజనాయకుండు. 17

సీ. వైరుల తల మెట్టు వామపాదంబున
  డంబుగా బిరుదుపెండెంబు వెట్టె
సాధుబృందముఁ బ్రోవఁజాలు హస్తంబుల
  నమర కెంపులకడియములు నూనె
మన్నారుదివ్యనామము నిల్పు నురమున
  మేలైన గోపాలతాళి వైచె
హరినామకీర్తనం బాలించు వీనుల
  మురువైన వజ్రాల మురువు లూనెఁ

THE TANJORE MAHARAJAH SERFOGI'S SARASWATHI MAHAL LIBRARY, + TANJORE +



విజయరాఘవనాయకుఁడు భార్యాసహితుఁడై
శ్రీ రాజగోపాలుని గొలుచుట.

తే. గీ. చెలువ మన్నారు శ్రీపాదములఁ జెలంగు
నట్టి శ్రీతులసీదళం బమరఁ దాల్చు
శిరసునను జాల కాంతులు చెలువుమీర
రతులపెంచిన పచ్చతురాయి దాల్చె. 18

క. ఇవ్విధమున గై సేసుక
నవ్వుచుఁ గులసతులుఁ దాను నడచుచు వేడ్కన్
దవ్వుల గోపురసీమను
బువ్వులవిలుకానితండ్రిఁ బొడగనె భక్తిన్. 19

వ. అంత. 20

ఉ. చల్వలు గల్గ నాసుతుని జాల దయన్ గరుణింతు నంచు దాఁ
గల్వలరేకు లెల్లయెడ గాట్టముగా వెదచల్లు చూపులన్
నల్వురన్ సుకీర్తిపయి నవ్వుమొగంబున వచ్చు శ్రీసతిన్
జెల్వలమేలుబంతి యగు చెంగిమలమ్మను గాంచె ముందుగన్. 21

వ. తదనంతరంబ యవ్విహగరాజవాహనంబున. 22

సీ. కరుణారసము జిల్కు కడకంటిచూపుల
గరిమతో భక్తులఁ గాఁచువానిఁ
జందమామను మించు నందంబు గనుపించు
మొలకనవ్వుల ముద్దుమోమువానిఁ
బద్మంబుపై వ్రాలు భ్రమరంబనన్ మించు
మేటికస్తురిబొట్టునీటువాని
విజయసారథి యాట విజయంబుఁ జేకూర్చు
కనకవేత్రముఁ గేలఁ గలుగువాని

తే. గీ. నవుదలను వైరముడి దాల్చు నందగాని
గొప్ప చౌకట్లు వీనుల నొప్పువాని
రాజితం బైన కనకాంబరంబువానిఁ
గనియె మన్నారుఁ గన్నుల కఱవు దీర. 23

వ. ఇట్లు కనుంగొని. 24

క. తనువునఁ బులుకలు నిండఁగ
మనమున హర్షంబు మిగుల మాటికిఁ జెలఁగన్

గను జెప్పవేయ కప్పుడు
వినయంబున నిలిచి మ్రొక్కి వినుతు లొనర్చెన్. 25

సీ. బృందావనంబునఁ బెంపొందు తండ్రికి
సే దెచ్చు శ్రీతులసీదళములు
నరుణాబ్జవాసిని యైనట్టి తల్లి కే
నమకూర్చు నరుణాంబుజాతములును
జంపకవనమునం జరియించు నయ్య కే
నొనగూర్చు సంపెంగననలదండ
పారిజాతముతోడఁ బ్రభవించు జనని కే
నమరించు పారిజాతములసరులు

తే. గీ. నమృతకరునకు నమృతోపహార మొసఁగి
నట్లనుచుఁ బూజ గావించి యభినుతించి
గరితలును దాను చలువచప్పరమునందు
వేడ్క లుప్పొంగ గనుఁగొను వేళయందు. 26

వ. ఆదివ్యప్రభావంబు గల యాదివరాహస్వామియు, ఉల్లసత్తేజోవిరాజమాను లైన తిల్లగోవిందరాజులును, రమ్యవైభవంబుల రాణించు శార్ఙ్గపాణియు, నవక్రపరాక్రమంబు గల చక్రపాణియు, వైరిమదాపహారి యైన శౌరిరాజస్వామియును, నీలాంబుజశుభాకారంబు గల నీలమేఘస్వామియు, శృంగారవైఖరిం జెలంగు శింగపెరుమాళ్ళును, [1]దళితాసురజనాహ్వయం డగు తంజపురనరసింహుండును, రంగద్విహారు లగు తిరుమంగయాళ్వారులును మొదలుగా సురపతులచేత పూజలు గొన్న తిరుపతులనుండి వేంచేయు స్ఫూర్తిగల నిజలీలామూర్తుల నందఱిని నవసరంబులవారు బడిబడిని విన్నవింపఁ బొడగనపించుకొని, ముందుగా భేరీశతంబులు బోరుకలంగ, నమందచతురంగ బలంబులు సందడిగ నడవఁ బొడగు లగు గొడుగులును, ఁజొక్కంబు లగు టెక్కెంబులును నరుదు లగు బిరుదులును మనుజనయనోత్సవకారణంబు లగు మకరతోరణంబులును, జాల రాణించు చాలుదివటీలును, నెడనెడల తీరుగల దీపంబుల తేరులును, ప్రావీణ్యంబు మీరఁ గావించు రావణకుంభకర్ణవాలిసుగ్రీవహనుమదాదిభావంబుల మించు దీపప్రతిమలును, సారువు లైన మేరువుదివటీలును, నెంచఁదగి మించు కంచువెండిబంగారు కైదివటీ

1. దళితసుజనాహ్వయం డగు. క. దళితసుజనాహ్వయం డగు.

లును, రాణగల బాణవిద్యలును దండిగా నిండియుండ గోవర్ధనోద్ధరణ గోపీవస్త్రాపహరణభావప్రతిమలును, నింతుల వసంతకేళికవిధంబును, నుల్ల సిల్లు మల్లయుద్ధప్రకారంబును, మొదలుగా బలువగల బన్ని తెచ్చు జంత్రం పుప్రతిమలును, విజయరాఘవభూచక్రవిభుఁడు సమర్పించు భూచక్ర గొడుగులును, సౌవర్ణరాజతఛత్రచామరధ్వజవ్యజనాదులును, రంగారు బంగారుపనిహారువులు గల హారిగలును, నిరుగడలఁ జాలుగా నడవఁ బొగ లేని పగలువత్తులు మిన్నగా వెన్నెలలు గాయ, హెగ్గాళెలు బూరగాళెలు దిగ్గగనాంతరంబుల నగ్గలంబుగా మ్రోయ, హృద్యంబు లగు చక్రవాద్యంబు లును, రంగారు సంగీతమేళంబును, బాలికలు వినిపించు కేళికలును, సన్నిధిఁ జెన్నుమీర, వెనుకదిక్కునఁ గనకప్రతిమాచిత్రితం బై [1]యుప్పరంబంటు గొప్ప పూజప్పరంబు దనర, నరగజంబులును, గజంబుల మీఁది డమామీలును, నిక్కులు పిక్కటిల్ల నొక్కటిగ మ్రోయ, నల్ల చెంగమలవల్లికాంబయు శ్రీరాజగోపాలస్వామియు రాజవీధినిఁ దేజంబు మీర వేంచేయు నవసరంబున నవ్విజయరాఘవేంద్రుండును జంద్రవదన లుం దాను నయ్యాదుకులచంద్రు నగ్రభాగంబున వచ్చుచున్న సమ యంబున. 27

ఉ. కోటలఁ గొత్తళంబులను గోపురసీముల గాట మైన శృం
గాటకచారువేదికలఁ బ్రాంచితసౌధములందు వీథులన్
వాటము లైన తిన్నెలను వన్నెల మీరిన మంటపంబులన్
పీటను దట్టమై ప్రజలు వేడుకమీరఁగఁ జూచి రందఱున్. 28

క. వన్నెగ నందం దిటువలె
తిన్నగ నెలకొనుచు నఖిలదేశముల ప్రజల్
మన్నారుదును జెంగమ్మను
గన్నులపండువుగ నపుడుఁ గనుఁగొన వేడ్కన్. 29

రాజచంద్రునిపుత్త్రి కాంతిమతి సౌధాగ్రసీమనుండి శ్రీరాజగోపాలుని దర్శించి చక్కని పతి గావలె నని కోరుట

వ. అయ్యవసరంబున. 30

సీ. కురులు నున్నగ దువ్వి గొప్పగా నల్లిన
జడనిండ సంపెంగసరులు జుట్టి

1. యుప్పరంబట్టు.

యరచందురుని మించు నందమౌ నుదిటిపైఁ
దీరుగా మీరఁ గస్తూరి దిద్ది
చెక్కుటద్దములందు జిగి మించు రతనాల
మురువైన తాటంకములు ధరించి
ప్రతిలేని వజ్రాల పాపటబొట్టుపై
సాంద్రప్రభల సూర్యచంద్రు లుంచి

తే. గీ. ఆణిముత్తెపుముక్కఱ నమరఁ బూని
హారముల్ హస్తకడియంబు లందియలును
రాణఁ దనరార ముత్తెలరవికె సరిగె
పనిహరువుచీర ధరియించి బాగుమీర. 31

క. తావులు వెదచల్లెడు నల
భావజు [1]సమ్మోహనంపుబాణ మనంగా
ఠీవి మిగులఁ జెలికత్తెలు
వేవిధముల వెంటఁ గొలువ వేడుకమీరన్. 32

సీ. అందమౌ పదముల యందెలరవళి రా
యంచలు వెనువెంట నంటి నడవ
గలికిచూపులచేతఁ గనుఁగొన్న యెడ లెల్ల
గలువలు వెదచల్లుఁ జెలువు మీర
ముద్దుగుల్కెడు మోము మొలకనవ్వులకాంతి
నెలకొని పండువెన్నెలలు గాయఁ
బసిఁడిసలాకతోఁ బ్రతివచ్చు నెమ్మేను
మెఱుఁగుదీఁగెలచాయ మించ సేయ

తే. గీ. దండ నుండెడు చెలుల కైదండఁ గొనుచు
జెలు వలరు హేమసౌధంబుఁ జేరవచ్చి
రాజచంద్రాహ్వయుం డైన రాజుపుత్రి
కాంతిమతి జూచె గోపాలుఁ గాంతుదీర. 33

వ. మఱియును. 34

చ. శరదరవిందలోచనునిఁ జక్కెరవిల్తునిఁ గన్న భామినిన్
సరసగుణాకరన్ జనులఁ జల్లనిచూపులఁ జూచు శ్రీసతిన్

1. సమ్మోహనంబుబాణ.

వరము లొసంగుచుఁ గొలుచువారల బ్రోచు దయాపయోధులన్
జిరముగ రాజగోపహరిఁ జెంగమలమ్మను గాంచి వేడుకన్. 35

క. దిక్కుల నిండిన కీర్తుల
నెక్కువ నీపుడమి యెల్ల నేలు ఘనుండౌ
చక్కని పతి గావలె నని
మక్కువతో మ్రొక్కెఁ గాంతిమతి సద్భక్తిన్. 36

కాంతిమతి విజయరాఘవుని జూచి యతని యందచందముల కాశ్చర్యపడి యతని గుణముల గీర్తించుచు మోహించుట

సీ. నక్షత్రములు చుట్టునను రాగఁ గనుపట్టు
కలువలచెలి కాని చెలువుఁ బూని
నవకల్పలతికల నడుమ నున్నతి గల
పారిజాతములీలఁ బ్రబలి చాల
నదులు రా నలువంకఁ బొదలు నయ్యకలంక
శరధినాయకు దారి జగతి మీరి
[1]కరిణీశతము లెందుఁ గని కొల్వ నలువొందు
మదగజేంద్రము మించు మహిమ గాంచి

తే. గీ. యలరుబోణులు తనవెంట నంటి నడువఁ
బ్రజల కెల్లను గన్నులపండువుగను
మన్ననారుల చెంగట వన్నె కెక్కు
గరిమతో వచ్చు విజయరాఘవునిఁ జూచె. 37

వ. ఇవ్విధంబున. 38

ఉ. కాంచి సుపర్ణుపై మునుపు గాంచిన చక్కని మన్ననారులే
యంచితలీల నిప్డు జలజాక్షులు సేవ యొనర్పఁ జుట్టున
న్మించిన వేడ్క నీగతిని మేదిని వచ్చుచునున్నవా రొకో
యంచుఁ దలంచి యల్ల విహగాధిపుపై హరి గాంచెఁ గ్రమ్మరన్. 39

సీ॥ ఇందుబింబద్యుతి కెనవచ్చు ముఖకాంతి
యిరువురియందును నేక మయ్యెఁ
దెల్లదామర గెల్చు తీరైన కనుచాయ
జూడ నిద్దఱియందు సొంపుగాంచె

1. కరణీశతము.

సంపెంగమొగ్గతో సరివోలు నాసిక
యందమై యిరువురియందుఁ దనరెఁ
బగడంబు డంబున భాసిల్లు నధరంబు
నొనరె నిద్దఱియందు నొక్కసరిగ

తే. గీ. నందమై మందమై మీరునట్టి యురము
భోగిభోగాభ మై మించు భుజయుగంబు
సరసిజంబుల నిరసించు చరణములును
బొగడ నిద్దఱియందును బొలుపు మీరె. 40

సీ. వక్షస్థలంబున వన్నెకెక్కిన మచ్చ
లాలితం బగు వనమాలికయును
సరిలేని కరముల శంఖచక్రంబులు
నవరత్నమయ మైన నవ్యవేత్ర
మనుపమం బై మించు కనకాంబరంబును
రమణమై మీరు వజ్రముల వంకి
ముంజేతులను బొల్చు ముత్తెల కడియముల్
చరణపద్మమునందు బిరుదుపెండె

తే. గీ. మమరె నిద్దఱియందును నందముగనె
యెంత భావించినను భేద మెఱుఁగరాదు
కావునను రాజగోపాలదేవుఁ డిపుడు
దనర రూపద్వయంబును దాల్చె నేమొ! 41

వ. అని వితర్కింపుచు. 42

తే. గీ. ఎన్నివిధముల భేదంబు నెంచలేక
యమ్మహామహు వక్షంబునందు మిగుల
భాసురం బగు మన్నారుదాసముద్ర
నాసుదతి యెంచి మన్నారుదాసుఁ డనుచు. 43

సీ. చిన్ననాఁడే రత్నసింహాసనం బెక్కి
మన్నారుకృపచేత మనిన ఘనుఁడు
కురులు గూడనినాఁడె కుతుకంబు మీరఁగాఁ
బరుల గెల్చిన పటుబాహుబలుఁడు

ప్రతిదినం బాచార్యపదములు భక్తిచేఁ
బూజసేయుచు నుండు పుణ్యశాలి
సరసుఁడై సంగీతసాహిత్యవిద్యల
రసికతఁ గాంచిన రాజరాజు

తే. గీ. విజయరాఘవుఁ డని చెలుల్ వినుతిసేయ
వేడ్క వినియుండు వీనులవిందు గాఁగ
నల్ల గోపాలు నాత్మఁజుం డౌట నితని
కతనిగుణములు భాసిల్లె నందముగను. 44.

సీ. చందమామను మించు చందంబుగల మోము
చిందంబు నందంబుఁ జెనకు గళము
నీరజమ్ములఁ గేరు తీరైన కనుదోయి
పల్లవంబుల నేలు పాణియుగము
కనకకవాటంబుగరిమఁ బోల్చు నురంబు
మృగరాజు నదలించుఁ దగిన కౌను
బంగారునన(ఁ)టుల ప్రతివచ్చు నూరువుల్
జలజరేఖల మీఱు చరణములును

తే. గీ. మొదలుగాఁగల యవయవంబులు చెలంగఁ
నెందుఁ జూచిన నాచూపులందె నిలిచె
బ్రహ్మ యింద్రున కొసఁగినపగిది వేయుఁ
గన్ను లొసఁగిన వీక్షింతుఁ గాంతుదీర. 45

సీ. మస్తు మీరుచుఁ జాల మదముతోఁ జనుదెంచు
గజరాజు నదలించ గమనలీల
పద్మమిత్రుని మించు బాగైన నెమ్మేని
తేజంబు దిక్కులఁ [1]దేజరిల్ల
ముద్దునెమ్మోమున మురువైన చిఱునవ్వు
చంద్రికల్ వెదచల్లుసరణిఁ దనర
మాటికి గోపాలు మగుడిచూచిన చూపు
సింహావలోకనశ్రీల గెల్వ

1. తేజరిల్ల. క. తేఁజరిల్ల.

తే. గీ. వచ్చు నీరాజు సాటియే పచ్చవింటి
రాయఁ డైనను గలువలరాయఁ డైన
నల వసంతుఁడు నైన జయంతుఁ డైన
నౌర యీయంద మెందైన నరయఁ గలదె! 46

సీ. ముద్దుగుల్కెడు వీని మోముఁ జూచినఁ జాలుఁ
గాంతల కన్నులకఱవు దీరుఁ
దావిమించిన వీని మోవి యానినఁ జాలుఁ
దరుణుల మదిలోని దప్పి జారు
బాగుమించిన వీనిఁ గౌఁగిలించినఁ జాలుఁ
గన్నెల తాపంబు కడకుఁ జేరు
వలపుజిల్కెడు వీని పలుకు విన్నను జాలు
వెలదుల వీనుల విందు మీరు

తే. గీ. నెలమి నీమోహనాంగుని నెపుడు గూడి
సరసనల్లాపములఁ బ్రొద్దు జరుపునట్టి
కలికిభాగ్యంబు భాగ్యంబు గాక జగతి
నితరవనితల భాగ్యంబు నెంచనేల! 47

ఉ. ఏమి తపం బొనర్చిరో! మహిఁ మరి పుణ్యము లేమి సేసిరో!
నోముల నేమి నోచిరో! మనోరథదానము లే మొసంగిరో!
వేమరు మన్ననారులను వేఁడుచు నెట్లు భజించిరొక్కొ! యీ
రామలు వేడ్క నీవిజయరాఘవచంద్రునిఁ బెండ్లియాడఁగన్. 48

విజయరాఘవుఁడు నిజాంగనలతో నంతఃపురంబుం జేరుట

వ. అని యివ్విధంబున నివ్వటిల్లు ప్రేమాతిశయంబునఁ గాంతిమతి సంతసంబునఁ గనుంగొనుచున్న సమయంబున విహంగపుంగవవాహనారూఢుఁ డైన శ్రీ రాజగోపాలస్వామి హేమారవిందేందిరయుం దానును జనబృందంబు లెందెందుఁ జూచిన నందంద సందడిగ నిలిచి వందనంబులు సేయుచుఁ గరపంకజంబులు మొగిడ్చి విజయరాఘవవరద! విజయసహాయ! శ్రీరాజ గోపాల! చెంగమలాంబికాలోల! అని సన్నుతింపఁ జల్లఁగా నెల్ల జనులం గటాక్షింపుచుఁ దిరువీథుల వెంచేసి తిరువందికాపుఁ గొన నవధరించి యగ్ర భాగంబున సమగ్రవైభవంబులు మెఱయఁ బొడగనవచ్చు నాదివరాహ

స్వామి మొదలగు తిరుపతులనుండిఁ జనుదెంచు సురపతులు నిజని
వాసంబులకుఁ జని యరుణోదయంబున కరుగుదేర సేనాధిపతికి నానతి
యొసంగి తీవి మెఱయఁ గోవిలకు వేంచేసి విజయరాఘవమంటపంబున
నిలిచి వాహనంబులు డిగ్గి ప్రీతి దనర సేతియందు వేంచేసి సవరించు
వివిధోపచారంబు లవధరించి యిష్టవినోదంబుల సంతుష్టుఁడై యుండు
సమయంబున విజయరాఘవవిభుండును నగరుఁ బ్రవేశించి యింతులుం
దాను నంతఃపురంబున సంతసంబున నుండె; నంత. 49

కాంతిమతి స్వప్నమున విజయరాఘవునితోఁగలసి మోహపరవశ యగుట

క. కాంతిమతి యిట్లు గనుఁగొని
యింతింతనరాని హర్ష మెసఁగఁగ మదిలో
నంతట నాసౌధము దిగెఁ
జెంతఁ బ్రియసఖులు చేరి చేలా గొసఁగన్. 50

తే. గీ. ఇట్లు సౌధంబు డిగ్గి యాయిగురుఁబోణి
చెలుల బంతిని గూర్చుండి చెలువుమీర
నారగింపుచు వీడియం బమర సేసి
తూఁగుటుయ్యల శయనించె దొరతనమున. 51

సీ. ఈరీతి నిద్రింప నారేయి వేఁకువ
జామున నాయింతి స్వప్నమునను
విజయరాఘవమహీవిభుఁడు వేడుక వచ్చి
శయ్యపై గూర్చుండి సరస మమర
నక్కునఁ దను జేర్చి చెక్కిలి నొక్కుచుఁ
బుక్కిటి విడె మిచ్చి బుజ్జగించి
కురులు మెల్లనె దువ్వి కులుకుగుబ్బలమీఁద
నందంబు గనుపించ గంద మలఁది

తే. గీ. తావి గల్గిన తనదు కెమ్మోవి యాని
యే విజయరాఘవుఁడ నంచు నెలమిఁ బల్కి
చిగురువిల్తుని కేళికిఁ జేరినపుడె
బాలికామణి యంతట మేలుకనియె. 52

క. చెలి యిటు కలఁగని మేల్కొని
నలుదిక్కులు గలయఁ జూచి నవ్వుచుఁ దనలోఁ
దల యూఁచుచుఁ దత్తరపడి
పలుమరుఁ దలపోయు నిట్లు భావములోనన్, 53

తే. గీ. రాజగోపాలుఁ డేఁటికి రాజవీథి
వచ్చె? సేవింప నే నేల వచ్చి తపుడు?
విజయరాఘవవిభుఁ డేల వేడ్క వచ్చె?
వచ్చుగా కేమి! కల నేల వచ్చె నతఁడు? 54

వ. అని మఱియును. 55

చ. పలుచని చెక్కు నొక్కుచును భావము మీరఁగఁ బల్కరించుటల్
కులుకు మెఱుంగు గబ్బివలిగుబ్బలు జీరుచుఁ గౌఁగిలించుటల్
పలుమరు మోవి యానుచును భావజుకేళికి నియ్యకొల్పుటల్
తలఁపున నుంచి చాలఁ బరితాపముఁ జెందును వెచ్చ నూర్చుచున్. 56

క. అసురుసు రనుచుఁ ముద్దులు
గొసరుచుఁ జైత్రాలు చిలుకకూరిమిఁ గనకే
కసరుచు బిసరుహలోచన
యసమాయుధదళితహృదయ యై తనలోనన్. 57

చెలులు కాంతిమతిం గని పలుకరించుట

చ. తలిరులశయ్యపై బహువిధంబుల మన్ననసేయు మార్గముల్
తలఁచి తలంచి నెమ్మనము తాలిమి దూలి విరాలి హెచ్చ నె
చ్చెలులఁ దొలంగి యాటయెడ చింత దొలంగి కరంగి వంతచేఁ
బలుకకయున్న కాంతిమతిభావముఁ గనొని బోటు లందఱున్. 58

సీ. పలికిన మనతోడఁ బ్రతిమాట వల్కదు
పలుమారుఁ దనలోనె బల్కుగాని
చేయి వీణియమీఁదఁ జేర్చంగ నొల్లదు
చింతచేఁ జెక్కిటఁ జేర్చుగాని
నొలఁపుమై రాయంచఁ జూడగా నొల్లదు
బ్రసుక్కుచు నలుగడఁ జూచుఁగాని
రహి మించఁ జిత్రము వ్రాయఁగా నెంచదు
వసుమతిఁ గొనగోట వ్రాయుఁగాని

తే. గీ. వేయుఁ జెప్పఁగ నేల నీవెలఁది కిపుడు
మదనతాపంబు నెమ్మదిఁ గుదురుకొనియె
శుచిదఁ గన్గొని మన మెటు లోర్వవచ్చు
నెలఁత కీచింత యేరీతి నిలుపవచ్చు? 59

వ. అని విచారింపుచు నచ్చిగురుఁబోణులు నెచ్చెలితో నిట్లనిరి. 60

సీ. అమర సింగారించితిమి బొమ్మరి ల్లిదె
చెలువ! బొమ్మలపెండ్లి సేయవమ్మ!
తళుకు పన్నారు దొంతులు దెచ్చియున్నవి
వనిత! గుజ్జనగూళ్ళు వండవమ్మ!
కొమరుగా బోనంబు లమరించియున్నవి
వెలఁదిరో! విందులు వెట్టవమ్మ!
చిదిమి తెచ్చిన విరుల్ సేనగా నున్నవి
కోమలీ! దండలు గూర్చవమ్మ!

తే. గీ. ఉవిద! యేమేమి బల్కిన యూరకున్న
దాన విది యేమి? నేఁడు నీతలఁపు వింత
నీరజేక్షణ! మామీఁద నేర మేమి?
సుదతి! మునుపటిచెలిమిచేఁ జూడ వేమి? 61

కాంతిమతికి విజయరాఘవునిపై మోహ మధికరించుట, కింకర్తవ్యతామూఢ యై కాంతిమతి పరితపించుట

క. అని పల్కు చెలుల పల్కులు
తన చెవులకు ములుకు లైనఁ దాలిమి లేకే
వినివినములు గావింపుచు
మనమునఁ దలపోసెఁ గాంతిమతి యిట్లనుచున్. 62

సీ. విజయరాఘవమహీవిభునిఁ బెండ్లాడుటే
చెలఁగి బొమ్మలపెండ్లి సేసినటు
మన్నారుదాసు కమ్మని మోవి యానుటే
యెంచగా విం దారగించినటు

తంజపురీంద్రుఁడు తలఁబ్రాలు వోయుచే
కొప్పున విరిసరుల్ గూర్చినట్లు
రఘునాథతనయుని రతికేళిఁ గూడుచే
సకలవినోదముల్ సలిపినట్లు

తే. గీ. చెలులు తనమది దెలియక పలికి రిట్టు
లొకరి హృదయంబుఁ దెలియంగ నొకరివశమె
నెనరు మీరఁగ వీరు బల్కినవి యెల్ల
యిపుడు వివరింప వీనుల కింపు గావు. 63

వ. అని మఱియును. 64

సీ. చెలులతో నీమాటఁ జెప్పినయప్పుడె
గేలి సేతురొ వారు కేలి నవ్వి
తలిదండ్రు లీవార్త దెలిసినయంతనె
యేమని యెంతురో? హృదయమునను
దను బెంచు దాదు లీతలఁపు దా మెఱిగిన
నేర మెంతురొ! నన్ను నిక్కముగను
జుట్టపక్కంబు లీసుద్ది విన్నప్పుడే
పలచఁగాఁ జూతురో! భావమందు

తే. గీ. నెవ్వరికిఁ దెల్పుదాన నే నెలమితోడ?
నెవ్వ రీకార్యము ఘటింతు రించు ప్రేమ?
నెవ్వరో ప్రాణబంధువు లిచటఁ దనకు?
నెవ్వ రీతాపమును దీర్తు రింపుమీర? 65

సీ. ఎన్నఁడు గల్గునో హృదయతాపము దీరఁ
దావి మించిన వానిమోవి యాన
నెన్నటి కబ్బునో యింపు సొంపారంగఁ
గదిసి వేడుక వానిఁ గౌఁగలింప
నెన్నఁడు దొరకునో హెచ్చు ప్రేమను వాని
తొడలపైఁ గూర్చుండు దొరతనంబు
నెన్నఁడు కూడునో మన్ననతో వాని
పక్కఁ బాయకయుండు భాగ్యమహిమ

తే. గీ. యెన్నటికి వాని నేఁ గూడి వన్నెమీర
సరససల్లాపములఁ బ్రొద్దు జరపుచుందు
నెన్నటికి నింక వాఁడు నే నేక మగుచు
నలరుఁ దావియువలె నుందు మందముగను. 66

సీ. కురులు నున్నగ [1]దువ్వి గొప్పకొ ప్పమరించి
సొగసుగా విరిసరుల్ జుట్టు నెపుడు
చెక్కిలిఁ బలుమారు నొక్కుచు నెంతయుఁ
దీరుగాఁ దిలకంబు దిద్దు నెపుడు
కులుకుగుబ్బల వాడిగోరను జీరుచు
నలరఁ గుంకుమగంధ మలఁదు నెపుడు
ముదము మీరఁగఁ బోకముడి సడలింపుచుఁ
గంతుకేళిని నన్నుఁ గలయు నెపుడు

తే. గీ. గళరవంబులుఁ బలుకుచుఁ గాకదీరఁ
గళల సొక్కించి తేలించి వలపుమించ
విజయ రాఘవ మేదినీవిభుఁడు నన్ను
నించు వేడుక నోలలాడించు నెపుడు. 67

సీ. కనురెప్ప వ్రేసినఁ గన్నులకును వానిఁ
బొడగన్న యట్లుండు పొలుపుమీర
నెవ్వరు బల్కిన నింపు సొంపగు వాని
పలుకు విన్నట్లుండు భావ మలర
నెవ్వరు వచ్చిన హెచ్చిన తమి వాని
యడుగుచప్పుడె యని యదరు హృదయ
మేదిక్కుఁ జూచిన నాదిక్కునను వాని
భావంబు నెలకొన్నపగిదిఁ దోఁచు

తే. గీ. నేమి సేయుదు? నెట్లోర్తు? నిపుడు దనకు
మరునికాక దొలంగించు మార్గ మేమి?
యెవ్వరికి దెల్పు దీమాట? నెలమితోను
విజయరాఘవవిభుఁ గూడువిధ మదెట్లు? 68

---

1. దువ్వి. క. దువ్వి.

వ. అని మఱియును. 69

చ. తలఁపుచు నిట్లు నెమ్మదినిఁ దాలిమి లేక కరంగి చింతచేఁ
బలుమరు నుస్సురస్సు రని పాన్పుపయిన్ బవళించు లేచు ది
క్కుల భ్రమనొంది చూచుఁ దనకోరిక నెవ్వరితోడఁ దెల్పుదున్
జెలువుగ నంచు సన్ననయి చెక్కిటఁ జేయిడి యుండు నత్తఱిన్. 70

కాంతిమతియున్న తీరెఱింగిన చెలులు శైత్యోపచారము జేయనెంచి కాంతిమతిని వనకేళి కాహ్వానించుట; వనకేళి

క. కాంతిమతి యున్న భావము
వింతఁగఁ గనుఁగొనుచుఁ జెలులు వెరఁగంది కడున్
జింతించి కంతుతాపమె
యింతికి నిది యనుచు నిశ్చయింపుచు నంతన్. 71

సీ. రాజచంద్రునకు నీరమణిభావముఁ దెల్పఁ
జెలు లెంతవా రని పలుకు నొక్కొ!
తల్లితో నీమాటఁ దగ నెఱింగించిన
సారెకు మనలనే దూరు నొక్కొ!
దాదుల కీవార్తఁ దడయక దెల్పిన
నిందఱిపై నేర మెంతు రొక్కొ!
అన్నదమ్ములతోడ విన్నవించితిమేని
లెక్కచేయక యదలింతు రొక్కొ!

తే. గీ. ఎన్నివరుసల నిందఱు మెంచి చూడ
మనమె శైత్యోపచారంబు మగువ కిపుడు
సేయవలయు నటంచును జెలువుమీరఁ
గాంతిమతిఁ జేరి పల్కిరి క్రమముతోడ. 72

సీ. వనితరో! శృంగారవనము చూతము రమ్ము
చాల మీరె వసంతసమయ మగుట
నెలఁతరో! పూవులు నిండియున్నవి యివె
సరులు గూర్తము వింతసరవి మెఱయఁ

తామరసాక్షిరో! తామరకొలనిలో
వేడ్క నాడుదమమ్మ! వెలయ మనము
వాలుగంటిరో! నేఁడు వనభోజనము సేయ
వలె మన మిందఱు వన్నెగాఁగ

తే. గీ. ననుచుఁ జెలు లందఱును దెల్ప విని యొకింత
యవును గా దనలేక యయ్యలరుఁబోణి
యున్న చందముఁ జూచి యాయువిద కప్పు
డూడిగంబులు సవరించు నొఱపుతోడ. 73

సీ. రంగుమీరినయట్టి రతనంపుపావలుఁ
బదములఁ గీలించెఁ బణతి యొకతె
జారు పైఁటచెఱంగుఁ జక్కఁగా సవరించి
కైదండ నొసఁగెను గాంత యొకతె
బంగారుపనిహర్వు బాగుగాఁ గనుపట్టు
[1]హరిగ వేడుకఁ బట్టె నతివ యొకతె
జతనఁ బరాకు హెచ్చరిక యటంచును
సారెకుఁ బలికెను సకియ యొకతె

తే. గీ. యడపమును గిండిఁ గాళంజి నలరుసురఁటిఁ
బొంకముగఁ గొంద ఱతివలు బూని రపుడు
లలితగతి మీరెడు వసంతలక్ష్మి యనఁగ
వనజలోచన యుద్యానమునకు వచ్చె. 74

క. ఈరీతిని జెలు లందఱు
వారిజముఖిఁ దోడితెచ్చి వైఖరిమీరన్
జేరి యటఁ బ్రొద్దుపుచ్చుచు
నారమణిం జూచి పల్కి రప్పుడు వేడ్కన్. 75

సీ. కొమ్మరో! చూచితే గుంపులై [2]యున్నవి
చంపకంబులును రసాలములును
గన్నెరో! చూచితే గాటమై యున్నవి
నారికేళములు పున్నాగములును

1. హరిగె. క. హరిగె. 2. యున్నది. క. యున్నది.

జెలువరో! చూచితే చెలువమై యున్నవి
నారంగములును జంబీరములును
దరుణిరో! చూచితే దట్టమై యున్నవి
ఖర్జూరములు గర్ణికారములును

తే. గీ. మగువ! చూచితె మొల్లలు మల్లియలును
[1] బండిగురివెందపొదలును బొండుమల్లె
లల్లిబిల్లిగ నెల్లెడ నల్లుకొనుచు
నలరు గుత్తుల మిక్కిలి నలరె నిచట. 76

సీ. మగువ పుక్కిట నించు మధువున నిగుడెను
బొగడను పూవులు పూవుఁబోణి!
పడఁతి యందియతోడి పదమునఁ దన్నంగ
ననిచె నశోకంబు నళిననేత్ర!
కన్నియ నవ్వినఁ గనుపట్టె నెల్లెడఁ
బొన్నమ్రానున విరుల్ పుష్పగంధి!
కలికి చన్నుల నాని కౌఁగిలింపఁగఁ బూచెఁ
గురవకతరు విదె కుందరదన!

తే. గీ. ఇంతి మోమెత్త సంపెంగ నెనసె ననలు
వనిత మూర్కొన్న వావిలి మొనసె సుమము
నతివ పలికిన గోఁగున నలరు లలరె
లలన గనుఁగొన్న మొగ్గలఁ దిలక మమరె. 77

చ. అని చెలి చెచ్చరింపుచు రయంబునఁ గీల్జడ లల్లి వేడుకన్
ఘనముగ నందియల్ మొరయఁగాఁ జరణమ్ముల మేనితావికిన్
మొనయుచుఁ దేఁటిగుంపులు ప్రమోదమున న్వెనువెంట నంటఁగా
ననుపమలీలచే వెలసి యంబుజలోచన లవ్వనంబునన్, 78

రగడ (మధురగతి)

కనుఁగొను చెలువము కామిని! వనమున
నినిచెను వేడుక నెరయఁగ మనమునఁ
గొమ్మలు మును నేఁ [2] గోసిన క్రొవ్విరిఁ
దెమ్మని బలిమిని దియ్యఁగఁ గ్రొవ్విరి

---

1. బండిగురివింద క. బండి గురిపెంథ 2. గ్రోసిన

భామిని! తగునే పలుమరుఁ జీరఁగఁ
[1]గొమరగు నీలత గోరను జీరఁగ
నెనసిన చెలితో నేలే వాదులు
వనిత! నీకు లేవా విరవాదులు
చెలియరో! లాగించెదు తెకతేరకు
నలరులగుత్తులకై యేతేరకు
చెలిమిమీర నిచ్చితి వీమరువము
నలినేక్షణ! యెన్నటికిని మరువము
నెరసెను మొగ్గలు నిచ్చలు పొగడను
తరుణిరో! దీనినె తగదా పొగడను
నారీమణి! యీనన నీకంటివె
యారమణి కొసఁగె నదిగో కంటివె
ఆమనిఁ దలఁపఁగ నలరుల చేరువ
రామరో! యీపొద రమ్మా చేరువ
యెన్నిక మీరఁగ నీచెలిదండను
గ్రొన్నన లన్నియుఁ గూర్పుము దండను
చానరో! యాడించకు మీనెమ్మిని
మానిని కెరవగు మానుము నెమ్మిని
అరుగకుమీ నీ వయ్యెడఁ బొదలను
దిరిగెడుఁ దఱచై తేఁటులు పొదలను
చిక్కు దీయవే చెలియరో! సరిపెన
యొక్కటియై యిపు డున్నది సరిపెన
తరలకు దవ్వుగ తగదన నేరమె
హరిణేక్షణ! మే మట చననేరమె
కలవే యామని ఘనముగ జాతులు
నెలఁతరో! నాతోనేనా జాతులు
[2] మీరిన బంతులు మెచ్చుగ నీవతె
[3] వేరుసేయకే వెలఁదీ! నీవతె
వనితా! పొదలను వలసే దూరఁగ
చనకు మన్న నను చనునే దూరఁగ
కోమలి! యిచ్చెదఁ గొనుమీ సరములు
కాముని పూజకుఁ గడు మీసరములు

---

1. గొమగు 2. 3. ఈ రెండు పంక్తులును క. గ్రంథమున ముందు వెనుకలుగ నున్నవి.

వాసనచే మగువా! కంకేళికి
నాస యొనర్చెద వందునె కేళికి
అతివరో! చేరువ నదె మాకందము
ప్రతిలేనిది యిది పదమా కందము
చక్కని యీవిరిసర మే నమ్మను
చిక్కులమాటలు చెలి! నే నమ్మను
కనకము చెలఁగెడు కను మాచాయను
కనకము మీరఁగ గల విరి చాయను
కొసరఁగ నేటికిఁ గొన గోరంటను
కుసుమముఁ గోయుము కొనగో రంటను
[1]సురపొన్నలగమి చూడవె యిచ్చట
గరితకు దీనిఁ గనుటకె యిచ్చట
అని పల్కుచుఁ దగ నందఱు ముదమున
ననలుఁ జిదిమి రెంతయు సమ్మదమున. 79

చెలులు కాంతిమతితోఁ గలిసి జలకేళి సల్పుట

వ. అంత. 80

సీ. పొడమిన నెమ్మేని బడలికల్ దీరంగఁ
జల్లని పన్నీరుఁ జల్లుకొనుచుఁ
బటువుగుబ్బలమీఁది పయ్యెదల్ బొదలంగ
విరితావిసురఁటుల విసరికొనుచుఁ
దీరైన చెక్కిళ్ళ దిగజారు చెమటల
నొనరఁ బావడలచే నొత్తుకొనుచు
[2]సందంద చెలు లిచ్చు గందంపుజలములఁ
గూడి వసంతంబు లాడికొనుచు

తే. గీ. మిగుల లేమావినీడల మెచ్చికొనుచు
నింపుగల తావితెమ్మెర కెదురుకొనుచు
వెలయ జలకేళిమీఁదను వేడ్కఁబొడమ
నంబుజాతులు నడచి రొయ్యార మమర. 81

వ. ఇట్లు చని చని. 82

---

1. సురబొన్నల క. సురబొన్నల 2. సందెంది క. సందెంది.

క. మదవద్ద్విరేఫలీలా
స్పదసారసకేళిలోలసారసతతిచే
హృదయాహ్లాద మొనర్పఁగ
సుదతీమణు లొక్క కొలను జూచుచు వేడ్కన్. 83

సీ. హరువులు మీరంగ నల్లిన జడ లూడ్చి
పొలుపొంద వాలుగొప్పుల నమర్చి
రంగారు కనకాంబరంబులు సడలించి
వలిపంబు లైన పావడలుఁ గట్టి
యందెలు తఱచైన హారమ్ము లెసలించి
మెఱుఁగారు సొమ్ములు మేనఁ బూని
యందమై కనుపట్టు నపరంజియందెలుఁ
జిమ్మనగ్రోవులుఁ జేతఁ బట్టి

తే. గీ. గబ్బి వలిగుబ్బబరువునఁ గౌను లాడ
[1]నొక రొకరిచెట్టఁ బట్టుక యొఱపుమీరఁ
బొడము నూర్పుల తావికై యడరు తేంట్ల
[2]జోపుచును జేరవచ్చిరి సొంపు మెఱయ. 84

వ. ఇట్లు సరోవరతీరంబుఁ జేరవచ్చి. 85

క. ఒండొరు మూఁపులు నిజభుజ
దండంబుల నూఁతగొనుచుఁ దఱచుగ మదవే
దండగతు లమర సరసిజ
మండిత మగు కొలను సొచ్చి మలయుచు వేడ్కన్. 86

సీ. తమ్మితేనియలను జిమ్ముచుఁ బుప్పొళ్ళ
గుమ్ముచుఁ జేరంగ రమ్మటంచు
దొమ్మిగాఁ గూడుక తుమ్మెదల్ హరుని బ
లమ్మని తోలుచు సమ్మదమున
నొమ్ముగా బంగారుబొమ్మలు నటియించు
నెమ్మితో మెఱుఁగులు గ్రమ్మికొనఁగఁ

1. నొకరుకరిచెట్ట. 2. సోఁపుచును.

గొమ్మ! నా వెనువెంట రమ్మ లేదిట యింత
నమ్మ ముమ్మాటికి నెమ్మి ననుచు

తే. గీ. నగుమొగము సోయగమ్ముల జిగి జెలఁగ
బిగి మెఱుఁగు చన్నుఁగవ నిగనిగలు నిగుడఁ
దెగలుతెగలుఁగ జలముల నెగరఁజల్లు
చిగురు బోణులు విహరించి రగణితముగ. 87

వ. మఱియును. 88

క. చిమ్మనగ్రోవుల జలములుఁ
జిమ్ముచు నొండొరులమీఁదఁ జెలులను జేరన్
రమ్మని యందెల వ్రేయుచు
నెమ్మిన్ విహరించి రపుడు నీరజనయనల్. 89

వ. తదనంతరంబ. 90

ఉ. [1]జాఱుడుపీఁట లెక్కి డిగజాఱెడువారును జల్లులాడుచుం
బోరి మునింగి దూరముగఁ బోయి రయంబున లేచువారలున్
సారసచక్రవాకబకసంఘములన్ వడిఁ జోపువారునై
వారిజలోచనామణులు వారివిహారము [2]సల్పి రందఱున్. 91

క. ఎంతయు వేడుక నీక్రియ
నింతులు జలకేళి సల్పి యిచ్ఛాగతులన్
గాంతిమతిఁ దోడుకొని తా
రంతటఁ దీరంబుఁ జేరి యనుపమలీలన్. 92

సీ. మేలైన బంగారుపూలపావడలపై
జిలుగు చెంగావిచీరలు ధరించి
కురులు నున్నగ దువ్వి కొప్పు లొప్పుగఁ బెట్టి
పొలుపు మీరఁగ ముడిఁ బూలు దుఱిమి
తీరుగాఁ గస్తూరితిలకంబులను దీర్చి
కలపముల్ నెమ్మేనఁ గలయ నలఁది

1. జారుగు. క. జారుగు. 2. క. సల్పి రందఱన్.

నవరత్నమయభూషణముల శృంగారముల్
వింతగాఁ గనుపట్ట వేడ్కఁ బూని

తే. గీ. అపుడు పులుకడిగిన ముత్తియము లనంగ
చికిలి సేసిన మరుని సాయకము లనఁగ
మెఱసి తొలఁగని [1]తొలకరి మెఱుఁగు లనఁగఁ
జూడఁ గనుపట్టి రెంతయు సొగసుమీర. 93

మన్మథారాధనము

వ. తదనంతరంబ. 94

సీ. సంతసంబున నింక కంతునిఁ బూజించి
యింతి మైకాఁక వారింత మనుచు
నంగనామణు లెల్లఁ జెంగల్వడిగ్గియ
చెంగట నెంతయు రంగుమీరు
సురపొన్నక్రిందట హరువులు గనుపించఁ
బరపైన విరులచప్పర మొనర్చి
పన్నీటఁ బదనిచ్చి మిన్నగాఁ గనుపట్టఁ
దిన్నఁగా గందంపు దిన్నె వైచి

తే. గీ. చాతురి జెలంగఁ గస్తురిచేత నలికి
నిగ్గు దేరంగఁ గపురంపుముగ్గు వెట్టి
తమ్మివిరిరేకుపటమునఁ గమ్మవలపు
గోవజవ్వాదిచే నిజభావ మలర. 95

మ. రతిదేవి న్మకరాంకునిన్ సుమధనుర్బాణంబులన్ మందమా
రుతమున్ శీతకరున్ వసంతు శుకమున్ రోలంబకాదంబసం
తతులన్ గోకిలశారికాప్రతతులన్ దత్తద్విలాసంబులన్
జతగూడన్ లిఖయించి నిల్పి యచటన్ జాతుర్య మొప్పారఁగన్. 96

క. విరవాదులు సంపెంగలు
మరువము దవనంబు బొండుమలెలుఁ గలువల్

1. తొలుకరి.

కురువేరుఁ దమ్మివిరులును
సురపొన్నలు సవదరించి సొంపు దలిర్పన్. 97

క. కుందనపు బళ్లెరంబుల
గందము కుంకుమము పచ్చికస్తురి మది కిం
పొందు ఫలంబులు నింపుచు
ముందఱ నెరయించి చేరి మ్రొక్కుచు నంతన్. 98

క. కాంతిమతిచేత నెంతయు
సంతసమున బహువిధోపచారము లమరన్
వింతగ వెలయించిరి రతి
కాంతునకున్ సపరివారకమ్ముగఁ బూజల్. 99

వ. అప్పుడు. 100

తే. గీ. విజయరాఘవమేదినీవిభుని నన్ను
మకరకేతన! జతగూర్చి మనుపు మనుచుఁ
గాంతిమతి మ్రొక్కి హస్తపంకజయుగంబు
మోడ్చి నుదుటను గదియించి ముదము వొదల. 101

సూర్యాస్తమయచంద్రోదయవర్ణన

వ. తదనంతరంబ. 102

క. ధారుణిఁ దాపము దీఱెన్
గోరి విహంగంబు లెల్ల గూండ్లకుఁ జారెన్
వారిజముల వగ మీరెన్
సారసబాంధవుఁడు నపరశైలముఁ జేరెన్. 103

చ. వికచసరోరుహేక్షణకు వేమరు నేగతిఁ బ్రొద్దు [1]వచ్చినన్
బ్రకటముగాఁగ నెమ్మదిని బైపయిఁ దాపమె చాల హెచ్చెగా
యకట! యికేమి సేయుదుము హా యనుచుం గడు చిన్నఁబోవు నా
సకులముఖాంబుజంబు లన సారసముల్ ముకుళించె నత్తఱిన్. 104

1. క. వచ్చినన్.

చ. మలయుచు ధాత్రి నింద్రుఁ డగు మన్నరుదాసునిఁ జూచి ప్రేమచే
వలచినయట్టి కాంతిమతి వైఖరిఁ జూత మటంచు నెమ్మదిన్
జెలఁగెడు వేడ్కచే యువతిచెల్వము మెచ్చుచుఁ జూచుచుండు నా
బలరిపునేత్రపఙ్క్తు లన భాసిలెఁ దారక లంబరంబునన్. 105

చ. విరహిజనంబుమీఁద ననవిల్తుఁడు దాడిజనంగ దిక్సతుల్
పరువడిఁ జల్లు పూవు లన భాసిలెఁ జుక్కలు లెక్కమీరఁగా
సరసకళాకలాపమునఁ జంద్రుఁడు తజ్జయశంసిపల్లవ
స్ఫురదురుపూర్ణకుంభ మనఁ బొల్చెను బూర్వమహీధరంబునన్. 106

మ. పొగడన్ మించిన చుక్కచాలు తొగగుంపుల్ పెంపుగాఁ గాంచు న
[1]గ్గగనానంతసరోవరంబునడుమన్ [2]గన్పట్టుచున్ జంద్రుఁ డం
శుగుణస్తంభసహస్రమంటపఘనస్ఫూర్తిన్ సుధారమ్యుఁ డై
[3]తగఁ దల్లాంఛనమందు నుండు [4]హరిఛందం బందె సాంద్రద్యుతిన్. 107

క. హేమారవిందమందిర
భామాకుచకుంభయుగళపత్రలతాంక
స్తోమకర! సకలభువన
క్షేమంకరసత్త్వకాళ! చెంగమలేశా!

స్రగ్విణి

సమ్యగభ్యాసదాసక్తభక్తావళీ
కామ్యదానక్రియాకల్పభూమీరుహా!
సౌమ్యనానాబుధస్తవ్యదివ్యద్గుణా!
రమ్యనీలాలకా! రాజగోపాలకా! 109

క. గోభిలమౌనీంద్రనుత
ప్రాభవ! భవపంకజాతభవహృత్సద్మా!
సౌభద్రేయతనూభవ
శోభనకరపాదపద్మ! సుస్థిరపద్మా! 110

1. గ్గగనాంతసరోవరంబు. 2. గనుపట్టుచున్. 3. తగెలల్లాంఛన. 4. హరిచందంబంది సాంద్రద్యుతిన్.

గద్య. ఇది శ్రీమద్రాజగోపాలకరుణాకటాక్షవీక్షణానుక్షణప్రవర్ధమానసారసారస్వతధురీణయు, విచిత్రతరపత్రికాశతలిఖితవాచికార్థావగాహనప్రవీణయు, తత్ప్రతిపత్రికాశతస్వహస్తలేఖనప్రశస్తకీర్తియు, శృంగారరసతరంగితపదకవిత్వమహనీయమతిస్ఫూర్తియు, అతులితాష్టభాషాకవితాసర్వంకషమనీషానిశేషశారదయు, రాజనీతివిద్యావిశారదయు, విజయరాఘవమహీపాలనిత్యసంభావితయు, విద్వత్కవిస్తుతగుణసేవితయు, పసపులేటివెంకటాద్రి బహుజన్మతపఃఫలంబును, మంగమాంబాగర్భశుక్తిముక్తాఫలంబును, రంగద్గుణకదంబయు నగు రంగాజమ్మ వచనరచనాచమత్కృతిం జెన్నుమీరు మన్నారుదాసవిలాసం బను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

[1] శ్రీరాజగోపాలాయ నమః

---

1. క. శ్రీరాజగోపాలాయ నమః, శ్రీతాతగురవే నమః

శ్రీ రాజగోపాలాయ నమః

మన్నారుదాసవిలాసము

(పద్యకావ్యము)

తృతీయాశ్వాసము

శ్రీవిజయరాఘవాధిప
భావితనిజదివ్యలీల! భాసురశీలా!
పావనశుభగుణహారీ!
గోవర్ధనధారి! రాజగోపాలహరీ! 1

వ. అవధరింపుము. 2

సీ. చంద్రకాంతములందు సరసత నెరయించి
మొనయించి తొగల కామోదగరిమ
వేడ్కఁ జకోరాళి విందులఁ దగఁ బూన్చి
జలధుల కభివృద్ధిఁ జాలఁ గూర్చి
కందర్పునకు బాహుగర్వ మెక్కుడొనర్చి
బొండుమల్లియలతోఁ బొందుఁ గాంచి
కామినీకాముకస్తోమంబుఁ గదియించి
యిలకుఁ జల్వ నొసఁగి యింపు మీరఁ

తే. గీ. దారహీరపటీరకర్పూరరుచుల
మిగుల నీహారధారలు నిగుడఁజేసి
పుండరీకరుచిస్ఫూర్తి మెండుకొనుచుఁ
బండువెన్నెల జగముల నిండియుండె. 3

వ. అట్టి సమయంబున. 4

చెలులు కాంతిమతికి శైత్యోపచారములఁ జేయుట

క. వెన్నెల యిడు నలజడికిఁ
దిన్నఁగ నెదురించు చలువ తెమ్మెరవడికిఁ
గ్రొన్ననతేనెల జడికిఁ
గన్నియ మదిఁ గాఁక హెచ్చఁ గలఁగె న్మిగులన్. 5

మ. జవరా లున్న తెఱంగుఁ గాంచి సకియల్ శైత్యోపచారంబులన్
సవరింపన్వలె నంచు నెంచి యచటన్ నవ్యేందుకాంతస్థలిన్
జివురుంబా న్పమరించి పూలబటువుల్ చెన్నొందఁ గీలించి యా
నవలామిన్నను నిల్పి తాప ముపశాంతం బౌ తెఱం గేర్పడన్. 6

సీ. పడఁతి యొక్కతె మేనఁ బన్నీరుఁ జిలికించె
సుదతి యొక్కతె పూలసురఁటి విసరె
జలజాక్షి యొక్కతె చలువగంద మలందె
సకియ యొక్కతె కల్వసరులు జుట్టెఁ
జెలువ యొక్కతె నించెఁ జెందమ్మిపుప్పొడిఁ
గలికి యొక్కతె గుప్పెఁ గప్పురంబుఁ
బోలఁతి యొక్కతె గప్పె నలరుల దుప్పటి
వెలఁది యొక్కతె యిచ్చె విరులబంతి

తే. గీ. బాలికామణి యొకతె మృణాళలతలు
సారెసారెకు నెమ్మేనఁ దీరుపఱచె
మఱియు నింతులు గొంద ఱమ్మగువ కపుడు
సకలశైత్యోపచారముల్ సలిపి రెలమి. 7

శైత్యోపచారము నిష్ఫల మగుట – మన్మథబాణవిద్ధ యగు కాంతిమతియొక్క మాన్మథప్రలాపము

సీ. పదముల హత్తించు పల్లవప్రకరంబు
కుచయుగార్పితసుమగుచ్ఛములును
బాహాయుగంబునం బరపు మృణాళముల్
నెమ్మోముపై నుంచు నీరజంబు
కొప్పున సవరించు కురువేరుగుంపులు
కనుదోయి హావణించు కలువసరులు
సరవిమై నించిన సంపెంగరేకులు
పుక్కిట నెలకొల్పు పొన్నవిరులు

తే. గీ. ఉవిదయంగంబులకు నోడియున్న వగుట
నధికతాపభరంబున నపుడు మిగుల
వాఁడి యెంతయు మలినభావము వహించి
సేవ సేయుచు నున్నట్టి చెలువుఁ గాంచె. 8

వ. తదనంతరంబ. 9

క. ఎలమావితోఁట లాయము
గల తేజీ రౌతు వలుపుగల వింటను దే
నెల మత్తా గొను నారిని
నలరింపుచు నేసె వాఁడి యల రంపగముల్. 10

ఉ. వెన్నెలరాయఁడు న్మరుఁడు వేమరు నీగతిఁ గాఁక నించఁ దా
నెన్నఁగరాని మోహమున నెంతయుఁ గాంచుచుఁ బారవశ్యముఁ
గన్నులముందఱ న్విభుఁడు గ్రక్కున నిల్చినయట్లుఁ దోఁచఁగాఁ
గన్నె బహుప్రియోక్తులను గాంతలచెంతను బల్కె నీక్రియన్. 11

సీ. విజయరాఘవ! నిన్ను వేడ్కతో విని విని
మనసు నీపైఁ జిక్క మరులుకొంటిఁ
జంద్రబింబము బోలు చక్కని నీమోముఁ
గనుఁగొన్నయప్పుడే కాఁక హెచ్చెఁ
బంచదారను మించు బల్కులు బల్కరా
వీనులవిందుగా వెలయ నిపుడు
చక్కెరకెమ్మోవిఁ జవి చూడనియ్యరా.
మ్రొక్కెద నీకు నే మోహనాంగ!

తే. గీ. మరుఁడు నాపయి దండెత్తె మచ్చరించి
విరహ మగ్గల మాయెరా వేగ రార
కౌఁగిటను జేర్పరా చాల గారవించి
నన్ను రతి నేలుకోర మన్నారుదాస! 12

సీ. కులుకు గుబ్బలమీఁదఁ గుంకుమం బలఁదరా
వలచితి నే నీకు వన్నెకాఁడ!
చక్కెరమో వాని చనవుఁ బాలింపరా
దక్కితిరా యోరి! నిక్కముగను
జెక్కిలి గొనగోర జీరి నన్నేలరా
పక్కకు వచ్చెదఁ బ్రాణనాథ!
పుక్కిటివిడె మిచ్చి బుజ్జగింపుచు నన్ను
దయఁ జూడవేమిరా? దానశూర!

తే. గీ. నిన్ను నమ్మినదానరా మన్నెరాయ!
మేరమీరిన చలువతెమ్మెరల జడిసి
పండువెన్నెలకాఁకచే బడలినాను
విజయరాఘవ! నన్నేలు వేడ్కమీర. 13

సీ. పలుమారు నేఁ బిల్వఁ బల్కవ దేమిరా!
పంతంబు లేలరా? రంతుకాఁడ!
ముద్దు బెట్టఁగ రాఁగ మోమటు ద్రిప్పెదు
నేర మేమిర? యోరి! నీటుకాఁడ!
కౌఁగిలించెద నని కదియ నేఁ జేరినఁ
[1]జేయ మర్చెద వేమి చెలువరాయ!
కాముని కేళినిఁ గలయ నే వచ్చిన
రారాపు సేతురా రాజవర్య!

తే. గీ. ఇటుల నన్నేల? యోఁచెద వెమ్మెకాఁడ!
[2]చిలుక లివె చేరి కడు నల్క చిల్కఁ బల్కె
గండుఁగోయిలబారులు గదియ వచ్చె
విజయరాఘవ! నన్నేలు వింతరతుల. 14

సీ. చక్కఁదనము సూచి సొక్కితి నాసామి!
బటువుగుబ్బలుఁ గేలఁ బట్టవేర?
మక్కువ నీతేటమాట కే [3]వలచితి
ముద్దుపెట్ట వదేర? ముచ్చటలర
నీరాజసముఁ జూచి నీకు నే దక్కితిఁ
జెక్కు నొక్క వదేమి? చెలువుమీర
సొగసైన నీహొయల్ సూచి నేఁ గోరితిఁ
గౌఁగిలింప వదేమి? కాఁకదీర

తే. గీ. నింత నన్నేఁతురా! పంత మేల? నిన్ను
జాల [4]నమ్మినదానరా జాణరాయ!
పచ్చవిల్తుని కేళిని బాగుమీర
విజయరాఘవ! నన్నేలు వేడ్కమీర. 15

1. జెయ్యమర్చెదవేమి క. చెయ్యోమర్చెదవేమి 2. చిలుక లివి. 3. వెరచితి క. వలచితి
4. నమ్మినదాన క. నమ్మినధానరా.

ముక్తపదగ్రస్త సింహావలోకన కందపద్యము

క. ధీ రాజిలఁ జనవీరా
వీరాయితకేళి నిన్ను వెలకు గొనేరా
నేరాల కేమి రారా
రారాపులు మాని విజయరాఘవధీరా! 16

క. అని పలికి తెలిసి మఱియును
ఘనముగ నెమ్మనమునందుఁ గాఁకలు [1]హెచ్చన్
వనజేక్షణ భ్రమ నొందుచు
నెనయఁగ నిట్లనియె మగుడ నింతులు వినఁగన్. 17

సీ. శృంగారముల మించు చెలువైన కాంతు నే
నెన్నఁడు జూతునే! యింతులార!
తేనెలు [2]గ్రమ్మెడు తేఁటైన కెమ్మోవి
యాన నెప్పుడు గల్గు? నతివలార!
మెఱుఁగుటద్దమ్ముల మీరు చెక్కుల గోర
జీరుట యెన్నఁడో? చెలువలార!
సొగసైన తొడలపై సొంపుగాఁ గూర్చుండి
మాటాడు టెన్నఁడో? మగువలార!

తే. గీ. విరహ మగ్గల మాయెను వెలఁదులార!
తాళలే నింక మరుకాఁకఁ దరుణులార!
విజయరాఘవవిభుఁ దెచ్చి వేడ్కమీరఁ
బొందుగా నన్నుఁ గూర్పరే పొలఁతులార! 18

వ. అని బహువిధంబుల. 19

కాంతిమతిస్థితి నెఱింగిన సఖులలో నొకతె యగు విలాసవతి యను చెలి కారణం బడుగుట

క. కాంతిమతి యిట్లు కంతుని
సంతాపముచేతఁ బలుకు సమయమునఁ గడున్

1. హెచ్చన్. 2. క. గమ్మెడు.

వింతాయెను వింటిరె యని
చింతింపుచు నందు నొక్క చెలి నెన రమరన్. 20

సీ. ఇంతిరో! చూచితే యీకల్కి చూపులు
మగువ! వింటివె చెలిమనసుతగులు
యెలనాగ! వింటివే యీకన్నెకోరిక
నెలఁతరో! సుదతికి నిద్ర లేదు
మెలఁతరో! సకియకు మేను చిక్కెను జాల
వనిత! లేమకు నెందు వాంఛ సడలె
నలివేణిరో! లజ్జ యతివఁ బాయఁగఁద్రోచె
మదవతి! తరుణి మైమఱచి పలికెఁ

తే. గీ. [1]గొదవ లింకను రాకుండఁ గొమ్మలార!
కాంతిమతికి సంతసమును గలుఁగ జేయు
పడఁతు లెవ్వరో యిం దని పలుకువేళఁ
బలికెను విలాసవతి తోడిభామలకును. 21

క. చెలులార! యింత సేపును
దెలియఁగరాదయ్యె నింతి తెఱఁ గిప్పుడు వాఁ
బలికిన పలుకుల హృదయము
తెలిసెగదా! మనకుఁ దేటతెల్లమిఁ గాఁగన్. 22

వ. అని మఱియును. 23

సీ. తనకు నేవస్తువుల్ తలిదండ్రు లంపిన
మనకు దాఁచఁగ నిచ్చు మగువలార!
మనము బంతికి రాక మఱి యెంతప్రొద్దైన
నారగించఁగ నొల్ల దతివలార!
అలదఁ గుంకుమగంద మలఁదెడు వేళల
ముందుగా మన కిచ్చు ముదితలార!
ముడిఁబూలు కొప్పున ముడుచుచు మనకును
సగముఁ బంచి యొసంగు సకియలార!

తే. గీ. వింతవగలైన సొమ్ములు వెలల హెచ్చు
చీరలును నిండ్ల కంపించుఁ జెలియలార!

1. కొదవ లింకను రాకుండ.

మనకు నిటుల సేసిన మేలు మఱువ వశమె!
కొమ్మకోర్కెలు మనము చేకూర్పవలయు. 24

క. కన్నియ నిందఱ మడిగినఁ
దిన్నఁగ దన మనసుకోర్కెఁ దెలుపదు మనకుఁ
మున్నుగ నే నొక్కతెనే
యెన్నఁగ నీతలఁపుఁ దెలిసి యిదె వివరింతున్. 25

వ. మెఱుంగుబోణులార! మీర లందఱు మఱుఁగున నుండుం డని విలాసవతి
కాంతిమతిం జేరి సంతసంబున. 26

సీ. చెదరిన ముంగురుల్ చెలువంబు మీరఁగాఁ
గొనగోళ్ళ దువ్వుచుఁ గొప్పమర్చి
[1]చిటుల గందపుఁబూఁత బటువుగుబ్బల నర
జారు పయ్యదకొంగుఁ జక్కఁ జేర్చి
డెప్పరంబుగ నంటు పుష్పాదుల్ రాలంగ
మెఱసిన చెల్మి నెమ్మేను నిమిరి
చెక్కుటద్దంబులఁ జెమటఁ బయ్యద నొత్తి
యక్కునఁ జేర్చి నెయ్యంబుతోడ

ఆ. వె. సకులలోన నన్ను జాల [2]లాలింపుదు
ప్రాణపదము గాఁగ పద్మనయన!
చిన్ననాటనుండి చేసిన చెలిమిచే
మగువ! దాఁచ వెపుడు మనసుఁ దనకు. 27

క. ఎంతటి కార్యం బైనను
కాంతిమతీ! సంఘటింపఁగలదాన నీఁకన్
బంతముఁ బలికెద నీతోఁ
జింతింపక దెల్పు మిపుడు సిగ్గేమిటికే. 28

చ. అని చెలి బల్కఁ గాంతిమతి యందగరాని తలంపు దీస నే
మని వినిపింతు నీచెలికి నక్కట! తెల్పక యున్న నన్నికన్
మనసిజుఁ డెట్లు సేయునొకో! నమ్మిన నెచ్చెలి లేదు దీనిక
న్న ననుచు నెంచి నెమ్మనమునన్ నలుదిక్కులు చూచి [3]యెంతయున్ 29

1. చిటుల గందపుపూఁత, క. చిటుల గందపుబూఁత. 2. లాలింపుచు. 3. యంతయున్. క. యంతయున్.

కాంతిమతి సకలవృత్తాంతంబులను విలాసవతికిఁ దెలియఁజేసి విజయరాఘవుఁ గూర్పఁ గోరుట; విలాసవతి సమ్మతించుట, సూర్యోదయవర్ణన

క. అప్పుడు ఘన మగు సిగ్గున
ముప్పిరిగొను మోహాభరము మురిపెముఁ జెలఁగన్
రెప్ప యిడక చెలి మోమును
దప్పక కనుఁగొనుచు సరగఁ దా నిట్లనియెన్. 30

సీ. మన వీధిలో నిన్న మన్నారుదేవుఁడు
గరుడవాహన మెక్కి కదలి రాఁగ
మన మందఱము గూడి మణిసౌధమున నుండి
సేవించితిమి గదా! చెలువ మలర
నతఁడె యీతఁడో యన నందంబు గలవాఁడు
విజయరాఘవమహీవిభువరుండు
కులసతులును దాను గోపాలుఁ గొల్చుచు
రాఁ జూచితిమిగదా! రమణ నప్పు

తే. గీ. డేమి నారేయి నిద్రింప నింపుమీర
సరసిజానన! వేకువజామువేళ
ఘనుఁడు మన్నారుదాసుఁడు కలను వచ్చె
నతఁడు లాలించువిధము లేమందు నమ్మ! 31

సీ. తిలకంబుఁ దీరుగా దిద్దెద నని వచ్చి
చెక్కిలిఁ గొనగోర జీరె నమ్మ!
మోము మోమునఁ జేర్చి ముద్దువెట్టెద నని
చక్కెరకెమ్మోవి నొక్కె నమ్మ!
మేనఁ గుంకుమగంధ మే నలందెద నని
బటువుగుబ్బలుఁ గేలఁ బట్టె నమ్మ!
కౌఁగిట నను జేర్చి గారవించెద నని
యొనర నీవీబంధ మూడ్చె నమ్మ!

తే. గీ. విజయరాఘవుఁ డే నని వెలయఁ బలికి
విరులశయ్యనుఁ జేర్చుచు వేడ్కమీరఁ

గంతుకేళిని నను నేలునంతలోనె
మేను గరుపాఱ వేగమే మేలుకొంటి. 32

క. మేలుకొని మేను మిక్కిలి
బాళి న్నాతలఁపు వానిపై నెలకొల్పన్
జాలా హెచ్చెను మోహము
వాలాయం బతనిఁ గూర్పు వన్నెగ నింకన్. 33

సీ. హెచ్చుగ నామీఁద మచ్చికగల చెలుల్
నీకన్న నెవ్వరే నీరజాక్షి!
పరుల చిత్తంబులు బాగుగాఁ దెలియుచు
మాటాడ నేర్తువే మందగమన!
యెంత కార్యంబైనఁ జింత సేయక నీవె
సంఘటింతువు గదా! చంద్రవదన!
నెనరుతో నెప్పుడు నిను నమ్మువారల
పంత మీడేర్తువే పద్మగంధి!

తే. గీ. ఇట్టి చాతుర్యము నుతింప నెట్లు నేర్తు
నెమ్మి నీవంటి సఖి గల్గ నెలఁత! యిపుడె
యన్ని కోర్కెలు చేకూఁడె నని తలంతు
విజయరాఘవు నను గూర్పు వేడ్కమీర. 34

వ. అని మంతనంబునం దెలిపిన సంతసించి కాంతిమతికి విలాసవతి యిట్లనియె. 35

సీ. నలవసంతజయంతనలకూబరశ్రీలఁ
జెలువంబుచే గెల్చి చెలఁగినాఁడు
రాధేయశిబిసింధురాజకల్పకముల
దాన విద్యను మించి తనరినాఁడు
రామభార్గవసురరాజపార్థులలీల
విక్రమంబున హెచ్చి వెలసినాఁడు
భారతీపద్మసంభవశేషగురులను
బాండిత్యమున మీరి ప్రబలినాఁడు

తే. గీ. [1]దానము సతులచేతను ధరణి మఱియు
ఖ్యాతి కెక్కఁగ సేయించు ఘనుఁ డతండు

1. దానముల్ క. దానముల్

రాజగోపాలుచందాన రాజముఖుల
నయమునను నేలు దక్షిణనాయకుండు. 36

క. ఏమి తపం బొనరించితొ!
వామాక్షీ! విజయరాఘవవిభుఁడె కలలోఁ
బ్రేమను నిను లాలించె నిఁ
కేమందును నీదుభాగ్య మేరికిఁ గలదే! 37

క. చింతిలకుము కాంతిమతీ!
మంతనమున నేనుఁ దెల్పి మచ్చిక వనితా
కంతుని మన్నరుదాసునిఁ
గాంతా! నినుఁ గూర్చి చాల ఘనత వహింతున్. 38

వ. అని పలుకు సమయంబున. 39

క. ఆరమణి మది విచారము
జాఱెడుగతిఁ దమము లంత జాఱెఁ మఱి య
న్నారిముఖాబ్జమునం బలె
తూరుపుదిక్కునను దెలివి దోఁచె న్మిగులన్. 40

తే. గీ. అంబుజేక్షణ [1]సకుల ముఖాంబుజములు
చెలువ మలరఁగఁ గడు వికసించినట్లు
సరవిఁ గనుపట్టు నామోదగరిమతోడ
నపుడు వికసించె సరసుల నంబుజములు. 41

[2]క. జనలోచనోత్సవంబును
వనజకులోత్సవము నొక్కవరుసగఁ గలుగన్
దనకరములు నెరయింపుచు
దినకరుఁ డుదయించెఁ దూర్పుదిక్కున నంతన్. 42

కాంతిమతి యనుమతిఁ గైకొని విలాసవతి విజయరాఘవునొద్దకు బయలుదేరుట

వ. ఇవ్విధంబున సూర్యోదయం బైన నవ్విలాసవతి కాంతిమతిం జూచి సంత
సంబున నిట్లనియె. 43

1. సకుల. క. సఖుల. 2. ఈ కందపద్యమునకుఁ బూర్వము క. గ్రంథమున "అంత" అను వచనము గలదు.

క. మనమున నించుకయేనియు
సనుమానము వలదు దీని కంబుజనేత్రా!
వనజాతుని కృపచేతనె
యొనగూడు న్నీదుకోర్కి యూఱడు మింకన్. 44

క. మన్నరుదాసునిఁ బొడగని
విన్నప మొనరించి తలఁపు వేడుకమీరన్
గన్నెరో! వేగమె వచ్చెదఁ
జెన్నొందఁగ నుండు మిచటఁ జెలులు న్నీవున్. 45

సీ. అని యింతితోఁ బల్కి యనుమతిఁ గైకొని
యుచితశృంగారంబు నొనరఁ బూని
బంగారుచాయల రంగుమీరుచునుండు
గజనిమ్మపండ్లుఁ గై కానుకఁ గొనుచుఁ
జెంగమ్మ! నాకోర్కిఁ జేకూర్చి రక్షింపఁ
గులదైవముగ నిన్నె కొలుతు నెపుడు
నని తలంపుచు రాఁగ నవ్వేళఁ గనుపట్టె
శుభశకునంబులు జోక మఱియు

తే. గీ. వామభాగానఁ గనుపట్టె క్షేమకారి
క్షీరకుంభద్వయం బటు చేరు వయ్యెఁ
బెండ్లిపాటలు వాడుచుఁ బేరటాండ్రు
వచ్చి రెదురుగ ఫలములు వరుసఁ గొనుచు. 46

వ. తదనంతరంబున. 47

సీ. విజయరాఘవుఁ గూర్తు వేడ్కతో నే నని
పంతగించితిఁగదా! పడఁతితోడ
నెవ్వరితోఁ దెల్పు దిప్పు డీకార్యంబు?
నెవ్వార లాప్తులో? యెరుకసేయ
రాజదేవేంద్రుఁ డౌ రఘునాథతనయుని
సముఖంబు [1]దొరకించు సకియ గలదె!
పూనిన కార్యంబుఁ బొంకాన జతగూర్చి
తనకు సహాయమౌ తరుణు లెవ్వ

1. క. దొరగించు.

తే. గీ. రెవ్వరో? యాప్తబంధువు లెలమిఁ దనకు
నెమ్మి నాతోడు నిజము చెంగమ్మ యనుచు
మఱియు యోజనసేయుచు మనసులోన
నవ్విలాసిని యట వచ్చునవసరమున. 48

విలాసవతి విజయరాఘవుఁ జేరి కాంతిమతీసౌందర్యాతిశయమును, చాతుర్యమును వర్ణించి యామెను బెండ్లియాడ వేడుట; మన్నారుదాసుఁడు (విజయరాఘవుఁడు) సమ్మతించుట

వ. అవ్విజయరాఘవనృపతిలకుండును జలకంబులాడి చలువలు ధరియించి, బంగారుపనుల రంగారు పరంగిపీఁటపైఁ బ్రాఙ్ముఖుండై కూర్చుండి, యప్పు డప్పురోహితు లందిచ్చు శుద్ధోదకంబుల శుద్ధాచమనంబుఁ గావించి, సంత సంబునఁ గాంతలుం దాను నంతఃపురంబు వెడలి, కుందనంపుసవరణల నందం బగు నందలం బెక్కి యిరుగడల దొరలును, సామంతమహీకాంతు లును బలసి కొలువ, వామభాగంబునం గనుపించు క్షేమకారిదర్శనంబు గావించి మౌనముద్రఁ బూని హృదయారవిందంబునం బొందుగా నరుణార విందేందిరారాజగోపాలకుల పదాంభోజంబులుఁ దలంపుచు, తీవి మెఱయఁ గోవిలఁ జేరవచ్చి వేత్రహస్తు లందంద సందడిఁ దొలఁగింప నందలంబు నందంబుగా డిగి, యొక బోఁటి తేటపన్నీటఁ బదారవిందంబులుఁ గడుగ మఱియు నొక పడఁతి గడితంపుఁబావడం దడి యొత్త, చెలువుమీర నిలిచి కపిలధేనువులకు గ్రాసంబు సమర్పించి,[1]భృంగారసలిలక్షాళితంబు లగు తద్ధేనుశృంగతీర్థంబుఁ గరంబునను పవిత్రం బగు తదంగసలిలంబుఁ దద్వా లాగ్రంబునను, శిరంబునఁ బ్రోక్షించుకొని, యాయయ్యసన్నిధి నున్న శ్రీవైష్ణవశ్రేష్ఠులకు భక్తిమీర మ్రొక్కి, యచ్చట మెచ్చువచ్చు నవరత్న సింహాసనంబునఁ జెంగమలాంబిక చెంగటఁ జెలంగ నిరువంకలఁ బొంకంబుగా రుక్మిణీసత్యభామలు కొలువుసేయఁ గన్నులపండు వగుచుఁ దనసన్నిధి సేసి పెన్నిధివలె కొలువున్న మన్నారుల సేవించి, సాష్టాంగదండప్రణా మంబులుఁ గావించి, యాచెంగట రంగుమీర నొద్దిక గావించిన బంగారు గద్దియమీఁద శతక్రతు శ్రీనివాసతాతయాచార్యశేఖరు లగ్రభాగంబునఁ గూర్చుండ బద్ధాసనాసీనుండై యమ్మహామహు లుపదేశక్రమంబున శుద్ధాచమనం బొనర్చి, యందుఁ గొంద ఱాచార్యశిఖామణులు దివ్య ప్రబంధంబులును, గొందఱు భాగవతాదిబహుపురాణంబులు వినికిసేయుచు

1. భృంగామ. క. భృంగారు.

THE TANJORE MAHARAJAH SERFOGI'S SARASWATHI MAHAL LIBRARY * TANJORE *



మన్నారుగుడియందలి పవిత్ర తీర్థము, హరిద్రానది.

No. 5.

Page 63.



సపత్నీకుఁడై విజయరాఘవనాయకుఁడు శ్రీ రాజగోపాలునికి దండ
ప్రణామము చేయు భంగిమమున నున్న శిలావిగ్రహములు.

సుండ నాకర్ణింపుచు, ద్వాదశోర్ధ్వపుండ్రంబులు ధరియించి యయ్యాచార్య వర్యుండు ప్రశస్తం బగు తమ శ్రీహస్తంబునఁ బ్రసాదించు మన్నారుదాస నామముద్ర భద్రంబుగా వక్షస్థలంబున ధరియింపుచు, యత్నంబుమీరఁ గావించిన రత్నమయం బగు జపసరంబుఁ జేఁ బూని, యష్టాక్షరీమంత్ర జపంబు నల రాజగోపాలమంత్రజపంబు గావించి, నిత్యదానంబు లొనర్చి తిరుశఠగోపంబులకుఁ దిరువారాధనంబు సేసి, తదనంతరంబున ముదంబున మన్నారుసన్నిధి నిలిచి సంతసంబున నింతు లొసంగు చెంగల్వసరంబులను [1]సేమంతియలను, నింపులు నింపు చంపకకుసుమంబులను జాజుల, గేదంగులఁ [2]గెందమ్ములను, జెలువుమీరు శ్రీతులసీదళంబులను, సహస్రనామంబుల నర్చనంబు గావించి, ధూపదీపనైవేద్యతాంబూలసమర్పణంబు సేయించి, యారాజవదనలుం దాను నీరాజనంబు లొసంగి, ధ్వజవ్యజనాతపత్ర చామరదర్పణధారణప్రముఖం బులగు సకలోపచారంబులు గావించి, వచన కుసుమార్చనలుగాఁ దాము విన్నవించిన విన్నపంబులు వినిపింపుచు సన్ను తించి, సన్నిధివా రొసంగు తీర్థప్రసాదంబులఁ గైకొని, యయ్యింతులుం దాను [3]నారాజగోపాలున కభిముఖుండై వచ్చి, యచ్చట మెచ్చుగా యత్నంబునం బఱచిన రత్నకంబళంబులయందు నొద్దిక యగు రతనంపు గద్దియమీఁద నిండువేడుకతోడం గూర్చుండి చెలువుమీరఁ గొలువు[4]సింగా రంబై, యయ్యాచార్యవర్యు లగ్రభాగంబున కలంకారంబుగా వేంచేసి యుండ, శ్రీవైష్ణవశ్రేణులు నలువంకలను బలసి కూర్చుండి యాశీర్వా దంబులు సేయుచు నుండ, శ్రీమద్రామాయణశ్రవణంబు గావించి, విద్వత్కవిబృందంబు లందంద నింపొందఁ బ్రసంగంబులు సేయ వినుచు, శ్రీరాజగోపాలశౌరి కారగింపుఁ గావించి తెచ్చియిచ్చు తాంబూలంబుఁ గావింపుచు, నిండు వేడుకతోడఁ బేరోలగంబుండి, యంతట సమ్మదంబున నమ్ముగువలుం దానును మన్నారుల మగుడ సేవించి ముదంబునం గదలివచ్చె; నాసమయంబున నవ్విలాసవతియును నతిమోదంబున. 49

క. సంగీతము వినిపించఁగ
నంగన లిరుగడల నిల్చి హారు వలరంగా
బంగరుపల్లకియందును
రంగలరుచు వచ్చు విజయరాఘవుఁ జూచెన్. 50

వ. చూచి యయ్యవసరంబున. 51

1. శామంతెలను, క. శామంతెలను. 2. కెవమ్ములను. 3. నాగోపాలున, క. నారాజగోపాలున. 4. శింగారంబై, క. శింగారంబై.

సీ. ఇది వేళ తన కని యిచ్చ నుప్పొంగుచుఁ
జేరంగఁ జనుఁదెంచి చెన్నుమీర
నంజలిసేయుచు నల కాంతిమతిగుబ్బ
పాలిండ్లకును నిది ప్రతి యటన్న
కైవడిఁ జేనున్న గజనిమ్మపండ్లను
గాన్కగా నొసఁగు నాకలికిఁ జూచి
యంగనామణి వచ్చు నింగితం బెఱుఁగుచుఁ
బిలుపింతు నిదె యని ప్రేమఁ బల్కి

తే. గీ. యపుడు నగరు బ్రవేశించి యతిశయించు
రాజసంబున నంతఃపురంబుఁ జేరి
యారగించినపిదప నయ్యతివఁ దలచి
మంతనంబున నుండి సమ్మదము మెఱయ. 52

క. సరసకు నెగ్గడికత్తెను
మెఱవడితోఁ బిల్చి యపుడు మిక్కలి తమి నా
తరుణిం దోడుక రమ్మన
సరగున నది తోఁడితెచ్చె సముఖంబునకున్. 53

వ. అంత. 54

క. రంజిల్లి మ్రొక్కి నిల్చిన
కంజానన! వచ్చినట్టికార్యం బేమి?
మంజులవాణి! యన నా
[1]తంజపురాధిపున కింతి తా నిట్లనియెన్. 55

సీ. శ్రీరాజగోపాలశౌరి చెంగమ్మయు
గరుడవాహన మెక్కి కదలిరాఁగ
రాజచంద్రునిపుత్రి రాజబింబానన
యల కాంతిమతి జూచి యపుడు మిమ్ము
నారాత్రిఁ గలలోన నక్కఱ మీరంగఁ
గలసినయ ట్లుండఁ గలఁగి మిగుల
విరహంబుచే సొక్కి మరునికాఁకకు స్రుక్కి
మనసు నీపై నుంచి మమత పెచ్చఁ

---

1. తంజాపురా. క. తంజపురా.

తే. గీ. ప్రాణపద మైన నను(బిల్చి పద్మగంధి
స్వామికిని(దెల్పు మనుచును ప్రేమ(బనిచెఁ
గాంతిమతి చెలువంబు నే ఘనతమీర
విజయరాఘవ! తెల్పెద వేడ్క విసుము. 56

సీ. అతివపాదంబుల యందంబునకు నోడి
నీళ్ళలోపల డాఁగె నీరజములు
వనితయూరువులకు నెనగామి నన(టులు
పలుమారు సిగ్గుచేఁ దలలు వంచెఁ
జానజంఘలతోడ సరిబోరఁగాలేమి
దొన లెల్ల సాదులవెనుక నొదిగె
భామపిఱుందులఁ బ్రతిరాక చక్రముల్
దేశంబులం దెల్లఁ దిరుగసాగె

తే. గీ. జలజలోచననాభికి నళికి మిగులఁ
దెలియ నదులందు నావర్తములు గరంగె
సుదతిమధ్యంబునకు మొనచూప వెఱచి
కోరి సింహంబు పర్వతగుహలఁ జేరె. 57

సీ. గజయానపాలిండ్లు గజనిమ్మపండ్లగు
విమలాంగికరములు విరిసరములు
కలకంఠిగళము చొక్కపు శంఖకుల మగు
వనితకర్ణములు శ్రీవర్ణము లగు
నంగనకెమ్మోవి యమృతంబులకు దీవి
తరుణిపల్కుదురు కుందముల నెదురు
మదిరాక్షిముక్కు సంపంగిమొగ్గకు నిక్కు
భామనేత్రము లబ్జపత్రము లగు

తే. గీ. వెలఁదికనుబొమ లంగజు విండ్లకొమలు
కామినీమణివదనంబు కాంతిసదన
మించుఁబోణికి ముంగురుల్ మించుటిరులు
మగువచెలువంబు నంతయు బొగడఁ దరమె! 58

సీ. అనుపమగతి మించు తనుకాంతిచే నల
హేమసౌందర్యంబు నెసఁగ మించు
జోకైన తొడలమేల్ చాకచక్యంబుచే
రంభావికాసంబు రహి జయించు
నిడువాలు కనుఁగవఁ బొడమెడు [1]సిగ్గుచే
హరిణీవిలాసంబు నతిశయించు
నుతియింపఁ దగిన నెన్నుదుటి యొప్పిదమున
శశిరేఖలీలల సరవి మీరు

తే. గీ. [2]నెనరు నాస దిలోత్తమవినుతి నలరుఁ
గైశికమున సుకేశివిఖ్యాతిఁ దనరు
నరయ నచ్చెరపూఁబోణులందు నైనఁ
గాంతిమతిసాటి బోల్ప నేయింతి గలదు? 59

సీ. అలరఁ బ్రత్యక్షుపాంచాలాదిశయ్యల
సకలప్రబంధముల్ చదువ నేర్చు
జంత్రగాత్రంబులు జతగూడ శ్రుతులకు
నింపుగా వీణె వాయింప నేర్చుఁ
బదపద్యగద్యముల్ బహువిధోల్లేఖల
హరువుగా రచనసేయంగ నేర్చుఁ
గడు వింతలుగ నాటకంబులు హావణించి
మించి కేశిక వినుపించ నేర్చు

తే. గీ. వ్రాలు ముక్తాఫలము లన వ్రాయనేర్చుఁ
దనరఁ జిత్తరువులు వ్రాయఁ దానె నేర్చు
విజయరాఘవ! మాటలు వేయు నేల?
చెలఁగి నిన్ను మెప్పించ మాచెలియ నేర్చు. 60

సీ. పదములు సరిలేని పద్మరేఖలఁ బొల్చు
హంసనంగతు లందె యలరియుండు
నందంబుఁ బెందొడ లనఁటులై యుండును
గరికర(శ్రీ) లందె కలిగియుండు

---

1. క. నిగ్గుచే. 2. నొనరు, క. నెనరు.

నూఁగారు ధూమలతాగౌరవముఁ దాల్చు
　　నసివిలాసం బందె యమరియుండు
నెమ్మోము హరిణాంకనిభమై చెలంగును
　　నీరజద్యుతి యందె నిండియుండు

తే. గీ. లలన మదనుని యింద్రజాలంపువిద్య
కాకయుండిన నిటువలె లోకమునకు
నచ్చెరువుఁ బూన్పఁజాలునే మెచ్చు లొదవ
నింతు లెవ్వరు సాటి మాకాంతిమతికి? 61

క. కులమున గుణమున రూపున
నిల నలకాంతిమతివంటి యింతులు గల్గరే!
చెలువకు నీవే తగుదువు
తలఁపఁగ నాయింతి నీకె తగును నరేంద్రా! 62

చ. ఎలమిని నీవు కాంతిమతి నిప్పుడు మెచ్చుగఁ బెండ్లియాడినన్
నెలయును రోహిణీసతియు నీరజనాభుఁడు సింధుకన్యయున్
వలపులవింటిజోదు రతి వన్నెగఁ గూడినలీల నుందు రా
వల నగునట్టి కుందనము వాసనఁ జెందినరీతి నెంచఁగన్. 63

క. అని యవ్విలాసవతి బ
ల్కిన వీనుల విందుగా సఖీమణిగుణముల్
విని మనమున నుప్పొంగుచు
నెనయఁగ మన్నారుదాసుఁ డిట్లని పలికెన్. 64

సీ. రాజీవలోచన! రాజగోపాలు నే
　　సేవింపుచును వచ్చి చెలువుమీర
మేలైన బంగారుమేడపైఁ దొలుకరి
　　మెఱుఁగుకైవడి నుండు మెలఁత నపుడు
కన్నులపండువుగా విలోకింపుచు
　　నీకాంతి గలదె! యేయింతి కైన
నేరాజకన్యయో! యీరాజముఖి యంచుఁ
　　[1]జోద్య మందితి మది సొక్కి మిగుల

1. సొద్య మందితి. క. సోద్య మందితి.

తే. గీ. [1]నవుర యాచంద మాయంద మాయొయార
మట్టి యాకుల్కు లాజెళుక్క లట్టి తళుక్క
లహాహా! యానీటు లాతేట లట్టి నడలు
గలదె! భూలోకమందు నేకాంతలకును. 65

చ. చెలువుగ ఫాల్గుణోత్సవము శ్రీకరలీలల శేఖరింపుచున్
వలనుగఁ బిన్నపెద్దలను వాకిట నుండెడియట్టి మంత్రులన్
నెలకొను వేడ్కతోఁ బనిచి నీరజలోచనఁ బెండ్లియాడఁగాఁ
దలఁచితి నంతలోపలనె తామరసాక్షిరో! వచ్చితేకదా! 66

క. మనమునఁ దలచిన కోరిక
వనితా! నెఱవేఱె నీవు వచ్చినకతనన్
విను రేపె పెండ్లి యనుచును
వినుపింపుము కాంతిమతికి వేడుకమీరన్. 67

విలాసవతి కాంతిమతివద్దికి మరలి సకలవృత్తాంతంబుల నెరుకపరచుట

మ. అని లాలింపుచు నవ్విలాసవతి నత్యానంద మొందింపుచున్
ఘనమౌ సొమ్ములు కాంచనాంబరములున్ గర్పూరతాంబూలమున్
వినుతుల్ సేయుచు నియ్యఁగా మనమునన్ వేమారు నుప్పొంగి తా
ననియె న్మన్నరుదాసుఁ జూచి నగుచున్ హర్షంబు రెట్టింపఁగాన్. 68

క. స్వామీ! నీతోఁ దెల్పిన
యీమాటలు రాజచంద్రుఁ డెఱుఁగకయుండన్
నీమంత్రుల నటఁ బంపుము
తామసమున కింక చెలియ తాళదుసుమ్మీ! 69

వ. అని పలికిన యనంతరంబ. 70

సీ. విజయరాఘవమహీవిభునితో మాటాడి
మగుడివచ్చుచు నల మందయాన
తలఁపు ఫలించెగా తనకు నేఁ డని యెంచి
యెంతయు మదిలోన సంతసించి

---

1. క. నౌర.

రఘునాథతనయుఁడు రమ్మని తనుఁ బిల్చి
చాల లాలించెగా చల్లఁగాను
మండలాధిపులతో మాటలాడని మేటి
ననుఁ బిల్చి మాటాడె నమ్మ మనుచు

తే. గీ. నెంత భాగ్యంబు సేసితి నెలమి నేను
కలిగె నింతటిదొరసముఖంబు తనకుఁ
బంత మీడేర్పఁ గంటిని పణఁతి కిపుడె
యనుచుఁ బల్కుచు నట వచ్చు నవసరమున. 71

క. కాంతిమతియు నవ్వనమున
మంతనమున నుండి చాల మరుకాఁకలచే
నింతింతనరాని తమిఁ
జింతింపఁగఁ దొణఁగె దనదుచిత్తములోనన్. 72

సీ. పంతముల్ వల్కి నాపతినిఁ గూర్చెద నని
జలజాక్షి చనియెగా సముఖమునకు
[1]మన్నారుదాసుతో మాటలాడఁగ వేళ
కలుగునో కలుగదో! కమలముఖికి
రాజసంబున నల రాజాధిరాజు దాఁ
బలుకునో బలుకఁడో! భావ మలర
మచ్చరంబున వద్దిమగువ లీకార్యంబుఁ
జెలువుండు వినకుండ సేతు రొక్కొ!

తే. గీ. ఏల చెలి తామసించెనో? యింత సేపు
మించుఁబోణి తడవు [2]తామసించె నపుడె
పూనినటువంటి కార్యంబుఁ బొంకముగను
నిర్వహించుట తోఁచెను నెమ్మనమున. 73

తే. గీ. అనుచు నాలోచనలు సేయునట్టి వేళ
వామనేత్రాంసకుచములు వరుస నదరెఁ
గలకలంబుగ దక్షిణగౌళి వలికె
వేగఁ బెండ్లి కుపశ్రుతి వినఁగ నయ్యె. 74

---

1. మన్నరు. క. మన్నారు. 2. తామసించినపుడే?

క. అంతట విలాసవతియును
సంతసమునఁ జేరరాఁగ సఖిముఖకాంతిన్
[1]వింతగు వేడుకఁ గనుఁగొని
కాంతిమతియు నెదురుకొనుచుఁ గౌఁగిటఁ జేర్చెన్. 75

వ. ఇవ్విధమున నెదురుకొని కాంతిమతి యింతిని తోడితెచ్చి నెయ్యంబునఁ గూర్చుండ నియమించి, యాయిందువదనం జూచి యిట్లనియె. 76

క. మన్నారుదాసుని సముఖముఁ
గన్నియరో! చేరినట్టి కార్యంబేమి?
యెన్నఁగ పండో కాయో!
మన్ననతోఁ దెల్పవమ్మ! మది కింపలరన్. 77

వ. అనినఁ గాంతిమతికి విలాసవతి యిట్లనియె. 78

సీ. పండెను నీకోర్కె ఫలియించె నీనోము
కంజాక్షి! వినవమ్మ కార్య మిప్పు
డతివ! కళావతీసుతుని చెంగటి కేఁగి
వెలయంగ నీకోర్కె విన్నవింప
సంతసంబున విని చాల నన్ లాలించి
సుదతిచెల్వం బేముఁ జూచియుందు
మీఫాల్గుణోత్సవం బిది శేఖరింపుచు
నాతిఁ బెండ్లాడెద నమ్ము మనుచు

తే. గీ. నభయహస్తం బొసంగె నీ కబ్జనయన!
వెలల హెచ్చగు సొమ్ములు వేడ్క నొసఁగె
రేపె పెండ్లియు నని పల్కె నేపుమీర
సమ్మదంబున నుండుము సకియ! నీవు. 79

విలాసవతి చేసిన యుపకారమునకుఁ గాంతిమతి యామెను మెచ్చుకొనుట

వ. అని పలికిన విలాసవతిం జూచి కాంతిమతి యిట్లనియె. 80

1. వింతగ.

సీ. చెలియ! [1]నీవను తేప గలిగియుండంగ నే
నీవిరహాంబుధిఁ నీఁదగంటి
వనిత! నీవనెడు నంజనము గల్గఁగఁ బ్రియుం
డనెడు నిక్షేపంబు నందగంటి
నళివ! నీవను కల్పలత గల్గ నామనో
రథఫలం బబ్బెను రమణమీర
కలికి! నీవను కామగవి గల్గియుండ నా
[2]పాలయ్యె నానందలీల లెల్లఁ

తే. గీ. గాంత! నీవు సేసిన యుపకారమునకు
నేనుఁ బ్రత్యుపకారంబు నెట్లొనర్తుఁ?
జెలఁగి నావద్ద నుండెడు చెలులలోన
నువిద! నీవంటి ప్రాణబంధువులు గలరె! 81

వ. అని మఱియును. 82

క. వేమారును బ్రియుమాటలె
భామామణి! మగుడ మగుడఁ బలుకు మటంచున్
దామరసేక్షణ నడుగుచు
సామజవరయాన యుండె సంతస మమరన్. 83

క. శ్రీచెంగమలావల్లభ!
వాచంయమవినుతనామ! వరగుణధామా!
ఆచక్రనాళశైలధ
రాచక్రావనద! విజయరాఘవవరదా! 84

క. సురసన్నుతనిజచరణాం
బురుహస్మరణప్రవీణభూరిగుణసుధీ
నిరవధికసుఖవిధాయక
గురుకరుణాలహరి! రాజగోపాలహరీ! 85

పృథ్వి

చతుర్ముఖసమర్చితా! సకలసంయమీంద్రస్తుతా!
నితాంతకరుణోన్నతీ! మఘవనీలనీలద్యుతీ!

1. నీపను తేప. 2. ★ ★ ★ ★

రతిప్రియశతాకృతీ! విజయరాఘవక్ష్మాపతీ!
ప్రతీపనృపశిక్షకా! సుజనభాగ్యసంరక్షకా! 86

గద్య. ఇది శ్రీమద్రాజగోపాలకరుణాకటాక్షవీక్షణానుక్షణప్రవర్ధమానసారసారస్వతధురీణయు, విచిత్రతరపత్త్రికాశతలిఖితవాచికార్థావగాహనప్రవీణయు, తత్ప్రతిపత్త్రికాశతస్వహస్తలేఖనప్రశస్తకీర్తియు, శృంగారరసతరంగితపదకవిత్వమహనీయమతిస్ఫూర్తియు, అతులితాష్టభాషాకవితాసర్వంకషమనీషావిశేషశారదయు, రాజనీతివిద్యావిశారదయు, విజయరాఘవమహీపాలనిత్యసంభావితయు, విద్వత్కవిస్తుతగుణసేవితయు, పసపులేటివెంకటాద్రిబహుజన్మతపఃఫలంబును, మంగమాంబాగర్భశుక్తిముక్తాఫలంబును, రంగద్గుణకదంబయు, నగు రంగాజమ్మ వచనరచనాచమత్కృతిం జెన్ను మీరు మన్నారుదాసవిలాసం బను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

శుభమస్తు.

శ్రీరాజగోపాలాయ నమః.

శ్రీ రాజగోపాలాయ నమః

మన్నారుదాసవిలాసము

(పద్యకావ్యము)

చతుర్థాశ్వాసము

శ్రీమత్కళావతీసుత
కామితఫలదానదక్షా! కౌస్తుభవక్షా!
హేమాబ్జనాయికాకుచ
సీమాకృతనఖవిలాస! చిత్రన్యాసా! 1

వ. అవధరింపుము, తదనంతరంబ. 2

మన్నారుదాసుఁడు మాన్మథశరాహతుఁడై ప్రలాపించుట

చ. ఎనయఁగ నవ్విలాసవతి యింపుగఁ బల్కినయట్టి పల్కులన్
మనసున మాటిమాటికిని మానినిచెల్వమె ప్రేమ నెన్నుచున్
గనకనిభాంగి కాంతిమతి కన్నులఁగట్టినయట్టు లుండఁగా
మనసిజబాణవర్షముల మన్నరుదాసుఁ డధీరచిత్తుఁడై. 3

సీ. మగువపైఁ గలిగిన మక్కువ నొకయింత
సేపు నివ్వెఱఁగును జెందుచుండుఁ
దరుణి బల్కినయట్టి తద్విలాసము లెల్ల
నెంతయు మదిలోన నెన్నుచుండు
యువతియందమునకు నుప్పొంగు వేడుక
నొకయింతవడిఁ దల యూఁపుచుండు
నీరజేక్షణమీఁది కోరిక హెచ్చఁగా
నొరగుపై నొరగి నిట్టూర్పువుచ్చు

తే. గీ. వెలఁదిపల్కులు పలుమారు వినక యహహ
కాంత నంచితి నే లంచుఁ గలఁకఁ గాంచు

నెవ్వరికి దెల్పి యీ కార్య మిప్పు డేను
సంఘటింపఁగఁ జేయుదు సరవి నను. 4

వ. మఱియును. 5

సీ. మొనబంట మడుపులు మోహంబుతో నొక్కి
సగముఁ బ్రేమ నొసంగుఁ జాన యెపుడొ!
మోవు మోముసఁ జేర్చి ముద్దుబెట్టుచుఁ దేట
మోవితేనె నొసంగు ముదత యెపుడొ!
ఓరి! రారా యని యొయ్యారి నుదుటను
దిలకంబుఁ దీరుగా దిద్దు నెపుడొ!
అరజాఱు పయ్యదయందంబుతోఁ గొమ్మ
కులుకుగుబ్బల ఱొమ్ము గుమ్ము నెపుడొ!

తే. గీ. వింతవింతగు రతులను వేడ్కఁ గూడి
గళరవంబుల నొక్కించి కళల నంటి
భళిర! నాసామి! యనుచును బలుకరించి
మెచ్చ నెన్నఁడు దీర్చునో మోహనాంగి! 6

సీ. బంగారుకుండల బాగుమీరినయట్టి
పడఁతిగుబ్బలుఁ గేలఁ బట్టవలదె
పగడంపుతేటల సొగసు మీరిన యింతి
చక్కెరకెమ్మోవి నొక్కవలదె
పువ్వుదీఁగెను బోలు పొలఁతుక నెమ్మేను
జెలువుగాఁ గౌఁగిటఁ జేర్పవలదె
[1]అద్దంబులను మించు నలివేణినిద్దంపు
చెక్కిళ్ళుఁ గొనగోర జీరవలదె

తే. గీ. చేరఁదీయుచు లాలించి సారెసారె
చిగురుఁబానుపుమీఁదఁ జాసీతిగతుల
నలరువిలుకానికేళినిఁ జెలఁగి కూడి
మెలఁతతోఁ బ్రేమ నేవేళ మెలఁగవలదె! 7

వ. అని యిట్లు మనంబున ఘనంబగు విరహాభారంబున మీరియున్న సమయంబున. 8

1. అందంబులను. క. అందంబులను.

సీ. మన్ననారులకు నాత్మజుల మిర్వుర మని
 చెలువంబుచేతను గెలిచె ననియు
జ్ఞాతిత్వవైరముల్ ఖ్యాతిచే మదిఁ బూని
 విజయరాఘవమహీవిభుని గెల్వ
నిది వేళ తన కని యిచ్చ నుప్పొంగుచు
 [1]రసదాడి సింగాణిరౌతు వేగ
చిలుకతేజీ నెక్కి చికిలిచేసినయట్టి
 కలువసేజాఁ బూని ఘనతమీర

తే. గీ. నంచబలగము వెనువెంట నంటిరాఁగ
 గండుగోయిల లిరువంకఁ గదిసి కొలువ
 నళులబారులు ముందఱ నమరి నడువ
 మలయపవనుండు దళకర్తమూడ్కిఁ జెలఁగ. 9

క. దుముకింపుచుఁ దనతేజీ
ఘుముదారుగ వచ్చి మిగుల దురుసగు వింటన్
భ్రమరముల నారిఁ గూర్చుచుఁ
గొమరుగ విరిగోల లేసి కోయని యార్చెన్. 10

క. ఈవిధమున మరుఁడు ధనుః
ప్రావీణ్యముఁ జూప విజయరాఘవవిభుఁడున్
ఠీవినిఁ దనముందఱఁ జెలి
భావము గనుపట్టినట్లుఁ బఱఁగన్ గలఁకన్. 11

సీ. తరుణిరో! నీవు నాదగ్గఱ రమ్మని
 కౌఁగిలింపఁగఁ జేరుఁ గాక హెచ్చఁ
జక్కెరబొమ్మరో! మొక్కెను నికని
 ముద్దుబెట్టఁగ నెంచు ముచ్చ టలరఁ
జానరో! పయ్యదఁ జక్కఁ జేర్చెద నని
 బటువుగుబ్బలఁ గేలఁ బట్టఁ దివురు
వెలఁదిరో! పుక్కిటివిడె మిమ్ము తనకని
 వేగఁ జెక్కిలి నొక్క వేడ్కఁ దలఁచుఁ

1. సరదాడి, క. రసదాడి.

తే. గీ. గొమ్మ! నామీఁద నీ కింత కోప మేలె?
నిన్ను నమ్మినవాఁడనే నీరజాక్షి!
అనుచుఁ బ్రియములు బలుకుచు నాదరమున
నువిదపదములు గన్నుల నొత్తఁ జూచు. 12

సీ. దొండపండును జూచి తొయ్యలిమో వంచు
నీటుగా మొనబంట నాఁటఁ దలఁచుఁ
బూలబంతులఁ జూచి పొలఁతిపాలిం డ్లని
యుక్కుగోరను సారె నొక్క నెంచుఁ
జిగురాకుఁ గనుఁగొని చెలియకెంగే లని
యెలమిగాఁ గన్నుల నొత్తఁ జూచు
నెలమావితీవియ నింపుతోఁ గనుఁగొని
లేమ యే నని కౌఁగిలించఁ గాంచుఁ

తే. గీ. గులుకు మీరిన రాచిల్కపలుకు వినుచు
నింతి పల్కె నటంచు దా నెలమి వినును
గలికిపైఁ జాల మోహ మగ్గలము గాఁగ
మరునిమాయలఁ దగిలి య మ్మనుజవిభుఁడు. 13

వ. ఇవ్విధంబున నివ్వటిల్లు ప్రేమాతిశయంబున వర్తింపుచు మఱియు
నిట్లనియె. 14

సీ. వెలహెచ్చు హారముల్ వెలఁది! నీ కిచ్చెదఁ
గౌఁగిలింపవె మదిఁ గాకదీరఁ
గపురంపు వీడెంబుఁ గల్కి నే నొసఁగెదఁ
జక్కెరకెమ్మోవి నొక్కనీవె
యెలనాగ! కస్తూరితిలకంబు దిద్దెదఁ
జెక్కిలిఁ గొనగోర జీరనీవె
రతుల హెచ్చిన పచ్చరాలతురా లిత్తు
రతులఁ దేలించవే రాజవదన!

తే. గీ. యెంత దయలేనిదానవే [1]యించుఁబోఁణి!
పలుక వేఁటికి నాతోను పద్మగంధి!
చలము సేసెద వేఁటికే జలదవేణి!
మనవిఁ జేకొని లాలించు మంజువాణి! 15

1. క. యిగురుఁబోఁణి:

సీ. ముదితరో! నీముద్దుమోముఁ జూచినను మ
హాపద్మనిధిఁ జూచినట్లు తనకుఁ
గలకంఠకంఠి! నీకంఠంబుఁ జేనంట
నల శంఖనిధి తన కంటినట్లు
శీతాంశుముఖి! నీదుచెట్టబట్టిన తన
కల పద్మనిధి చేతి కబ్బినట్లు
మగువ! నీచనుఁదోయి మకరముల్ చిత్రింప
నదె మాకు మకరని ధైనయట్లు

తే. గీ. కలికి! నీయుపరిపదముల్ కచ్ఛపనిధి
నెలఁత! నీనెఱిగురు లెంచ నీలనిధియుఁ
గొమ్మ! నిను గూడుచే యాముకుందదయను
గుందని వరంబు లెల్లఁ జేకూడినట్లు. 16

సీ. పలుమారు బిలిచినఁ బలుకకయున్నావు
పంత మీవేళనా ? పద్మగంధి !
యెంత నే వేఁడిన నెలమితోఁ జూడవు
సరస మీవేళనా ? సన్నుతాంగి !
చేరి నే మ్రొక్కినఁ జేరఁదీయ వదేమి?
నవ్వు లీవేళనా? పువ్వుఁబోణి !
కదియ నే వచ్చినఁ గౌఁగిలింప వదేమి?
అలుక లీవేళనా ? జలదవేణి !

తే. గీ. తరుణి! నీదాసుఁ డనుచును దయను నన్ను
సేవ సేయించుకోరాద చెలియ! నీవు
మరుఁడు దండెత్తె నామీఁద మగువ! నీదు
చరణపద్మంబులకు నిదె శరణు శరణు. 17

నాగ బంధము



చ. జలజముఖీ! వయోలలితశాతనఖ స్తనభార భాసురా!
యలరులబంతి! బాల! ఘనయానజయ స్తవ! యిందురేఖని
ర్మలతర కాంతిశీల! విను మాను మసన్మతిఁ గాముఁ డేయఁగా
వలవదు మాన మేల? దయ బాయక సుస్థితి నేలవే సఖీ! 18

వ. అని విజయరాఘవమహీకాంతుండు కాంతిమతిమీఁది మోహపారవశ్యం
బునఁ బలుకు సమయంబున. 19

మన్నారుదాసునికాంత లతనివైఖరి నెఱింగి కలవరపడుట

క. మన్నరుదాసుని పలుకులుఁ
గన్నియ లందఱును వినుచుఁ గలకల నగుచున్
సన్నల సైగల నప్పుడు
[1]వన్నెగ నిట్లనిరి చతురవైఖరి మీరన్. 20

సీ. ఎలనాగ! చూచితే యీవిభు మోహంబు
వెలఁది! చూచితినమ్మ వింతగాను
నళినాక్షి! వింటివా నాథుని పలుకులు
నతివ! వింటిఁగదమ్మ యందముగనె
ఆటపాటలచేత నందచందంబుల
మనకన్న నెక్కుడా మగువ! వినవె
యింతులపొందు దా నెరుఁగని యందానఁ
జిత్త మీయింతిపైఁ జేర్చె నమ్మ!

తే. గీ. వలచువారలు లేరొ యీవసుధలోన
యింత తమి గల్గ వింటిమే యిందువదన!
యనుచుఁ దమలోన గుసగుసలాడుకొనుచు
విజయరాఘవుఁ గనుఁగొని వేడ్క ననిరి. 21

సీ. ముదమున నే వచ్చి ముద్దుబెట్టు మనంగ
ముద్దువెట్ట వదేర మోహనాంగ!
సంతసంబున వచ్చి సరసంబు లాడిన
సరస మేలాడవు జాణరాయ!
మచ్చికతో వచ్చి మడుపు కొర్కిచ్చిన
మడు పందుకోవేమి మన్నెరాయ!
నెనరుతో నే వచ్చి నిను గౌఁగిలించినఁ
గౌఁగిలింప వదేమి కంతురూప!

తే. గీ. యెవ్వతె దలంచినా విప్పు డెమ్మెకాఁడ!
యానతియ్యర నాసామి! యందముగనె
యనుచుఁ దను జేరి పలుకంగ నబ్జముఖులు
కాంతిమతిమీఁద నెలకొన్న కాంత నుండ్లె. 22

---

1. వెన్నగ. క. వన్నెగ.

వ. ఆసమయంబున. 23

మన్నారుదాసునికాంతలమూలముగ విషయము నెఱింగిన శ్రీనివాస తాతయాచార్యులు పూర్వజన్మవృత్తాంతంబుల జెప్పి విజయరాఘవుని సమాశ్వాసపరచుట

ఉత్సాహ

పూని మన్ననారుదాసుఁ బ్రోవ వీట నున్నయా
శ్రీనివాసుఁ డీతఁ డంచుఁ జెల్వుగా నుతింపఁగా
శ్రీనివాసతాతయార్యశేఖరుండు వేడుకన్
భానుతేజ మొప్ప వచ్చె భాగ్యరాసి కైవడిన్. 24

క. వచ్చిన యాచార్యులకున్
నెచ్చెలు లందఱును మ్రొక్క నిశ్చలభక్తిన్
హెచ్చిన కృప దీవింపుచు
నచ్చెరువునఁ దనయుఁ జూచి యతివల కనియెన్. 25

సీ. ఎపుడు నే వచ్చిన నెదురుగాగనె వచ్చి
పాదముల్ సేవించి భక్తిమీరఁ
గైదండ యొసఁగుచు గద్దియపై నుంచి
మమ్ముఁ బూజించును నెమ్మిమీర
నేము దగ్గర రాఁగ నెంతయుఁ బ్రేమచే
నెదురుగా రానట్టి హృదయ మేమి?
చెంతఁ గూర్చుండిన సంతోష మమరంగఁ
బలుకకయున్నట్టి భావ మేమి?

తే. గీ. మన్ననారుకటాక్షంపుమహిమవలన
మన కసాధ్యంబు లెవ్వియు మహినిఁ గలవె!
మనసులోపల నున్నట్టి మత మదేమి?
తెలియఁగా బల్కరమ్మ! యోచెలువలార! 26

వ. అని పలికిన యాచార్యవర్యునకు సంతసంబున నింతు లిట్లనిరి. 27

సీ. వినవయ్య యాచార్య! విన్నవించెద మేము
విన్న కార్యంబెల్ల విశదముగను
రాజచంద్రుం డను రాజవర్యునిపుత్రి
ధరఁ గాంతిమతి యనఁ దనరు దాని

ప్రాణపదం బైన భామ యొక్క తె వచ్చి
గజనిమ్మపండ్లఁ జే కాన్క యొసఁగి
యేకాంతమునఁ బల్క నితనితో నొకమాటఁ
జాల సంతస మంది సకియ కపుడు

తే. గీ. నమ్మిక లొసంగినాఁడట నెమ్మిమీర
నేమి కార్యంబొ! తెలియము స్వామి యిప్పు
డిట్టి దొడ్డ రహస్యంబు నేమి? యనుచుఁ
దెలియ నడుగుఁడు మీ రింకఁ దేటగాను. 28

క. అని పలుకు చెలులమాటలు
విని నవ్వుచు మనసులోన వేడుకమీరన్
దన శ్రీహస్తముచేతను
దనయుని నెమ్మేను నిమిరి తగ నిట్లనియెన్. 29

సీ. ధర నుతింపఁగఁ దగు ధైర్యగుణంబున
మేరువు గెల్చిన మేటి వీవు
ఘనులు మెచ్చఁగ నగు గాంభీర్యమహిమను
రత్నాకరుని గెల్చు రాజ వీవు
బుధులు రాఘవుఁ డన భుజపరాక్రమమున
జామదగ్న్యుని గెల్చు జాణ వీవు
పొగడంగఁ దర మైన బుద్ధిచాతురిచేత
ఫణిపతి గెల్చిన ప్రౌఢ వీవె

తే. గీ. ఇట్టి గుణములచే మది నెంచిచూడ
నీకు నెన యైన వార లీలోకమునను
నృపతు లెవ్వరు? [1]రఘునాథనృపకుమార!
యువతిమకరాంక విజయరాఘవశశాంక! 30

క. తెలిసితిమి నీదు కోరికఁ
గలఁకలు వల దింక మేలు గలుగు న్నీకున్
[2]గలికిని వలచిన హేతువుఁ
దెలిపెద వినవయ్య! తేటతెల్లమి గాఁగన్. 31

1. రఘు నాథనృపకొమార, క. రఘు నాథనృపకుమార, 2. కలికికి, క. కలికికి.

క. ద్వాపరయుగమునఁ జంద్రుఁడు
గోపాలుని చెంతఁ జేరి కోర్కులు మీరన్
శ్రీపతి! రవిశశిలోచన!
తాపసహృదయాబ్జమిత్ర! దానవజైత్రా! 32

ఉ. తామరసాప్తపుత్రి యయి ధారుణి మీఁగు కళిందకన్యకన్
స్వామి వివాహ మౌట విని చాల ముదం బొనఁగూడె నెమ్మదిన్
బ్రేమ మదీయపుత్రికను బెండ్లయి యిప్పుడు వేడ్క మీరఁగా
మామన వాలకింపుచు సమంబుగఁ జూడుము రెండు కన్నులన్. 33

సీ. అన విని గోపాలుఁ డాచంద్రుఁ గనుఁగొని
పలికె నిట్లనుచును భావ మలర
నీముద్దుచెల్లెలి నేముఁ పెండ్లాడఁగాఁ
గోడ లయ్యెను నీదు కూఁతు రిపుడు
[1]కలియుగంబునఁ జాల ఘనుఁ డైన రఘునాథ
భూపాలవరునకుఁ బొడమి యేను
విజయరాఘవుఁడ నై విఖ్యాతి మీరెద
దక్షిణద్వారకాస్థలిని నీవు

తే. గీ. రాజచంద్రుఁ డనందగు రాజ వయిన
నపుడు నీకన్యఁ బెండ్లాడి యందముగను
సంతసం బొనరించెద సరగ ననియెఁ
గాన విను మింక విజయరాఘవనృపాల! 34

తే. గీ. నీవె శ్రీరాజగోపాలదేవుఁడ విలఁ
జంద్రుఁడే యెంచ నారాజచంద్రనృపతి
ఘనత నారాజసుత యైన కాంతిమతిని
బెండ్లి సేసెద నే నీకుఁ బ్రేమమీర. 35

క. తులలేని నీగుణంబులు
సలలితముగ నేను రాజచంద్రునితోడన్
దెలిపి వివాహముహూర్తము
విలసిల్లఁగ నిశ్చయించి వేగమె వత్తున్. 36

---

1. కలికియుగంబున.

శ్రీనివాసతాతయాచార్యులు వివాహనిశ్చయార్థమై రాజచంద్రునివద్ది కేతెంచుట; వివాహనిశ్చయము

వ. అని యయ్యాచార్యవర్యుండు విజయరాఘవమహీకాంతుని యంతరంగంబునకు సంతసం బొనరించి బంగారుటనుసుల రంగారు వింతవగపనుల దంతపు పల్లకి నెక్కి, చెంతలను శ్రీవైష్ణవశ్రేణులు గొలువ, నగ్గలం బగు హెగ్గాళెలు దిగ్గగనంబులు నిండి మెండుగా మ్రోయ, సువర్ణదండరంజితంబులగు వింజామరంబులు వీవ, నిస్తంద్రచంద్రమండలరాజమానంబు లగు వాజపేయఛత్రశతంబులు వరుసగా నిరుగడల ధరింప, సురభిఘృతధారాపూరితంబు లైన దివాదీపికానికరంబులుఁ బరిచారకప్రకరంబులు బూని క్రందుకొని సందడిగ నడువ, మాపాల వెలయు గోపాలుఁ డీమహామహుఁడే యని యాబాలగోపాలంబును నందందు వందనంబులు సేయ నానందింపుచు, సకలవైభవసాంద్రుఁ డగు రాజచంద్రునిహజారంబునకు వచ్చునవసరమున 37

క. అవసరమువారు దెలుపఁగ
జవమున నెదురుకొని రాజచంద్రనృపతియుఁ
సవరణలు మెఱయ నప్పుడు
సవరింపుచు బహువిధోపచారము లెల్లన్. 38

క. యాదవతిలకుఁడె యితఁ డని
వే దండము లిడుచు మిగుల వేడుకమీరఁగ
గైదండ యొసఁగి తోడ్కొని
యాదరమున నరిగి వినయ మమరఁగ నంతన్. 39

సీ. అంతఃపురంబున ననుపమనవరత్న
సింహాసనమున నాసీనుఁ జేసి
భక్తిమీరఁగ నిజభామలుఁ దానును
నర్ఘ్యపాద్యాదుల నాచరించి
దాహంబుచేతను దాపంబుఁ జెందెడు
నరునకు నమృతంబు దొరికినట్లు
లేమిచే మిగులఁ దూలినయట్టి పేదకు
నధికమౌ నిక్షేప మబ్బినట్లు

తే. గీ. స్వామి వచ్చుట జన్మంబు సఫల మయ్యె
ధన్యుఁడను నైతి నే నిటు ధరణిలోన

వేఁయ నస్మత్కులంబు పవిత్ర మయ్యెఁ
గోరిన శుభంబు లెల్లఁ జేకూడె నేడు. 40

క. అని యిట్లు వినుతి సేయుచుఁ
దనసుత యా కాంతిమతినిఁ దద్దయు వేడ్కన్
వినయంబున మ్రొక్కించిన
మనమున హర్షించి పలికె మందస్మితుఁడై. 41

క. విజయమునఁ గరుణచేతను
విజయుని రాఘవునిఁ బోలు వీరవరు న్నీ
రజముఖి పెండ్లాడెద వని
త్రిజగంబులు మెచ్చ నపుడు దీవెన లిచ్చెన్. 42

వ. అని దీవించి యయ్యాచార్యవర్యుండు రాజచంద్రున కిట్లనియె. 43

ఉ. తామరసాప్తతేజమున ధాత్రిని మించిన మేటి వౌదు వౌ
కాముని మేనమామగతి కన్నులు చల్లఁగఁ జేతు వెంతయున్
దామసవైరిబృందముల దండనసేయుదు నిండు వేడుకన్
భూమిని రాజచంద్ర! నినుఁ బోలఁగ నేర్తురె రాజు లెవ్వరున్! 44

వ. అని పలుకు నాచార్యవర్యునిం జూచి రాజచంద్రుఁ డిట్లనియె. 45

క. దేవర యిటకున్ వచ్చిన
భావం బదియేమి? తెలియఁ బలుకఁగవలయున్
సేవకుఁడ గాన నిప్పుడె
గావించెదఁ గోరినట్టి కార్యము లెల్లన్. 46

వ. అనిన రాజచంద్రునకు నాచార్యవర్యుం డిట్లనియె. 47

సీ. రాజచంద్ర! వినుము రాజగోపాలుని
సేవించువేళను జెలువుమీరు
మేడపై నీపుత్రి మెఱుఁగుకైవడి నుండె
మన్నారుదాసుఁ డామగువఁ జూచి
తమితోడఁ బెండ్లాడఁ దలఁచి మ మ్మిప్పుడు
నీవద్దికిని బంపె నెనరుమీరఁ
గావున నీపుత్రిఁ గమనీయశుభగాత్రి
నీకాంతిమతి నిమ్ము శ్రీకరముగఁ

తే. గీ. బరఁగఁ గులగుణరూపసంపదలు బొగడ
నౌర! రఘునాథసుతుఁడు నీయల్లుఁ డగుట
కలర మాతోడ నీకు వియ్యంబు నంద
నెంతభాగ్యంబు సేసితి! విలను నీవు. 48

క. అనిన విని రాజచంద్రుఁడు
మనసున యోజించి మిగుల మమతలు [1]హెచ్చన్
ఘను లగు తాతాచార్యులఁ
గనుఁగొని యిట్లనుచుఁ బలికె గౌరవ మొప్పన్. 49

సీ. బహువర్షములు బూని బాగుగాఁ దపముల
నొనరించ నీకుఁతు' రుదయ మయ్యె
విజయరాఘవునకు [2]వెయ్యారు లింతులు
కలిగియుండఁగ నెట్లు కన్య నిత్తు?
సవతులలోన నీచనుడాగు పసిబిడ్డ
యేగతి మెలఁగుఁ డా. నింపుమీర?
మన్నెరాయఁడైన మన్నారుదాసుని
చిత్త మెఱఁగి యెట్లు సేవ సేయుఁ?

తే. గీ. బృథివి దొర లెల్ల నూతనప్రియులు గారె?
ప్రేమ దనరంగ నాపుత్రిఁ బెండ్లిసేసి
యల్లు నిల్లట ముంచంగ నాత్మలోనఁ
దలఁచియుండుదు నేను శ్రీతాతయార్య! 50

సీ. అన విని యాచార్యుఁ డారాజుఁ గనుఁగొని
పలికె నిట్లనుచును భావ మలరఁ
గామిను లెందఱు కలిగిన నందఱి
సమముగా నేలెడు స్వామి యతఁడు
పసిబిడ్డ యైనను భావంబు రంజిల్ల
దిద్దుకొనేర్చిన ధీరుఁ డతఁడు
చన విచ్చి నడపెనా శాశ్వతంబుగ నిల్చు
నితరరాజులసాటి యెంచ నేల?

---

1. హెచ్చెన్. 2. వెయ్యారు యింతులు.

తే. గీ. ప్రియముతోడుత నేఁ బూని పెండ్లిసేయ
సవతులందును నీపుత్రి సాటి యెవ్వ
రింక నాలోచనలు మాని యిపుడు సుతను
విజయరాఘవునకు నిమ్ము వేడ్కమీర. 51

వ. అని పల్కిన. 52

సీ. ఆమాట లాలించి యారాజు ముదముతో
నాచార్యవర్యున కనియె మగుడ
ననఘాత్మ! యిట్లు మీ రానతి యిచ్చిన
నే నుత్తరంబియ్య నెంతవాఁడ?
స్వామివారు తనకు సకలసౌభాగ్యంబు
లేవేళ సమకూర్చ హితుల రగుట
నాముద్దుపట్టిని నరనాయకులు మెచ్చ
విజయరాఘవునకు వేడ్క నిత్తుఁ

తే. గీ. బొంతనంబులుఁ దెలిసి మా కాంతిమతికి
మంచి లగ్నంబుఁ దగ నిశ్చయించి యిపుడు
పెండ్లిపెద్దలు మీర లై ప్రేమఁ బూని
పెండ్లిసేయుఁడు వేగమే పృథివి వెలయ. 53

వ. అనిన నారాజచంద్రునకు నాయాచార్యశిఖామణి యిట్లనియె. 54

తే. గీ. మన్ననారురథోత్సవమహిమ రేపు
వేడ్కఁ గావించి యెంతయు విభవ మలర
వినుము నిశ్చయతాంబూల మొనర సేయ
నీదునగరికి వత్తుము నిక్కముగను. 55

శ్రీనివాసతాతయాచార్యులు వివాహమంగళవార్తను మన్నారుదాసున కెఱింగించుట; మన్నారుదాసుఁడును మన్ననారు సేవించి యానందించుట

వ. అని యానతిచ్చిన యాచార్యచంద్రునకు రాజచంద్రుండు నమూల్యంబు లగు కనకాంబరంబులు ననర్ఘంబు లగు మణిభూషణంబులు సారఘనసార తాంబూలంబు లర్పించినఁ గైకొని [1]యమ్మహామహుండు నిండువేడుక తోడ మరలివచ్చి చెన్నుమీరు మన్నారుదాసునినగరు బ్రవేశించి యంతఃపురంబుఁ జేరవచ్చె నాసమయంబున. 56

1. యిమ్మహామహుండు.

క. మన్నారుదాసనృపతికి
వన్నెగ కుడికన్ను భుజము వరుసగ నదరెన్
దిన్నఁగఁ జూంచును బలికెన్
గన్నులపండువుగ వామగరుడుం డయ్యెన్. 57

వ. తదనంతరంబ. 58

క. మచ్చికతో నాచార్యులు
వచ్చుటకై యెదురుచూచు వసుధాధిపుతో
వచ్చిరి యదె యాచార్యులె
యిచ్చటి కని విన్నవించి రెగ్గడికత్తెల్. 59

క. ఆమాట చెవుల నమృతము
వేమఱుఁ జిలికించినట్లు విం దొనరింపన్
శ్రీ మెఱయఁ దాతయార్యుల
భూమీశ్వరుఁ డెదురుకొనియెఁ బొలుపగు భక్తిన్. 60

చ. ఎదురుక తోడితెచ్చి తనయిష్టసతీనివహంబు తానుఁ ద
త్పదముల నంటి వందనముఁ బల్మరు సేయుచు హేమపీఠమం
దొదవెడు వేడ్క నిల్పుచుఁ బ్రియోక్తులచే వివిధోపచారముల్
మదిఁ దనరంగ సేయు నల మన్నరుదాసునిఁ జూచి యిట్లనున్. 61

క. ఫలియించె నీదుకోరిక
చెలు వలరఁగ రేపె పెండ్లి చేకురు నీకున్
[1]బళి పీట పూఁటకాఁపై
జలజాతుఁడు గలుగఁగా నసాధ్యము గలదే! 62

వ. అని మఱియును. 63

సీ. వినవయ్య వేడ్కతో విజయరాఘవభూప!
యే రాజచంద్రుని యింటి కేఁగి
యారాజు నెమ్మది హర్షించు నట్టుగా
దేవరగుణములుఁ దెలిపి మిగుల
నతఁడు పుత్రినిఁ గాంతిమతిని నీ కొసఁగఁగఁ
జెలువుగా సంఘటించితిని శౌరి
తిరుతేరుతిరునాళ్ళు నెర వేరు వెంబడి
నే వివాహము నిర్ణయించినాము

1. ఫళి, క, ఫళి.

తే. గీ. కాంతిమతిని బ్రొక్కించెను గనుక తనకు
భామఁ జూచితిఁ గన్నులపండువుగను
సకలశుభలక్షణంబు లాచానయందె
కలవు నీభాగ్యవశమునఁ గలిగెఁ దరుణి. 64

సీ. చందమామను మించుఁ జక్కని నెమ్మోము
కలువరేకులఁ గేరు కన్నుదోయి
సంపంగిమొగ్గతో సరివచ్చు నాసిక
యధరంబు పగడంబు నంద మొందుఁ
జంద్రఖండములతో సాటి యౌ చెక్కిళ్ళు
వెన్నెలల్ వెదచల్లు వెలఁదినవ్వు
చిందంబుచందంబుఁ జెనకును గంఠంబు
కోకయుగ్మము గెల్చుఁ గుచయుగంబు

తే. గీ. పల్లవంబుల నిరసించుఁ బాణితలము
పద్మరేఖల మీరును బదము లౌర!
మురువుగల్గిన సకలసాముద్రికోక్త
లక్షణము లన్నియును నెంచ లలన కలరు. 65

క. కాంతిమతినిఁ బెండ్లాడిన
సంతసమున నీకుఁ గల్గు సకలశుభము లే
నెంతనుచుఁ జూ వినుతింతును
[1]మంతుకు నెక్కుడువు మిగుల మన్నరుదాసా! 66

వ. అని యానతిచ్చి యయ్యాచార్యవర్యుండు సుఖంబున నుండుమని యుల్లంబు రంజిల్లం బలికి, తిరుమాళిగఁ బ్రవేసించి పరమానందంబున నుండె, నంత విజయరాఘవమహీకాంతుండును సంతసంబున యింతులుం దానును సుఖంబున నుండె. మరునా డరుణోదయనిమయంబున శ్రీరాజగోపాలశౌరి తిరుమంజనంబుఁ గొన నవధరించి చెలు వలరు జిలుగువలువలఁ దడియొత్తి విజయరాఘవసమర్పిత మైన వజ్రాంగియు, హెచ్చైన పచ్చల కిరీటంబును, గొప్పలగు సుప్పాణిముత్యాలచౌకట్లును చాల హెచ్చిన మురువుముత్యంబులు, తళుకువజ్రములదామకంబు లమర్చిన ముత్తెల కంఠసరంబులును, రతులహెచ్చిన పచ్చపదకంబును, నక్షత్రకంఠమాలయును, చురుకుకెంపుల మిసరంబు లగు చేసరంబులును, డంబుగల వైడూర్యంబుల

---

1. క. మంతున నెక్కుడువు మిగుల మన్నరుదాసా!



THE TANJORE MAHARAJAH SERFOGI'S SARASWATHI MAHAL LIBRARY ✦ TANJORE

శ్రీ రాజగోపాలస్వామి దేవాలయ దృశ్యము,
మన్నారుగుడి.



మన్నారుగుడి, శ్రీ రాజగోపాలస్వామి
రథోత్సవము.

యొడ్డాణంబును, జంట లగు గంటలమొలనూలును, చరణారవిందంబులకు నందంబు లైన యందియలును, మొదలుగాఁగల యాభరణంబులు ధరించి సకలజనస్తోత్రపాత్రం బైన వేత్రంబుఁ గెంగేలఁ గీలించి, హేమారవిందేందిరారుక్మిణీసత్యభామలతోడఁ గూడఁ జిరత్నరత్నప్రభాకలితహేమసింహాసనమధ్యంబున నధ్యాసీనుండై, యవక్రగతిక్రమంబులు గల చక్రంబులను, కుందనపుందీఁగెపనిప్రాంతలఁ జొక్కంబు లగు చందురగావిచెక్కెంబులను, దట్టంబు లగు కాంచనపట్టంబులను, ఫలభారసంభృతంబు లగు శాతకుంభరంభాస్తంభంబులను, చతుర్ద్వారసందానితనారంగజంబీరనాళికేరాదిఫలవితానంబులను, హేమమయంబు లైన నానావిధకుసుమదామంబులను, పురోభాగకల్పితానల్పప్రమాణరంగత్తురంగంబులను, దారుకారచితసారథ్యంబునను, ప్రాంచితం బైన కాంచనకలశంబునను తదగ్రంబున నవరత్నమాలికావిచిత్రం బగు కాంచనఛత్రంబునను తీరుమీరిన విజయచక్రంబను తిరుతేరున వేంచేసి తరలివచ్చు సమయంబున, నవ్విజయరాఘవమహీవిభుండును జలకంబులాడి చలువదుప్పటులఁ దడియొత్తి, ధౌమాంబరంబులు ధరించి, సర్వాభరణభూషితుండై నేమంబుమీర నామతీర్థం బై, గొప్ప సుప్పాణి [1]ముత్తె(ము)లజపసరంబుఁ గెంగేలం బూని మౌనవ్రతంబున [2]మన్ననారు(ల) పదధ్యానంబు సేయుచుఁ జెలువుమీరఁ జెంతలఁ గులకాంతలు గొలువఁ దనమనోరథంబు నెఱవేర్చు [3]విజయచక్రంబను రథంబుపైఁ జెంగమలాంబాసమేతుండై యున్న మన్ననారును గన్నులపండువుగాఁ గాంచి దండప్రణామంబు లాచరించి, ప్రాంజలియై, కటాక్షవీక్షణంబుల నిజరక్షణోన్ముఖుండైన యాచెండలంకారునకు నభిముఖుండై నడచుచు, సకలాభీష్టసాధకం బైన యష్టాక్షరీమంత్రజపంబు గావింపుచు, మందమందయానంబున నందంబుగా వచ్చు నవసరంబున, నాగోపాలదేవుండును ధేనువత్సన్యాయంబున నిజదాసుండైన విజయరాఘవుమీఁది వాత్సల్యంబున శీఘ్రగమనంబున రథముఁ దరలింపుచుఁ దిరువీథుల వేంచేయునప్పుడు, నానాదేశంబులనుండి తండోపతండంబులుగా వచ్చిన ప్రజలు దండప్రణామంబు లాచరింపుచు లోచనోత్సవంబుగా సేవింపుచు నుండువేళ, నందు గొంద ఱాజనులకుఁ బొడమిన బడలికలు దీర వ్యజనంబుల విసరువారును, చందనకుసుమాదులు, చలువతీర్థంబులు, జంబీరరసవాసితంబు లగు నీరుమజ్జిగలును, చొక్కం బగు చక్కెరపానకంబును, మిక్కిలి యలర సొంటిచక్కెరలును, అక్కడక్కడ నెక్కుడుగ సమర్పించువారును, మఱియును గొందఱు భద్రప్రదం బగు

1. ముత్తెలజపసరంబుఁ గెంగేల. క. ముత్తెలజపసరంబుఁగేల. 2. మన్ననారు. క. మన్ననారుల. 3. విజయచక్రంబును. క. విజయచక్రంబను.

భాగవతముద్ర వహించి చిటితాళంబు లెగరవైచి నటియించు వారును, ఉల్లంబునఁ దలంచిన కోరిక లీడేరిన రథంబువెంబడిఁ బొర్లుదండంబు లిడువారును నై సేవించ, వారి యభీష్టంబులు నెఱవేర్చుచు వచ్చి చెలువు మీరఁ దిరుతేరు నెలవున నెలవుకొనఁజేసె, నప్పుడు ప్రజ లందఱు నొప్పు మీరఁ జప్పటులు చరచుచు నాబాలగోపాలంబును నాగోపాలు సేవించు నవసరంబున. 67

క. మన్నారుదాసనృపతియు
మన్నారు నుతించి మ్రొక్కి మచ్చికమీరన్
జెన్నారఁ బూజసేయుచు
వన్నెగఁ దనవెంటవచ్చు వనితలు దానున్. 68

సీ. కాన్కగా నప్పుడు కావళ్ళతోఁ దెచ్చు
వింతైన బంగారువెండిముడులు
కనకమయంబు లౌ కదళీఫలంబులు
నారికేళంబులు నవ్యమైన
వస్త్రభూషణములు వరగంధమాల్యముల్
క్రమముతో నర్పించి ఘనత మీర
దివ్యంబు లైనట్టి తీర్థప్రసాదముల్
స్వీకరింపుచు భక్తి చెన్నుమించఁ

తే. గీ. దేరు డిగ్గి యామన్నారుతీర్థ మొసఁగ
వీడె మంగీకరింపుచు వేడ్కతోడ
మగుడ నేతికి వేంచేయు మన్ననారు
లను భజింపుచు నానందలక్ష్మి గాంచె. 69

క. భాసురకీర్తివిశాలా!
వాసవముఖవినుతశీల! వారణపాలా!
భూసురహితగుణజాలా!
శ్రీసత్యాకేళిలోల! జితశిశుపాలా! 70

పంచచామరం

సురేంద్రమౌళిరత్నకాంతిశోభితాంఘ్రిపంకజా!
సరోజమిత్రశర్వరీశచారులోచనద్వయా!

పరిస్ఫురన్మహానుభావభవ్యానవ్యవైభవా !
చిరంతనప్రభావ! మౌనిసేవ్యదివ్యవిగ్రహా ! 71

మాలిని

కరపరిచితవేత్రా ! కంసదోర్గర్వజైత్రా !
నిరుపమఘనతేజా ! నిర్జితాదిత్యరాజా !
వరమణిశుభవక్షా ! వారిజాతాయతాక్షా !
గిరివహనధురీణా ! గీతవిద్యాప్రవీణా ! 72

గద్య. ఇది శ్రీమద్రాజగోపాలకరుణాకటాక్షవీక్షణానుక్షణప్రవర్ధమానసారసారస్వతధురీణయు, విచిత్రతరపత్రికాశతలిఖితవాచికార్థావగాహనప్రవీణయు, తత్ప్రతిపత్రికాశతస్వహస్తలేఖనప్రశస్తకీర్తియు, శృంగారరసతరంగితపదకవిత్వమహనీయమతిస్ఫూర్తియు, అతులితాష్టభాషాకవితాసర్వంకషమనీషావిశేషశారదయు, రాజనీతివిద్యావిశారదయు, విజయరాఘవమహీపాలనిత్యసంభావితయు, విద్వత్కవిస్తుతగుణసేవితయు, పసపులేటివెంకటాద్రిబహుజన్మతపఃఫలంబును, మంగమాంబాగర్భశుక్తిముక్తాఫలంబును, రంగద్గుణకదంబయు నగు రంగాజమ్మవచనరచనాచమత్కృతిం జెన్నుమీరు మన్నారుదాసవిలాసం బను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీరాజగోపాలాయ నమః.

శ్రీ రాజగోపాలాయ నమః

మన్నారుదాసవిలాసము

(పద్యకావ్యము)

పంచమాశ్వాసము

శ్రీలలనావిహరణహరి !
నీలమణీనర్మహర్మ్యనిజశుభవక్షా !
లాలితవరతనయ ! శ్రీ
పాలనవిలసత్కటాక్ష ! పద్మదళాక్షా ! 1

వ. అవధరింపుము. 2

రాజచంద్రునితో గలసి శ్రీనివాసతాతయాచార్యులు కాంతిమతీ విజయరాఘవుల వివాహమునకు ముహూర్తమును నిశ్చయించుట

క. మన్నారుదాసుఁ డప్పుడు
వన్నెగఁ దననగరుఁ జేరి వైభవ మొప్పన్
గన్నెను మనమునఁ దలఁపుచు
నున్నతఁబిన్ దాతయార్యుఁ డుత్సాహమునన్. 3

సీ. విజయరాఘవధీర! విను నేడు నిశ్చయ
తాంబూల మొనరింపఁ దగు దినంబు
హితుల మంత్రులఁ బురోహితులను గూర్చుక
విడెము సాగించి యే వేడ్కవత్తు
నని పల్కి నగరిము త్తైదువ లప్పుడు
శోభనద్రవ్యముల్ సొంపుమీరు
కనకాంబరంబులు ఘనమైన కెంపుల
ముడియుంగరంబులు ముదముతోడ

తే. గీ. వెంటఁ గొనిరాఁగ వాద్యముల్ జంట మొరయ
నెలమి నారాజచంద్రుని యింటి కరిగి

యుతఁ డెదుర్కొన బంధుసంతతులతోడ
విడెము సాగించి యెంతయు విభవ మలర. 4

క. పంచమియు శుక్రవారము
నెంచఁ బునర్వసువు రాత్రి యేనవ ఘడియన్
మంచిముహూర్తము రేపని
పంచాంగముఁ జూచి పలికెఁ బార్థివుతోడన్. 5

పట్టణవివాహమంటపాలంకరణము

వ. ఇట్లు ముహూర్తంబు నిశ్చయించి యాచార్యవర్యుండును మగుడి విజయ రాఘవభూపాలుఁ జేరవచ్చి తాము నిర్ణయించిన ముహూర్తంబుఁ దెల్పి, యధికారపురుషవరులం బిల్చి పురంబు రంగుమీరంగ శృంగారింపం బనిచిన. 6

సీ. అపరంజిప్రతిమల హరువులు గనుపించు
మేరువు మించిన మేరువులును
రాజవీథికల నిర్వంకలఁ జాలుగాఁ
దీర్చైన దీపంపుఁ దేరుగములు
కనకాంబరపుమేలుకట్లతోఁ గనుపట్టు
నుప్పరం బంటిన చప్పరములు
ప్రతిగృహద్వారపార్శ్వవినిర్మితంబులై
జెన్ను మీరినయట్టి చిత్తరువులు

తే. గీ. తోయదంబులతో రాయు తోరణములు
శీతళామోదమలయజాసేచనములు
ధూపితాగరుసామ్రాణిధూపములును
[1]బరఁగ నొనరించి రప్పు డప్పట్టణమున. 7

వ. మఱియును. 8

---

1. బరఁగ నొనరించి యప్పుడ.

శ్రీనివాసతాతయాచార్యులు మన్నారుదాసునకు వివాహమంగళ పూర్వాంగములను జరిపించుట; కంకణధారణము

శా. బంగారంపుటనంటికంబములచేఁ బట్టుబరశ్రేణిచే
రంగన్మౌక్తికపద్మరాగతతులన్ రమ్యప్రసూనంబులన్
గంగానిర్మలచామరవ్రజములన్ గన్పట్టఁగా నచ్చటన్
శృంగారించిరి వేగఁ బెండ్లిచవికన్ జెల్వంబుమీరన్ గడున్. 9

వ. అంత నా రాజచంద్రమహీకాంతుండును నందం బగు నిజమందిరంబున రంగుమీరఁ బెండ్లిచవిక శృంగారంబు సేయించె; తదనంతరంబ. 10

సీ. సూర్యోదయంబున శుభముహూర్తంబున
నాచార్యులు పురోహితాన్వితు లయి
యచట నాందీదేవతాహ్వాన మొనరించి
పూజఁ గావింపుచుఁ బొలుపుమీర
మించి వాద్యంబులు మిన్నంది మ్రోయంగ
సంగీతమేళంబు [1]సరసఁ జెలఁగఁ
బెండ్లిపీటను జాలఁ బ్రేమంబు వెలయంగ
విజయరాఘవమహీవిభుని నుంచి

తే. గీ. పొసఁగ నొడి నింపుచు ఫలతాంబూలములను
సేస వెట్టంగ శోభనశ్రీలు వెలయఁ
గాళ్ల గోరులు దిద్దించి క్రమముతోడఁ
జెలులు కొట్నంపుసుంకులు చెఱిగి రపుడు. 11

వ. మఱియు నమ్మహామహునకు. 12

సీ. కరముల రతనాలకడియముల్ మ్రోయంగ
సంపంగినూ నంటె సకియ యొకతె
గరిమతో నిడిన శ్రీగంధంపుటటకలిఁ
గొనగోళ్ళ గీరెను గొమ్మ యొకతె
చెన్నుగా వాసించు పన్నీటిచేతను
జలకంబు లార్చెనుఁ జాన యొకతె

---

1. సరస జలగ.

చలువను మించిన జిలుగుదుప్పటిచేతఁ
దడియొత్తె నప్పుడు పడఁతి యొకతె

తే. గీ. వనిత యొక్కతె కురుల జవ్వాది యుంచెఁ
దొయ్యలి యొకర్తు సాంబ్రాణిధూప మొసఁగెఁ
దరుణి యొక్కర్తు నిలువుటద్దంబు పూనఁ
జెలువ యొక్కతె సొగసుగ సిగ యమర్చె, 13

వ. ఇవ్విధంబున మంగళస్నానవైభవం బాచరించిన యాచెంగమలాంబికావర కుమారుండు. 14

సీ. రతనాలజంటిచే రహిమీరఁ గనుబట్టు
బురుసారుమాల్ గట్టెఁ బొంక మమర
నొరపైన సిగమీఁద హోయిలుగాఁ గన్పించ
హెచ్చైన ముత్యాలకుచ్చుఁ దాల్చె
మంజాడులను మించు మగరాలనిగరాల
రంజిల్లునట్టి తురాయి బూనె
ముద్దునెమ్మోమున మురువుగాఁ గనుపించఁ
దెలిముత్తియముల మురువ్వలు ధరించెఁ

తే. గీ. జెక్కుటద్దంబులందును జిగి చెలంగ
పీనులను గొప్ప చౌకట్లు వెట్టె వెలయఁ
జుఱుకు కెంపుదామకముల సొంపుమీరఁ
గంఠమున నుంచె వజ్రాలకంఠసరులు. 15

వ. మఱియును. 16

క. [1]బురుసాఖుజారుమీఁదను
హారు వగు ముత్యాలజంటి నరచట్టపయిన్
[2]మెఱుఁగైన గాజదుప్పటి
నెరయఁగ వజ్రాలవంకి నీటుగఁ దాల్చెన్. 17

సీ. ఘనమైన నక్షత్రకంఠమాలికయును
జెలువైన పచ్చల చిలుకతాళి
యింపుగా విలసిల్లు కెంపులపదకంబు

1. క. బురుసాహిజారుమీఁదను. 2. మెరుఁగగు నిరాజిదుప్పటి. క. మెరుఁగను నిరాజిదుప్పటి.

నొఁబపైన వజ్రాల యుత్తరిగెలు
పంచరత్నంబుల మించు బాహుపురులు
తళుకైన రతనాల [1]తాయెతులును
రంగునీలంబుల రాణించు కడియముల్
జీవరత్నంబుల చేసరాలు

తే. గీ. తగిన వజ్రాలహంపీర [2]తాయెతులును
నొఁబపుమీరిన కెంపుల యుంగరములు
బిరుదుపెండెంబు మొదలుగాఁ బేరుఁగలుగు
భూషణంబులు ధరియించెఁ బొలుపుమీర. 18

వ. తదనంతరంబ. 19

క. మంగళవాద్యంబులతోఁ
బొంగుచు నుల్లభములోన భూసురవర్యుల్
రంగగు వివాహవేదిక
చెంగటికై రాణి దెచ్చి చెలు వమరంగన్. 20

సీ. ఆవివాహపువేదియందు నందంబుగ
రాజితంబగు కల్పభూజ మునిచి
కనకవస్త్రంబుల గంధమాల్యముల నా
భూసురవర్యులు పూజఁ జేసి,
హరిరాణితోడ బ్రహ్మాణి నింద్రాణినిఁ
గొమరుమీరిన చిత్రకుంభము లను
ధగ నావరణదేవతలతోడఁ గూడంగ
నావాహనముఁ జేసి యందముగను

తే. గీ. బూజ గావించి యెంతయుఁ దేజ మమర
ద్వారమున వన్నెకోకలతోరణంబు
బాగుగ నమర్చి బంగరుపళ్లెరముల
నలు గమర్చిరి మిక్కిలి నవ్యముగను. 21

వ. అంతట మఱియును. 22

1. తాయతలును. క. తాయతులును. 2. తాయెతలును. క. తాయతులును.

ఉ. బంగరుపెండ్లిపీఁటపయి బాగుగ మన్నరుదాసు నుంచి తా
రంగు చెలంగఁ దాతగురురాయఁడు కంకణ మొప్పఁ గట్టఁగా
మంగళవాద్యముల్ మొరయ మచ్చికమీర నలంగు వెట్టియు
ప్పొంగుచు నాసువాసినులు పొల్పుగ సేసలు వెట్టి రందఱున్. 23

కాంతిమతీవైవాహికాలంకరణము, కంకణధారణము

క. నగరిపురోహితు లప్పుడు
మగువకుఁ గంకణముఁ గొనుచు మహిమ జెలంగన్
దగ రాజచంద్రునింటికి
మిగులన్ వాద్యములు దిశల మెండుగ మ్రోయన్. 24

వ. చేరన్ వచ్చు సమయంబున. 25

సీ. ఆరాజచంద్రుండు గారాపుపట్టినిఁ
బెండ్లిపీఠమునందుఁ బ్రేమ నునిచి
కోమలికినిఁ గాళ్లగోళ్లపు దిద్దించి
లత్తుకఁ బెట్టించి లలితముగను
గుసుమగంధులచేతఁ గొట్నంబు వెట్టించి
సుంకులు చెరిగించి పొంకముగను
దాంబూలఫలములఁ దనయకు నొడి నించి
సేసలు వెట్టుచు భాసురముగ

తే. గీ. నలుగుఁ బెట్టించి మంగళస్నాన మపుడు
సంతసంబున నొనరించి యింతి రాఁగఁ
బణఁతి హై సేయుఁ డనుచును బల్కుటయును
గాంతిమతిఁ జేరి సకియలు క్రమముతోడ. 26

సీ. పాపటఁ దీర్చుచు బాగుగా నప్పుడు
కోమలికినిఁ బెండ్లికొప్పు వెట్టి
బంగారుపువ్వుల పావడమీఁదను
రమణికిఁ [1]పీతాంబరంబు గట్టి
జాళువాపనిహార్వు చాల రాణించఁగా

1. క. హేమాంబరంబు

రామకు ముత్యాల రవికఁ దొడిగి
విదియచందురు మీరు నుదిటిపైఁ దీరుగా
సుదతికి జాతికస్తూరి దిద్ది

తే. గీ. యువిదకన్నులఁ గాటుక నొప్పఁ దీర్చి
పొలఁతిచెక్కిటిపై దృష్టిబొట్టుఁ బెట్టి
వనితవీనుల జవ్వాది నొనర నుంచి
యిందుముఖ మేనఁ గుంకుమగంద మలఁది. 27

సీ. పాపటబొట్టు చొప్పడు సూర్యచంద్రులు
నొప్పుమీరు తురాయి కొప్పుబిల్ల
నవరత్నములకుచ్చు బవిరెలు మురువులు
[1]ముత్యాలకమ్మలు ముక్కఁబయును
గంటగరుల్ ముద్దుకంటెయుఁ దాళియు
నొఅప్పైన కుతికంటు నుత్తరిగలు
దండలు మరి పత్తికాయ తాయెతలును
[2]ముత్యాలగాజులు మొగ్గగాజు

తే. గీ. లలరు కెంపులగాజులు తళుకుగాజు
లల్ల నులిగాజులును దగు హస్తకడియ
ములును జేకట్లు చేసరంబులును మఱియు
లలితముగ మించు హస్తపల్లవము లమరు. 28

సీ. పంచరత్నంబుల బటు వుంగరంబులు
నొనరఁ బచ్చలచిల్కయుంగరములు
మురువుమీరినయట్టి ముద్దుటుంగరములు
రంగైన శింగాణియుంగరములు
రహిమించునట్టి వజ్రాలయొడ్డాణంబు
యల్లికమొలతాడు నందమయిన
గంటలమొలనూలు కడువిం(త బంగరు)
(వన్నెల)నూళ్ళును వన్నెగలుగు

తే. గీ. కాళ్లకడియంబు లందియల్ గజ్జియలును
పాడగ(మ్మలు) మెట్టెలు పాదసరులు

1, 2. ముత్తెల

గండెమీలును బొబ్బిలికాయ లమరు
వీరముద్రిక లాదిగా వెలసినట్టి. 29

క. వెలలేని భూషణమ్ములఁ
జెలువము కడు మీరుసట్లు శృంగారింపన్
గలకంఠి కాంతిమతి యపు
డలరె న్మకరాంకు మోహనాస్త్రములీలన్. 30

వ. అంతట నారాజచంద్రమహీకాంతుండును నాభూసురవర్యులు భాసుర వైభవంబులన్ గొనివచ్చిన కంకణంబుఁ బొంకంబుగాఁ దనపుత్రికకరంబునన్ గట్టించి సంభావించిన యనంతరంబ యాపురోహితులు నవ్విజయరాఘవ మహీకాంతుని చెంతకు వచ్చి వివాహలగ్నంబు చేరన్వచ్చె నని విన్నవించిన. 31

మన్నారుదాసుఁడు వైభవము చెలఁగ వివాహమంటపముచేరుట, రాజచంద్రుండు సగౌరవముగా నతని నాహ్వానించి కన్యాదానము చేయుట

క. చెందిన వేడుకతో నిజ
నందనునకుఁ దాత (గురుఁడు) నైపుణిమీరన్
జందురునిఁ బోలు మోమున
కుందంబుగ భాషికంబు నమరం గట్టెన్. 32

వ. అంత. 33

సీ. ఐరావతము లీల నందమై కనుపట్టు
తెల్లయేనుగ నెక్కి తేజ మమర
మేలైన హొంబట్టు మేల్కట్టు పూవుల
చప్పరం బొప్పుగా నవదరింప
నిరుగడలందును నెడలేక పట్టిన
ముత్యాలగొడుగుల మురువు దనరఁ
బున్నమనెలరీతి వెన్నెలల్ వెదజల్లు
పగలువత్తులకాంతి మిగుల నిగుడ

తే. గీ. బాణవిద్యలు దిక్కుల భాసిలంగఁ
దిరుమీరిన దీపంపుఁదేరు లమర

హృద్యవాద్యనినాదంబు లెక్కుడుగను
సర(సచతు)రంగబలములు సందడింప. 34

క. ముందఱ ముత్తైదువగమి
పొందుగ ఫలమాల్యములను బొసఁగిన వేడ్కన్
సందడిగఁ బూని నడవఁగ
నందంబుగ విజయరాఘవాధిపుఁ డంతన్. 35

క. పురమునఁ గల జను లెల్లను
దరచుగ నందంద నిండి తనుఁ గనుఁగొనఁగా
వరవైభవముల మీరిన
గురిదొర లిరుగడలఁ జేరి కొలువఁగ వేడ్కన్. 36

వ. హజారంబు చేరఁగావచ్చు సమయంబున. 37

క. ఆరాజచంద్రనృపతియు
నారూఢిగఁ దనదు బాంధవావళితోడన్
గౌరవము దగ నెదుర్కొనె
శ్రీరంజిలఁ జేరి నుతులు సేయఁగ విబుధుల్. 38

క. వరుఁడైన విజయరాఘవ
ధరణీశ్వరుఁ డపుడు సమ్మదంబు జెలంగన్
గరిరాజు డిగ్గ వేడుక
కరమొప్పఁగ దొరలు చేరి కైలా గొసఁగన్. 39

సీ. జనసుతుఁ డగు రాజచంద్రనృపాలుండు
ముదముతో నీగతి నెదురుకొనుచు
నెలమి ముత్తైదువ లెదురుసేసలుఁ జల్ల
విజయరాఘవమహీవిభుని వేడ్కఁ
బెండ్లిచవిక జేరఁ బ్రియముతోఁ దోడ్తెచ్చి
కనకపీఠంబున గరిమ నునిచి
మన్ననా రితఁడని మదిని భావింపుచుఁ
బదముల్ గడిగి మధుపర్క మొసఁగి

తే. గీ. తెలవ లిరువురు బంగరుతెర ధరింప
నపుడు రతనాల [1]బాసికం బమరఁ బూను
తనయఁ దోడ్కొనివచ్చి యాధరణివిభుఁడు
కులసతియుఁ దాను మిక్కిలి కోర్కెతోడ. 40

క. ఘనవాద్యంబులు మ్రోయఁగఁ
దనరఁగ ముత్తైదువలును ధవళముఁ బాడన్
మొనసి పురోహితు లప్పుడు
ఘన(తరముగ) మంగళాష్టకంబులుఁ జదువన్. 41

క. ఘనమణిభూషణసహితయుఁ
గనకసమన్వితయు నైన కన్యామణి నే
మనమున మన్నారునుగా
నిను భావన జేసి యిత్తు నెలకొన శుభముల్. 42

వ. అని పల్కి. 43

క. సరిలేని దివ్యరత్నము
వరదక్షిణగాఁగ నొసఁగి వరునకు వేడ్కల్
బరఁగఁగ నీతఁడె హరి యని
వరపుత్రిక ధారవోసె వాంఛిత మమరన్. 44

వధూవరపరస్పరావలోకనము

సీ. అత్తఱి సుముహూర్త మనుచు నయ్యాచార్యు
లించువేడుక హెచ్చరించి నపుడె
విజయరాఘవమహీవిభుఁడు కాంతిమతియు
నొండొరుఁ జూచుచు నుండు వేళఁ
జూపులన్ కలువల సుదతి యప్పుడు పతి
పాదముల్ పూజించు పగుది నుండెఁ
బతిజూపు లప్పు డప్పూఁతిలావణ్యాబ్ధి
బెళఁకు బేడిస లనఁ బొలుపుమీరె

1. బాషికం

తే. గీ. మఱియు సతిజూపు లను తేంట్లు వరునిచరణ
సరసిజంబులపై వ్రాలు చంద మొందె
విభుని నునుచూపు నీలముల్ వెలఁది కపుడు
దనర నుంచిన యల దృష్టిదండ లయ్యె. 45

మాంగల్యధారణము, తలఁబ్రాలు, సప్తపది, ఋవ్వము

వ. అంత. 46

తే. గీ. ఎలమిని మదీయజీవనహేతు వైన
యట్టి మాంగల్యతంతువు నమరఁ బూని
కోరికలు (మీర నను) గూడి వారిజాక్షి!
యింపుతోడుత ధాత్రి వెయ్యేండ్లు మనుము. 47

వ. అని పలికి. 48

క. పొంగుచు నప్పుడు మిక్కలి
బంగురు శంఖంబు మించు భామగళమునన్
మంగళసూత్రముఁ గట్టెను
రం గలరెడులీల విజయరాఘవుఁ డెలమిన్. 49

సీ. విజయరాఘవమహీవిభుఁడు ముందుగ నింతి
శిరసునఁ దలఁబ్రాలు చెలఁగి నించె
నిందుముఖయు నించె నెలమితోఁ దలఁబ్రాలు
మన్నారుదాసుని మస్తకమున
మునుకొని తలఁబ్రాలు ముదముతో నిరువురు
నొండొరుపై నించి రొనర నంత
రఘునాథతనయుండు రాజచంద్రుని పుత్రి
కెంగేలుఁ దనకేల గీలుకొల్ప

తే. గీ. రంగుమీరఁ బురోహితుల్ కొంగుముళ్లు
సవదరించి రారాజును సంతసమునఁ
బ్రియసతియుఁ దాను నటఁ బెండ్లిపీటమీఁదఁ
జెలఁగి కూర్చుండె శోభనశ్రీలు వెలయ. 50

వ. తదనంతరంబ. 51

సీ. వేదమంత్రంబుల విప్రు లావేళను
దెరఁగొప్ప నగ్నిప్రతిష్ఠ సేయ
సరసంబుగా భావమరదు లప్పుడు జేరి
లాజ లందియ్యంగఁ దేజ మమర
మన్నారుదాసుఁ డామగువచేతను లాజ
హోమంబు సేయించె నువిదతోడఁ
దనరంగ నగ్నిప్రదక్షిణ మొనరించి
యింతిపాదంబుఁ దా నెలమిఁ బట్టి

తే. గీ. సప్తపదములు మెట్టించి సతియుఁ దాను
నయిదువతనంబు(నే యో)డ కలరసేయు
నల యరుంధతిదర్శన మాచరించి
పెండ్లిపీటను గూర్చుండి ప్రేమమీర. 52

క. అం దపుడు వధూవరులకుఁ
బొందుగ (నట) నించి చాల పొలుచు ఫలములఁ
డెందంబులోన నెంతయుఁ
జెందిన వేడుకను గురుఁడు సేసలుఁ బెట్టెన్. 53

వ. మఱియును. 54

సీ. జననుతుం డగు రాజచంద్రనృపాలుండు
మన్నె వారలును సామంతవరులు
మహినిఁ బ్రసిద్ధు లౌ మండలాధిపులును
రహి కెక్కు రాజాధిరాజవరులు
పేరుగల్గినయట్టి పెద్దముత్తైదువ
ల్పొగడొందు నాచార్యపురుషవరులు
అల్లుండు తనయులు హాసముదొరల్ మఱి
హితులు మంత్రులు పురోహితజనంబు

తే. గీ. నాదిగాఁ గల్గు తనవార లందముగను
జేరి రతిమన్మథుల మించుచెలువు గలుగు
దంపతుల కప్పు డెంతయు సొంపుమీర
సేసవెట్టిరి శోభనశ్రీలు చెలఁగ. 55

వ. తదనంతరంబ. 56

క. బంగరుపళ్లెములోపల
రంగుగఁ బరమాన్న మునుప రాజసమున న
య్యంగనయుఁ దాను మది ను
ప్పొంగుచు బువ్వము భుజించె భూవిభుఁ డెలమిన్. 57

భోజనవచనం

అంత నమ్మరునాఁడు రాజచంద్రమహీకాంతుండు విజయరాఘవనృపాలు
చెంతకు వచ్చి బంధుపరిజనంబులతోడం గూడ మీర లిందు విందారగించవలె
నని విన్నవించిన, మన్ననమీర నామన్నారుదాసమహీపాలుండును నట్ల
కానిమ్మని యంగీకరించి, చుట్లనున్న మంత్రిసామంతమహీకాంతప్రము
ఖులు వింతశృంగారంబు మీరఁ దనచెంతఁ జనుదేర, సాంబ్రాణిధూపధూమ
రమణీయంబును, తమ్మటపటహధవళశంఖాదనానావిధవాద్యసంఘసంకులం
బును, అంగనాజనసంగీతభంగీతరంగితంబును, రంభాస్తంభసంభావితద్వార
దేశంబును, కంజనయనామంజీరశింజితరంజితంబును నగు నొక్కభవన
రాజంబునకు వచ్చి యచ్చట నాణిముత్యంబుల రాణింప రంగుమీరు రంగ
వల్లిక లమర్చిన చొక్కంబగు నొక్కయెడ రంగారు బంగారుటనఁటి
యాకులును, వన్నెగలుగఁ దీరిన పసిఁడిగిన్నియలును, మిన్నగల దొన్నె
లును, తీరుమీరు కోరలునుంచి దొడ్డ యడ్లికలమీఁద నిద్దంపుటపరంజిపెద్ద
పళ్లెరంబు వెట్టి, ఆయోర నెంచదగు నంచలరీతిని మెండుగల గండుమీల
కీలను, గండభేరుండంబులకై వడిఁ జేసిన నవరత్నమయంబు లగు గిండుల
నిండ గంధోదకంబులు నించి, యందంద తక్కినదొరల కందటికి నపరంజి
యనఁటియాకులును, హరివాణంబులు నమర్చియున్నం గని యామన్నారు
దాసమహీపాలుండు హెచ్చువెల పచ్చరాపీటపయిం గూర్చుండె. తక్కిన
బంధుపరిజనవర్గంబులు బంతులై యథోచితంబుగాఁ గూర్చున్నయనంతరంబ,
సంతసంబున నింతులు తేటపన్నీటఁ గరాంబుజంబులుఁ గడిగి, పసిండిచట్టులు
చట్టువంబులు మొదలగు విచిత్రంబు లగు పాత్రంబులు పాణిపద్మంబులం
బూని, యల్ల విజయరాఘవనృపాలుపళ్లెరంబు మొదలుకొని సకలనృపాల
పాత్రంబుల నొప్పుగల కప్పురపుభోగివంటకంబును, మెప్పుగల పప్పులును,
హృద్యంబు లగు సద్యోఘృతంబులును, గొప్ప లగు నప్పడంబులును,
నూరారువగల నింపుగల తాలింపుఁగూరలును, నుల్లంబు రంజిల్లఁజేయు
బీరంజియును, నెక్కుడు వాసనలు గలుగ వండిన కుక్కుటాండంబులును,
పసిమిపస దియ్యని తియ్యఁగూరలును, కారమ్ము లగు కమ్మఁగూరలును,
రుచుల మేలిమిగల పాలకోడియును, పొంక మగు కుంకుమకోడియును,

వాసనలఁగనుపట్టు కట్టుకోడియును, మేలింపుగలిగింపు తాలింపులుగ వండిన పొడపిట్ట, పొడగువ్వ, తీతువు, బాతువులును, పరిమళంబులం బూరించు సంబారంపుగోడియును, మృదుగుణంబుగల పొదుగుడు కోడి యును, నేరుపులుమీర నూరుపులుగ వండిన యుల్లంకి నేలనెమలి (తావి లేవ)వలచు, చాల జాళిం దేలించు జాళెనంజుడును, దండిరుచి నిండియుండు గండెమీలును, పలువగల రుచులకు నెలవగు నులువకో(డియును), (చా)ల మేలు గలుగు వాలుగలును, కారంబుమీరు సన్నకారిజంబుల యూరుపు లును, పొడికారిజంబుల కూరలును, పొట్టికాకరకాయల తలమెట్టు పిట్టల తలలయూరుపులును, పొడినల్లులును, దిరినల్లులును, చిక్కుడు గాయలుఁ గూర్చి చొక్కంబుగా వండిన తియ్యదనంబుగల రొయ్యలును, అరఁటి బొందెయందంబున నూర్పుగా వండ నోరూరించు బలుగుణములుగల మలుగుమీలును, అరఁటిపూలలీలఁ బోలుచు నులుచలును, కూశ్మాండ ఖండంబులరీతి మెచ్చుగా నచ్చులుగ గోసి వండిన వరాహమాంసఖండం బులును, మారువాలపడిదంబును, బిల్లలుగ వండిన జెల్లలును; నొమ్ముగల బొమ్మడాయల చారులును, నొప్పుగల యుప్పురసంబులును, రుచుల నివ్వటిల్లు గువ్వలయానంబును, ప్రతిలేని యతిరసంబులును, గుత్తులగు సారసత్తులును, చొక్కంబు లగు [1]చక్కెరబుగడలును, నొప్పుమీరు నప్పం బులును, రాణగల పేణగములును, బ్రణుతింపఁదగు మణుఁగుబూవులును, నెక్కుడగు చక్కెర [2]మండెగలును, అసగొలువు నూసువులును, రాణించు పేణీలును, దండిగల మెఱుంగుమండెగలును, పసిమిపసగలుగు గసగసల మండెగలును మెచ్చువచ్చు నచ్చుకజ్జాయంబులును, (పొగడఁద)గు పొగడ పూవుల కజ్జాయఁబులును [3]లేమిగలు పాలకజ్జాయంబులును, మెరుఁగులు గల నురుగులును, చిత్రంబు లగు నేత్రంబులును, గరగరికలుగల గరివడలును, సాంద్రఁబు లగు చంద్రకుండంబులును, తెప్ప లగు పప్పురొట్టెలును, బొంగ రంబులు [4]నంగరొల్లెలును, లడ్డుకంబులు, నిడ్డెనలును, మిన్నగల జున్ను లును, మిక్కిలి యగు నుక్కెరలును, నెన్నఁదగు పన్నీరుపాయసంబు మొదలగు పాయసంబులును, రసాయనంబులును, జీనిచక్కెరలును. కండ చక్కెరలును, వీణాప్రియంబు లగు ద్రాక్షాఫలంబులును, నిర్జితసుధారసంబు లగు ఖర్జూరఫలంబులును, పలువగల కలవంటకంబులును, జంటలుగ దొడ్డుగా వడ్డింప, నకుంఠరుచులు మెఱయ, నాకంఠంబుగా భుజియించి, సారంబు లగు క్షీరంబులు గ్రోలి, పొడము బడలికల నొరగి చిఱుచెమట లడఁగ విసరుకొనుచు, లేచి కరంబులకు [5]వార్చిరి; యవ్వేళ నవ్విజయ

1. చక్కెరబురుడలను 2. మండిగలను 3. లేమిగల 4. నంగరవొల్లెలను 5. క. వార్చి

రాఘవవిభుండును, నతిరాజసంబునఁ బ్రతిలేని రతనంపుగద్దియమీఁదఁ గొలు
వుండు నవసరంబున. 58

వ. ఆరాజచంద్రదన్ను (పాలకుండు) 59

తే. గీ. కుంకుమంబును గస్తూరి సంకుమదము
కుందనపుగిన్నియల నించికొంచు వచ్చి
నొనరు మన్నరుదాసున కొసఁగి వేడ్క
బంధు(వర్గంబు)లకు నిచ్చెఁ బ్రౌఢి మెఱయ. 60

వ. మఱియును. 61

క. తెల్లని యాకుల కవిరెలు
మొల్లపువాసనల పోఁకముక్కలును జాళ్వా
పళ్లెరములందు నింపుచుఁ
గొల్లలుగా నిచ్చె బంధుకోటుల కెల్లన్. 62

నా గ వ ల్లి

వ. ఇవ్విధంబున వివాహోత్సవంబు నివ్వటిల నాలవ దినంబున. 63

సీ. అందంబుమీరంగ నాచార్యవర్యుండు
నాగవల్లి యొనర్చు నయముతోడఁ
[1]బంచవన్నెల నిగ్గు బాగుగాఁ గనుపట్టఁ
బ్రోలు వ్రాయింపుచుఁ బ్రోదిగాఁగ
నలుదిక్కులను జిత్రకలశముల్ హవణింప
[2]జోతుల దీపముల్ సొరిది వెలయఁ
బరఁగ నుప్పెనుఁగఁ బప్పెనుఁగల వ్రాసి
యిరుగడలందును నింపునింపఁ

తే. గీ. బూని వేమరు నాగపసానిచేత
దేవతల పూజసేయించి తీవి మెఱయ
శేషహోమంబుఁ గావించి చెలువుగాఁగ
దంపతులఁ బెండ్లిపీఁటపైఁ దనర నిల్పె. 64

1. బంచెవన్నెల 2. జోతుల

వ. అంత. 65

క. వేమరు మంత్రముఁ జెప్పుచుఁ
గోమలికిని నాగవల్లి కుతికం టమరన్
బ్రేమంబుమీరఁ గట్టెను
శ్రీమెఱయ విభుండు బుధులు జేరి నుతింపన్. 66

సీ. ఆచార్యవర్యుండు నప్పుడు ప్రోలున
కిరుగడ నవ్వధూవరుల నునుప
నుప్పేనుఁ గిచ్చెదఁ బప్పేనుఁ గిమ్మని
విజయరాఘవమహీవిభుఁడు బల్కఁ
సిగ్గుచే నయ్యేడఁ జెలఁగి నాయేనుఁగ
పదిలఁతు లని పల్కె భామ నగుచుఁ
బప్పేనుఁ గిచ్చెద నుప్పేనుఁ గిమ్మని
పెండ్లికూఁతు రడుగఁ బ్రేమమీరఁ

తే. గీ. గొమ్మ! నాయేనుఁ గిది పదికోటు లనుచుఁ
బలుక మన్నారుదాసుఁ డాపడఁతితోడ
నతులితామోదమునను దంపతులఁ జూచి
నవ్వి రందఱు కలకలనాద మెసఁగ. 67

వ. అంతట. 68

సీ. రతనాల కడియంబు రహిమించు ముక్కలి
హేమకుంభమునందు నెసఁగ నుంచి
దంపతు లయ్యేడ నింపుమీఱెడు వేడ్కఁ
గూరాడునీరాడు కూర్మిఁ దొణఁకఁ
గడియంబు ముంగర కలికిచేఁ దగిలిన
నింతిచే మీఁదని యింతు లనిరి
మఱియొకసారి యామన్నారు దాసుండు
పడఁతిచేఁ జిక్కిన కడియ మపుడు

తే. గీ. గోట నొక్కుచుఁ దాను గైకొన్నయపుడె
చాల హాసంబు చేసి యాచార్యవరుఁడు
విజయరాఘవమేదినీవిభుని జెయ్యె
మీఁ దటంచును బల్కెఁ బ్రమోద మమర. 69

పాన్పు

సీ. విజయరాఘవమహీవిభుఁడు దా నప్పుడ
యింతితోఁ గూడి పాన్పెక్కి వేడ్క
దంపతులకు నెల్లఁ దాంబూలఫలములు
వరుసగా నొసఁగుచు వైభవమున
భాసురలీల సువాసినీజనులకు
మూసి వాయనములు ముదిత యొసఁగ
బంగారుతొట్లఁ దా రంగుమీరఁగఁ బట్టి
లాలియూఁపుచు శుభలక్షణముగఁ

తే. గీ. బగిదిఁ బెట్టించుకోవలె బాగుమీరఁ
బద్మలోచన! బాలునిఁ బట్టు మనియె
[1]బొక్కసము నించి వచ్చెద భూపవర్య!
బాలు నిటు బట్టు మనియెను భామ వేడ్క. 70

క. ఆచార్యపుగుషు లప్పుడు
నాచార్ తిరుమొళియు జదువ [2]నారికడంబుల్
ధీచతురత దొల్లించిరి
ఆచార్యులు హెచ్చరింప నందము గాఁగన్. 71

రాజచంద్రుఁడు వధూవరులకు బహుమతుల నొసంగి, పుత్రికకు బుద్ధులు సెప్పుట

సీ. రాజచంద్రవిభుఁడు రతనాలకడియముల్
కడు నించు ముత్తెల కంఠసరులు
ఘన మైన చౌకట్లు కంఠమాలికయును
వెలహెచ్చు చుఱుకు కెంపులతురాలు
పలకవజ్రంబుల బాగైన పదకంబు
చెలు వైన పచ్చల చిలుకతాళి
పగడంపుపిడివంకి బలవై రివజ్ర మర్
పేరు గల్గినయట్టి పెద్దకత్తి

1. బొక్కిసము క. బొక్కసము 2. నారికెడంబుల్ క. నారికెడంబుల్

తే. గీ. [1] ప్రబలు నైరావతము మించు భద్రకరులు
నఖిలలక్షణయుతజవనాశ్వములును
హేమగిరి నైనఁ దృణముగాఁ నిచ్చునట్టి
యల్లునకు నిచ్చె నప్పుడు [2]హారుషమునను. 72

వ. అనంతరంబ. 73

సీ. వెలలేని తొడవులు వింతలౌ కోకలుఁ
రవికెలు పాపడల్ రంగుమీరు
రతనాల మంచముల్ రాణించు పఱపులు
చెలువైన యొరగులు తలగడలును
బాగుమీరినయట్టి బంగారుబొమ్మలు
పంచవన్నె చిలుకపంజరములు
కస్తూరివీణెలు గందంపుమానులు
జవ్వాదిపిల్లులు జాలిపీఁట

తే. గీ. చెలుల దాదుల మఱియు దాసీజనంబు
పరఁగఁగా నిచ్చి తనముద్దుపట్టి కపుడు
ఘనతచేఁ బదిలక్షల గ్రామములను
బసుపునకు నిచ్చి యెంతయుఁ బ్రాభవమున. 74

క. అక్కా! దగ్గఱ రమ్మని
యక్కునఁ జేర్చుకొని చాల హర్షము మదిలో
నెక్కొనఁగ శిరసు మూర్కొని
చక్కని తనపట్టిఁ జూచి జనకుం డనియెన్. 75

సీ. ప్రేమతో నినుఁ బిల్చి ప్రియుఁ డొసంగక నీవె
వివరించి ముప్పుగా వేఁడకమ్మ!
బహుమానముగఁ బిల్చి పతి నీకొసంగినఁ
గొంచె మంచును నీవిఁ గొసరకమ్మ!
నెనరుతో రమణుండు నినుఁ బిల్వ నంపిన
నేయెడలను జాగు సేయకమ్మ!
ప్రాణవల్లభుఁడు నిన్ రావింపకయమున్న
బలిమి దగ్గఱబోయి నిలుపుమమ్మ!

---

1. ప్రజలు 2. క. హర్షమునను.

తే. గీ. భర్త లాలించె నని హెచ్చి పలుకకమ్మ !
మగని మాటలకును మారుమలయకమ్మ !
ప్రాణనాయకు మతమె చేపట్టవమ్మ !
విభుఁడె దైవం బటంచు భావింపవమ్మ ! 76

అప్పగింత

క. అని యిటువలె బోధించిన
మనమున హర్షించి మిగుల మమతలు హెచ్చన్
వినయంబుమీర మ్రొక్కను
తనతండ్రికిఁ గాంతిమతియుఁ దద్దయు భక్తిన్. 77

క. మ్రొక్కిన పుత్రిక నప్పుడు
గ్రక్కున దీవించి మిగుల గౌరవ మొప్పన్
మక్కువ నాచార్యునకును
మొక్కింపుచు నపుడు బలికె ముచ్చట మీరన్. 78

సీ. ఆచార్య ! నిను నమ్మి యాత్మజ నిచ్చితి
బాల యేమెఱుఁగని గోల గనుక
[1]వేమారు మీతోడ విన్నవించెదను మీ
ప్రియపుత్రుతోఁ దెల్పి ప్రేమమీర
సవతు లిందఱిలోనఁ జాల మన్ననమీర
నాపట్టిఁ జేపట్టి [2]నడపు మనుము
బహుతపంబు లొనర్చి బాలను గన్న యా
మమతఁ బల్కెదఁ బలుమారు నేను

తే. గీ. మాకుఁ బనియేమి యిక తండ్రిమారు నీవు
మేల్మిమీరఁగ నడపిన మీకె ఘనత
యనుచు వినయోక్తులను బల్క యానృపాలుఁ
డొప్పుమీరఁగఁ గన్నియ నొప్పగించె. 79

1. వేమరుమాతోడ క. వేమరుమాతోడ 2. నడపుమనుచు

సీ. అల్లునివద్దికి నంత నెంతయు వేడ్కఁ
దనయఁ దోడ్కొనివచ్చి వినయ మమర
విజయరాఘవభూప ! వినవయ్య నామాటఁ
బరఁగ మే మొనరించు భాగ్యమహిమ
[1]నల్లుఁడ వైతి వీ వందఱు గొనియాడ
ధన్యుండ నైతిని ధరణిలోన
మమత నే సాఁకిన మందెమేలంబునఁ
జెల్లుబడిగ నుండు నుల్లమునను

తే. గీ. నేర్పునేరము లన్నియు నీవె యోర్చి
కరుణమీరఁగ నేలుమీ కన్య ననుచుఁ
దనర నప్పుడు మన్నారుదాసునకును
నొప్పగించెను మదిఁ బ్రేమ యుప్పతిలఁగ. 80

కాంతిమతిని దల్లి యాశీర్వదించుట; వధూవరు లూరేఁగుట

వ. అయ్యవసరంబున. 81

సీ. బంగారు తెంకాయ పండ్లును బసుపును
దాంబూలములు క్షేమతండులములు
నొప్పైన రతనాల యొడిగట్టు గిన్నెయు
నొడి బాలకృష్ణుని నొనరఁ దెచ్చి
తల్లి దా నొడి నించి తన ముద్దుపట్టినిఁ
గౌఁగిటఁ జేర్చుచు గారవమున
వెలయంగఁ బతిఁగూడి వెయ్యేండ్లు మనుచును
దనయులఁ గనవమ్మ తల్లి ! నీవు

తే. గీ. చెలఁగి పతిసేవ సేయుచు స్థిరముగాఁగ
వన్నె వాసియుఁ దేవమ్మ! వంశమునకు
సవతు లందఱు గొనియాడ జగతిలోన
సాటిలేకనె వర్ధిల్లు చల్లఁగాను. 82

వ. అని దీవించిన. 83

---

1. అల్లుఁడవైతివి అందరుగొనియాడ

క. అప్పు డల రాజచంద్రుఁడు
ముప్పిరిగొను ప్రేమఁ దనదు ముద్దులపట్టిన్
రప్పించి మిగుల వేడుక
నొప్పగు పల్లకిని నుంచి యూఱేఁగఁ బిలిచెన్. 84

వ. తదనంతరంబ. 85

సీ. విజయరాఘవమహీవిభుఁడు సంతసమున
దెల్లయేనుఁగ నెక్కి తేజ మమరఁ
గొమరుగా ముత్తెలగొడుగులు బట్టంగ
నుభయచామరములు నొనర వీవ
మేళవాద్యంబులు మిన్నంది మ్రోయంగఁ
బగలువత్తుల కాంతి ప్రబల మిగుల
నెడలేక దివ్వటీల్ పేరాళముగఁ బూన
బాణవిద్యలు చాల భాసిలంగ

తే. గీ. సరసచతురంగబలములు సందడింపఁ
బ్రజలు చూడంగఁ గన్నులపండువుగను
వనితయును దాను నూరేఁగి వచ్చి యపుడు
మన్ననారుల సేవించుచెన్ను మీర. 86

క. ఏనుఁగను డిగ్గి యప్పుడు
మానినియునుఁ దాను మిగుల మచ్చికమీరన్
గానుకలు వేడ్క నొసఁగుచు
శ్రీనిధి మన్నారులకును జెలఁగుచు మ్రొక్కెన్. 87

క. ముదమున నంబులు దనకున్
ముదితకుఁ దీర్థప్రసాదములు సాదింపన్
బొదలెడు భక్తిన్ జేకొని
హృదయము వికసింప మగుడ నేనుఁగ నెక్కెన్. 88

వ. ఇవ్విధంబున నవ్వసుమతీశ్వరుండు జవ్వనియునుం దాను నూరేఁగి వచ్చి
సుముహూర్తంబున. 89

క. నగరిహాజారముచెంగటఁ
బొగడఁగ నేనుగను డిగ్గి భూవిభుఁ డమరన్
దగ నింతి చెట్ట బట్టుక
జిగి మించిన పెండ్లిచవికెఁ జేరఁగ వచ్చెన్. 90

క. అంగనయుఁ దాను నప్పుడు
బంగరుపీఁట న్వసించి భామలు మది ను
ప్పొంగుచు సేసలువెట్టఁగ
[1]రంగలరుచు నుండె విజయరాఘవుఁ డంతన్. 91

పడఁతులు శయ్యాగారము నలంకరించుట; సంయోగ వియోగశృంగారములు

సీ. బంగారు పడకింట బాగుగా నొక యింతి
రతనాల మంచంబు రహి నమర్చె
సొగసుమీరిన యొక్క శుకవాణి కుంకుమ
పూలపాను పమర్చెఁ బొంకముగను
మిక్కిలి వేడ్కచే మెఱఁత యొక్కతె పట్టు
తలగడ లమరించెఁ జెలువుమీరఁ
గోమలి యొక్కతె కూర్చిన జాజులఁ
జప్పరంబునఁ గట్టె నొప్పుగాను

తే. గీ. మఱియు నొకకొంద ఱతివలు తఱచుగాను
గందమును గుంకుమంబును గస్తురియును
జాతిపన్నీరు నరవిరిసరులు సురఁటి
నిలువుటద్దంబు లచ్చట నిలిపి రెలమి. 92

క. అంగనలు కేళిభవనము
శృంగారించితిమి యనుచుఁ జెలువుగఁ దెలుపన్
బంగరుమంచముమీఁదను
రంగలరుచు నుండె విజయరాఘవుఁ డంతన్. 93

---

1. క. రంగలరుచు విజయరాఘవుఁ డంతన్.

క. కాంతిమతిఁ దోడితెమ్మని
యింతులతో విజయరాఘవేంద్రుఁడు బలుకన్
గంతునిచెంతకు నల రతి
కాంతను దోడుకొనివచ్చుక్రమ మమరంగన్. 94

క. ఎంతయు నీభవనము కడు
వింతగు శృంగారములను వెలసెను జాలన్
సంతసమునఁ గనుగొందము
కాంతిమతీ! రమ్మటంచుఁ గాంతలు బలుకన్. 95

సీ. సిగ్గుచే నప్పుడు చిఱునవ్వు నవ్వుచు
భామలు తనుఁ బిల్వు భావ మెఱిఁగి
ఘల్లుఘల్లని పాదకటకముల్ మ్రోయఁగా
రాయంచనడపుల రంగుమీర
రతనాల కమ్మల రహిమించు కాంతులు
చెక్కుటద్దంబులఁ జికిలిసేయఁ
దీరైన యాణిము త్తియముల హారముల్
కులుకుగుబ్బలమీద గునిసియాడ

తే. గీ. [1]అసదుఁగొ నసియాడఁగా నందముగను
వేడ్కతో వచ్చి యచ్చట విభునిఁ జూచి
సిగ్గు మురిపెంబు ప్రేమయుఁ జెలగ నపుడు
మగువ యపరంజికంబంబు మఱుఁగుఁ జేరె. 96

వ. ఆసమయంబున. 97

సీ. [2]ఇంత సిగ్గేటికే? యింతిరో నీకని
సంతసంబునఁ బల్కె సకియ యొకతె
[3]వనితరో! నేను నీమన సెఱుంగనె యని
సరసమాడుచు బల్కె తరుణి యొకతె
జాగేల సేసెదు? జాణరో! నీ వని
ముద్దుగుల్కుచు బల్కె ముదిత యొకతె
కంబము చాటేల? కాంతరో! నీ కని
మగువ యొక్కతె బల్కె మచ్చి కలర

1. అసుదు క, అసుధు 2. ఇంతి 3. వనితరా

తే. గీ. నింత బూటక మేలనే ? యిగురుఁబోఁణి !
నాఁడు మనవీథిలోన మన్నారుసామి
గరుడవాహన మెక్కుక కదలిరాఁగఁ
గంటి నీభావ మని యొక్క కలికి పలికె. 98

వ. అంత. 99

సీ. బాగుగాఁ గపురంపు బాగా లొసంగుచు
మడుపు లందీయవే మంజువాణి !
పంచదారను మించు ప్రాణేశుకెమ్మోవిఁ
బలుగంటిసేయవే కలువకంటి !
పయ్యెదఁ దొలగించి బటువుగుబ్బలచేతఁ
బతిరొమ్ము గుమ్మవే పద్మగంధి !
చిగురుఁ జానుపునకుఁ జెలువుండు రమ్మన
జాగేల సేసెదే ? చంద్రవదన !

తే. గీ. నెలయు వెన్నెలయునుఁ బలె చెలువుమీరి
నిండువేడుక విభుఁ డీవు నుండుఁడమ్మ !
అనుచుఁ గొందఱు చెలులు నెయ్యంబుమీర
మగనిచెంతకుఁ బిలిచిరి మగువ నపుడు. 100

సీ. సకులంద ఱిటువలె సరసతఁ బలుకంగ
సిగ్గుచే నదలించు చెలియఁ జూచి
గోల నందఱు నేల? గేలిసేసెద రని
చెలులు వారింపుచుఁ జెలువుమీర
నవ్విలాసవతి నెయ్యంబుతో నప్పుడు
కాంతిమతినిఁ జేరి గారవించి
బుజ్జగింపుచుఁ జాల బుద్ధులుఁ జెప్పుచు
మేదినీవరుపాన్పుమీఁద నుంచి

తే. గీ. తరుణి కడు ముద్దరా లిది తలఁచిచూడ
నీవు నెరజాణ వన్నిట భావ మెఱిఁగి
కొమ్మ నేవేళ దయ నేలుకొ మ్మటంచు
విజయరాఘవుతోఁ బల్కె వేడ్క మెఱయ. 101

వ. అంత. 102

తే. గీ. కాంతిమతియును విజయరాఘవుఁడు నిట్లు
నిండువేడుక శయ్యపై నుండువేళఁ
బనుల నెపములు గైకొని పణఁతు లెల్ల
దవ్వుదవ్వుల నుండిరి నవ్వుకొనుచు. 103

వ. అప్పుడు. 104

సీ. మన్నారుదాసుఁడు మగువరో! రమ్మని
చెంతకుఁ దియ్యంగఁ జే విదల్చు
మోహంబు మీరంగ ముద్దుబెట్టఁగఁ జేర
మో మటు ద్రిప్పును ముద్దుగులుక
గబ్బిగుబ్బలుఁ గేలఁ గదిసి పట్టఁగఁ జేర
సరగునఁ బయ్యెదఁ జక్కఁ జేర్చుఁ
గాంతలు హెచ్చగాఁ గౌఁగిలింపఁగ రాఁగ
నొడ్డించుకొని నిల్చు నొఱపు మెఱయఁ

తే. గీ. బోడము వేడుకచేఁ బోఁకముడి వదల్ప
మగుడ సిగ్గున బిగియింప మందగమన
నాతి మౌగ్ధ్యంబుఁ గనుఁగొని నవ్వుకొనుచు
విజయరాఘవుఁ డెంతయు వేడ్కమీర. 105

సీ. తొయ్యలి నప్పుడు తొడలపై నుంచుక
కొనగోరఁ దీరుగాఁ గొప్పు దువ్వి
మగువచెక్కిలి నొక్కి మక్కువమీరంగఁ
బుక్కిటివిడె మిచ్చి బుజ్జగించి
కోమలిగుబ్బలఁ గుంకుమం బలఁదుచుఁ
గౌఁగిటఁ జేర్చుచు గారవమున
మానిని మాటికి తేనెసోనల నించు
పలుకుల లాలించి భావ మలర

తే. గీ. నతఁడు మిక్కిలి ప్రౌఢనాయకుఁడు గనుక
భామకును దమి బుట్టించి ప్రేమమీర
సంతసము మించఁ జక్కిలిగింత లిడుచు
లజ్జఁ బాయంగఁ దోసెను లలన కపుడు. 106

తే. గీ. నీవి వదలించి యెంతయు నేర్పు మెఱయ
గళరవంబులు సేయుచుఁ గాంతిమతినిఁ

బచ్చువిల్తుని కేళిని బాగుమీర
విజయరాఘవుఁ డేలెను వింతరతుల. 107

సీ. ఓరి! బడలితి నంచు నువిద యప్పుడు బల్కఁ
బను లానతిమ్మని పలికె విభుఁడు
మడుపు లందించిన మగనికి నప్పుడు
పుక్కిటివిడె మిచ్చె బొలఁతి వేడ్క
నొయ్యారమునఁ జేరి యురమున నొరగినఁ
బ్రేమను సురఁటిచేఁ బ్రియుఁడు విసరె
రతిచేత బడలిన రమణి పాదంబులు
బ్రాణేశుఁ డొత్తెను బాగుమీరఁ

తే. గీ. బరఁగ నవ్విలాసవతి ముక్కు బల్కినట్టి
పలుకు లొకరొకరితోఁ దాము బలుకుకొనుచు
సరససల్లాపములు సేయు సమయమునను
విజయరాఘవుఁ డప్పుడు వెలఁదితోను. 108

ఏకశయ్యావిరహము

సీ. కొమ్మరో! నీగొప్పకొప్పుపూవులు వాడెఁ
జంపకసరములు సరవిఁ జుట్టు
మనిన నీసమయంబునందు నౌర! విభుండు
తనదు మోహపురాణిఁ దలచెఁ నను చు
నలుక నెమ్మదిఁ బూని యవ్వలిమొగ మయి
పవళించియున్నట్టి భామఁ జూచి
నేరములే కల్ల కారణం బేమని
తాను నవ్వలిమోముగా నతండు

తే. గీ. నపుడు పంజరమున నున్నయట్టి చిలుక
చక్కెరల ముద్దుబెట్టరా సామి! యనిన
మతిని శుకవాణిపలు కని పతి మగుడఁగ
వెలఁది యవ్వలిమోమౌచుఁ బతినిఁ గలసె. 109

మేలుకొలుపు

సీ. విజయరాఘవుఁడును వెలఁదియు నిటువలె
పొలయుల్కలను దీరి పొంకముగను
మరుకేళిఁ దేలుచు మమతలు మీరంగ
సరసవైఖరి నుండు సమయమందు
నరుణోదయంబైన నారాజు మేల్కొల్ప
సంగీతమేళంపు జతనుఁ గూడి
యతివ లప్పుడు జేరి యందంబు మెఱయంగ
సలలితరాగాతిశయముఁ దనర

తే. గీ. వేడ్కతో (మేలుకొలుపు)లు వినికిసేయ
జాళువాపాలకుండలు పూలసరులు
నిలువుటద్దంబు మొదలుగాగల వమర్చి
యూడిగంపుచెలుల్ గాచియుండి రపుడు. 110

సీ. నిడువాలుఁగన్నుల నిద్దురనీటును
మురువుమీరినయట్టి మోవికాటు
చెమటచే జాఱిన చెలువైన తిలకము
లరజారు విరిసరు లలకములును
జెలువైన నెమ్మేని చిటులుగందంబులు
సందిటి నెలవంక యందములును
బడలికచే మించు నడలయొయ్యారము
తీరుగాఁ బెడఁగొన్న హార మమరఁ

తే. గీ. గాంతిమతివల్వ విజయరాఘవవిభుండు
విజయరాఘవుదుప్పటి వెల(ఁది గట్టి)
(రాసజసంబు)న రతిరాజు రతి యనంగ
వచ్చి రిరువురు మిక్కిలి వన్నెమీర. 111

కాంతిమతితోఁగూడి విజయరాఘవుఁడు శ్రీరాజగోపాలు ననేకవిధముల నుతించి జనులు బహుభంగులఁ బొగడ నిజనగరంబైన తంజాపురిని బ్రవేశించి సుఖంబున నుండుట

వ. ఇవ్విధంబున జవ్వనియుం దాను కేళీభవనంబు వెడలివచ్చి విజయరాఘవ మహీవిభుఁ డహార్ముఖంబున నిత్యకృత్యంబులు నిర్వర్తించి నామతీర్థం బఱి

యాకాంతిమతి మున్నుఁగాఁగల యంగనలుం దానును జెంగమలాంబికా రాజగోపాలకులసన్నిధి నిల్చి పెన్నిధిఁ గన్న చందంబున నానందింపుచు నామన్ననారులకు నన్నివిధంబులం బూజలు గావించి యిట్లని స్తుతియించె.

విన్నపము

శ్రీరాజగోపాల! త్రిభువనసుజనసంరక్షణలోల! సంక్రందనాదిసురబృంద వందితచరణారవింద! [1]అడియని విన్నపము వడిగ వినుము; మహానుభావు లైనయట్టి బ్రహ్మాదులు నీమహిమఁ దెలియనేర రనిన నే మిమ్ము వినుతింప నెంతటివాఁడను? మిమ్మే శరణుజొచ్చి నమ్మితి, సతతంబు [2]మీదివ్య శ్రీకృత్పదంబుజములమీఁది భక్తి గలుగఁజేసి యాదరించి నన్ను రక్షింపవే కరుణారసమహిమ, సహజగుణసంపన్న! సంపంగిమన్న! (ఇదే సీస పద్యమున్ను.) * 112

వ. అని విన్నవించి మఱియు నిట్లని స్తుతియించె. 113

సీ. రక్షింతు నని ధాత్రి దక్షిణద్వారక
 భాసిల్లు వేల్పు మాపాలివేల్పు
చెంగమలమ్మతో శృంగారమహిమఁ గ
 న్పట్టిన వేల్పు మాపాలివేల్పు
రంగారు బంగారు చెంగోలుఁ గెంగేల
 గీలించు వేల్పు మాపాలివేల్పు
వెలఁదులు పదియాఱువేలను బ్రేమచేఁ
 బాలించు వేల్పు మాపాలివేల్పు

---

1. క. అడియేని. 2. మీదివ్యపదాంబుజముల. క. మీదుదివ్యశ్రీపాదాంబుజముల.

* సీ. శ్రీరాజగోపాల! త్రిభువనసుజనసం
 రక్షణలోల! సంక్రందనాది
సురబృందవందితచరణారవింద! య
 డియని విన్నపము వడిగ వినుము మ
హానుభావు లైనయట్టి బ్రహ్మాదులు
 నీమహిమఁ దెలియనేర రనిన
నే మిమ్ము వినుతింప నెంతటివాఁడను
 మిమ్మే శరణు జొచ్చి నమ్మితి సత

తే. గీ. తంబు మీదివ్యశ్రీకృత్పదంబుజముల
 మీఁద భక్తి గలుగఁజేసి యాదరించి
 నన్ను రక్షింపవే! కరుణారసమహి
 మసహజగుణసంపన్న! సంపంగిమన్న!

తే. గీ. పార్థసారథి చక్రి మాపాలివేల్పు
పద్మనేత్రుండు శౌరి మాపాలివేల్పు
భవ్యదాయి మురారి మాపాలివేల్పు
భక్తనిధి మన్ననారు మాపాలివేల్పు. 114

వ. అని మన్ననారుల సన్నుతించి యామన్నారుదాసభూపాలుండు సన్నిధివా
రొసంగు తీర్థప్రసాదంబులు స్వీకరింపుచు శ్రీకరం బగు క్షేమకారిదర్శనంబు
గావింపుచు సంతసంబున నంతట. 115

సీ. కరితురంగమశతాంగభటబృందంబులు
తనముందు వెనుక సందడిగ నడవ
బంగారుటనుసుల పట్టుదిండ్లమరించు
పల్లకీలను సతుల్ పరఁగ రాఁగ
భేరీమృదంగాదిభీమవాద్యధ్వనుల్
* దిక్కు లెల్లను నిండి పిక్కటిల్ల
నవరత్నమయకేతనప్రభావళిచేత
నంబరం బతిచిత్ర మై చెలంగఁ

తే. గీ. దరలి యత్తఱి నిజరాజధాని యైన
తంజపురినిఁ బ్రవేశించి తనర నచట
బహువిధాలంకృతులు గల్గి రహిఁ జెలంగు
రాజవీథుల వచ్చుచో రాజముఖులు 116

సీ. ఈరాజకులచంద్రుఁడే కదా లోకంబుఁ
జల్లఁగాఁ బాలించు సరసుఁ డనఁగ
నీమనోజ్ఞాకారుఁడే కదా యెంచఁగ
మానినీమోహనమదనుఁ డనఁగ
నీకృపాగుణశాలియే కదా వసుమతీ
పాలనశ్రీరామభద్రుఁ డనఁగ
నీశౌర్యసంపన్నుఁడే కదా కదనోగ్ర
వీరారిభేదనవిజయుఁ డనఁగ

తే. గీ. ననుచు సేసలు చల్లఁగ ననుచు వేడ్క
రమణులును దాను శుభముహూర్తంబునందు

* తెలుగులిపిలోని మూలగ్రంథములో నింతకుఁబైన లేదు. (M. 246.)

విభవముల మించు నగరు ప్రవేశమగుచుఁ
జెలువ మన్నారు సేవించి చెలువుమీర. 117

సీ. ఖాసిల్లు రాజగోపాలవిలాసంబు
నందు సువర్ణసింహాసనమున
నాకాంతిమతి మొదలైన ప్రియాంగనల్
కోరి యిర్వంకలఁ గొలువు సేయఁ
గొలువుపొందఁ గొలువుండి పుత్రులు పౌత్రులు
తామరతంప రై దండఁ దనర
నల శ్రీనివాసతాతాచార్య(వర్యులు)
సరసప్రసంగముల్ సారె సేయ

తే. గీ. సకలతారావృతుం డైన చంద్రుఁ డనఁగ
(విశదనిర్మల)చంద్రికల్ దిశల వెలయ
విజయరాఘవమేదినీవిభువరుండు
చెలఁగుచున్నాఁడు శోభనశ్రీలు వెలయ. 118

వ. మఱియును. 119

సీ. సమదమాయావాదతిమిరంబు లణఁగింప
నుదయించు బాలసూర్యుం డనంగ
నతులితశ్రీవైష్ణవాంబోధులకు వృద్ధి
నవరించు సితపక్షచంద్రుఁ డనఁగ
[1]అఖిలాధ్వగశ్రేణి కనివార్యఫలములు
ధర నిచ్చు నవకల్పతరు వనంగ
సకలయాచకలోకచాతకసంఘంబు
(కడు దృష్ణ నణఁచు మేఘుం) డనంగ

తే. గీ. బుధజనస్తుతసత్కళాభోజుఁ డనఁగ
మన్ననారు(ల సేవించి మనిన ఘనుఁడు)
వివిధవైభవములఁ జాల వినుతిఁ గాంచి
తనరుచున్నాఁడు మన్నారుదాసవిభుఁడు. 120

1. అఖిలధ్వఙ్క్షశ్రేణి.

సీ. శ్రీరామభద్రనిర్మిత మైన యాసేతు
వెన్నివేలేండ్లు దా నెసఁగుచుండు
నల విభీషణుఁడు నత్యకలంకమతి లంక
నెన్నివేలేండ్లు దా నేలు(చుండు)
(చిలువల)గమి కాఁడు నిల నెన్నివేలేండ్లు
సొంపుమీరఁగ భరియింపుచుండు
....
....
....
....
....
.... 121

ఫలశ్రుతి

సీ. నావిభుఁ డైన మన్నారుదాసునిచేత
ముదమున మంజరీముఖకృతులను
బొగడొంద నంకితంబుగఁ గాంచు శ్రీరాజ
గోపాలశౌరికిఁ గోర్కెమీర
నేనంకితముసేయు నిటువంటి **మన్నారు
దాసవిలాసంబు** ధరణిలోనఁ
బరమభాగవతునిచరితంబు గావున
వినిన వ్రాసిన చదివిన జనులకు

తే. గీ. నాయురారోగ్యపుత్రపౌత్రాభివృద్ధి
ఘనకనకముఖ్యవస్తువాహనసమృద్ధి
నిరుపమానకవిత్వపాండిత్యమహిమ
కలుగు నాచంద్రరవితారకంబుగాఁగ ! * 122

---

* ఈ సీసపద్యము ప్రథమ ద్వితీయాశ్వాసముల కడపటను M. No. 246 సంఖ్యగల గ్రంథమునఁ గానంబడియెడివి. గ్రంథాంతమున నుండుటయే యుచిత మని భావించి యిచ్చోటను చేర్పఁ బడినది.

PRINTED AT

THE

VIJAYA PRESS, CHITTOOR. (A. P.)

పద్యానుక్రమణిక

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
అ			
అంగనయుఁ దాను నప్పుడు	5	91	113
అంగనలు కేళిభవనము	,,	93	113
అంతట విలాసవతియును	3	75	70
అందంబుమీరఁగ నాచార్య	5	64	106
అందపుడు వధూవరులకు	,,	53	103
అందమౌ పదముల యందెల	2	33	30
అంబుజసంభవుండు విను	1	93	19
అంబుజేక్షణ సఖుల ముఖాం	3	41	60
అక్కా దగ్గఱ రమ్మని	5	75	109
అగణితధాన్యరాసులను	1	91	18
అతివపాదంబుల యందంబునకు	3	57	65
అతులకవితాప్రసంగ	1	16	5
అతులకీర్తివిశాలుఁ డాతిమ్మ	1	34	8
అతులితవాగ్విలాసమున	1	48	11
అత్తఱి సుముహూర్త మనుచు	5	45	101
అన విని గోపాలుఁ డాచంద్రు	4	34	82
అన విని యాచార్యుఁ డారాజు	,,	51	85
అని చెలి మెచ్చరింపుచు	2	78	42
అని చెలి బల్కఁ గాంతిమతి	3	29	57
అనిన విని రాజచంద్రుఁడు	4	49	85
అని పలికి తెలిసి మఱియును	3	17	55
అని పలుకు చెలులమాటలు	4	29	81
అని యవ్విలాసవతి బల్కిన	3	64	67
అని యానతిచ్చినట్లైనను	1	53	12
అని యింతితోఁ బల్కి యనుమతి	3	46	61
అని యిటువలె బోధించిన	5	77	110
అని యిట్లు వినుతిసేయుచు	4	41	84
అని లాలింపుచు నవ్విలాసవతి	3	68	68

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
ఆనుచు నాలోచనలు సేయునట్టి	3	74	69
అనుపమగతి మించు తను కాంతిచే	,,	59	66
అపరంజిప్రతిమల హరువులు	5	7	93
అపుడు రఘునాథభూజాని	1	62	13
అప్పు డల రాజచంద్రుఁడు	5	84	112
అప్పుడు ఘన మగు సిగ్గున	3	30	58
అప్పురంబు నందు నతివిచిత్రం	1	94	19
అప్పురి తుంగశృంగసముదంచిత	,,	84	17
అప్పురిని రేలు నెలరా	,,	86	17
అమర సింగారించితిమి	2	61	37
అమ్మనుజాధినాథుని ప్రియాంగన	1	49	11
అయ్యదినముల రామభద్రమ్మ	,,	18	5
అల చినచెవ్వనృపాలున	,,	36	9
అల పురిలోపలం బరఁగు	,,	88	18
అలరఁ బ్రత్యతుపాంచాలాది	3	60	66
అల రామదేవరాయల	1	41	9
అల్లుని వద్దికి నంత నెంతయు	5	80	111
అవసరమువారు దెలుపఁగ	4	38	83
అవ్వనజాసను రాణిని	1	35	8
అసురుసు రనుచుఁ ముద్దులు	2	57	36
ఆ			
ఆకృష్ణక్ష్మావరునకు	1	32	8
ఆచార్య నిను నమ్మి యాత్మజ	5	79	110
ఆచార్యపురుషు లప్పుడు	5	71	108
ఆచార్యవర్యుండు నప్పుడు	,,	67	107
ఆ జాతి నుద్భవించిరి	1	29	7
ఆ తిమ్మ నృపాలునకుఁ	,,	33	8
ఆదిమఫణి యన బుధుల	,,	11	2
ఆ పల్కు చెలుల పల్కులు	2	62	37
ఆ మాట చెవుల నమృతము	4	60	87
ఆ మాట లాలించి యారాజు	,,	53	86

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
ఆ యచ్యుతభూవరునకు	1	39	9
ఆ రమణి మది విచారము	3	40	60
ఆ రాజచంద్రనృపతియు	5	38	100
ఆ రాజచంద్రుఁడు గారాపు	,,	26	97
ఆ రాధామాధవులు	2	5	23
ఆ వంశంబునఁ గృష్ణధరావరుఁడు	1	31	8
ఆ వివాహపు వేదియందు	5	21	96
ఆ వెంపరాజపుత్రిక	1	45	10
ఇ			
ఇంత సిగ్గేటికే యింతిరో	5	98	114
ఇంతిరో చూచితే యీ కల్కి	3	21	56
ఇందుబింబద్యుతి కెనవచ్చు	2	40	31
ఇట్లు సౌధంబు డిగ్గి యా	,,	51	35
ఇతని గుణంబులుఁ బొగడఁగ	1	68	15
ఇది వేళ తనకని యిచ్చెను	3	52	64
ఇవ్విధమున సైగ సేసుక	2	19	27
ఈ			
ఈ పదునాల్గు లోకముల	1	89	18
ఈ రాజకులచంద్రుఁడే కదా	5	117	120
ఈరీతిని చెలు లందఱు	2	75	41
ఈరీతి నిద్రింప నారేయి వేఁకువ	,,	52	35
ఈ విజయరాఘవేంద్రుఁడె	1	69	15
ఈ విధమున మరుఁడు ధనుః	4	11	75
ఎ			
ఎంతటి కార్యం బైనను	3	28	57
ఎంతయు నీభవనము కడు	5	95	114
ఎంతయు వేడుక నీక్రియ	2	92	46

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
ఎంతయు వేడ్క గాంచె	2	3	23
ఎదురుక తోడితెచ్చి తన యిష్ట	4	61	87
ఎనయఁగ నవ్విలాసవతి యింపుగఁ	,,	3	73
ఎన్నడు గల్గునో హృదయ	2	66	38
ఎన్ని విధముల భేదంబు	,,	43	32
ఎపుడు నే వచ్చిన నెదురు	4	26	80
ఎలనాగ చూచితే యీ విభు	,,	21	37
ఎలమావితోఁట లాయము	3	10	97
ఎలమిని నీవు కాంతిమతి	,,	63	65
ఎలమిని మదీయజీవన	5	47	102
ఏ			
ఏనుఁగను డిగ్గి యప్పుడు	,,	87	112
ఏమి తపం బొనరించితొ	3	37	60
ఏమి తపం బొనర్చిరో మహీ	2	48	34
ఏరాజచంద్రుండు శ్రీరాజ	1	14	3
ఐ			
ఐరావతములీల నంద మై	5	34	99
ఒ			
ఒండరు మూఁపులు నిజభుజ	2	86	45
ఒఱపగు యాగధూమముల	1	81	17
ఓ			
ఓరి బడలితి నంచు నువిద	5	108	117
క			
కంజాతబంధురథహయ	1	77	16
కనుఁగొను చెలువము	2	79	42
కనురెప్ప వ్రేసినఁ గన్నులకును	,,	68	39

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
కన్నియ నిండఁ మడిగినఁ	3	25	57
కన్నులు గండుమీలు తొలుకారు	1	90	18
కరధృతమణివేత్రునకుఁ	,,	72	15
కరపద్మశంఖచక్రము	,,	37	9
కరపరిచితవేత్రా కంసదోర్గర్వ	4	72	91
కరముల రతనాల కడియముల్	5	13	94
కరితురంగమశతాంగభట	5	116	120
కరుణారసముఁ జిల్కు	2	23	27
కాంచి సుపర్ణుపై మునుపు	,,	39	31
కాంతిమతిచేత నెంతయు	,,	99	48
కాంతిమతిఁ దోడి తెమ్మని	5	94	114
కాంతిమతినిఁ బెండ్లాడిన	4	66	88
కాంతిమతి యిట్లు కంతుని	3	20	55
కాంతిమతి యిట్లు గనుఁగొని	2	50	35
కాంతిమతియు నవ్వనమున	3	72	69
కాంతిమతియును విజయరాఘవుఁడు	5	103	116
కాంతిమతియున్న భావము	2	71	40
కాన్కగా నప్పుడు కావళ్లతోఁ	4	69	90
కుంకుమంబును గస్తూరి సంకుమదము	5	60	106
కుందనపుఁ బళ్లెరంబుల	2	98	48
కుందముల్ వికసించు	1	17	5
కురిసెఁ బువ్వులవానలు	,,	61	13
కురులు నున్నగ దువ్వి గొప్పకొ	2	67	39
కురులు నున్నగ దువ్వి గొప్పగా	,,	31	29
కులమున గుణమున రూపున	3	62	67
కులుకు గుబ్బలమీఁదఁ గుంకుమం	,,	13	53
కువలయమిత్రుఁ డౌచుఁ దనకుం	1	78	16
కేల్మొగిచెద మృదుసూక్తుల	,,	10	2
కొమరు మీరిన నవపల్లవ	2	8	24
కొమ్మరో చూచితే గుంపులై	,,	76	41
కొమ్మరో నీ గొప్పకొప్పుపూవులు	5	109	117
కోటలఁ గొత్తళంబులను	2	28	29

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
కౌస్తుభమణివక్షునకుఁ	1	73	16
గ			
గజతురంగమధేనుకల్పనగంబులు	1	101	20
గజయానపాలిండ్లు గజనిమ్మ	3	58	65
గోభిలమౌనీంద్రనుత	2	110	49
ఘ			
ఘనమణిభూషణసహితయు	5	42	101
ఘన మైన నక్షత్రకంఠమాలికయును	,,	18	95
ఘనవాద్యంబులు మ్రోయఁగ	,,	41	101
చ			
చందమామను మించు చందంబు	2	45	33
చందమామను మించుఁ జక్కని	4	65	88
చంద్రకాంతములందు	3	3	51
చంద్రునకు రోహిణి హారి	1	46	11
చక్కదనము సూచి సొక్కి తి	3	15	54
చతురాస్యుం డనఁ దగు నీ	1	21	6
చతుర్ముఖసమర్చితా సకల	3	86	71
చల్లని సమీరములు	2	11	24
చల్వలు గల్గ నాసుతుని	,,	21	27
చవిఁ గనినారుగా యమృత	1	92	18
చింతిలకుము కాంతిమతీ	3	38	60
చిన్ననాఁడే రత్నసింహాసనం బెక్కి	2	44	32
చిమ్మనగ్రోవుల జలములు	,,	89	46
చెంగమలాహృదయాంబుజ	1	108	22
చెందిన వేడుకతో నిజ	5	32	99
చెదరిన ముంగురుల్ చెలువంబు	3	27	57
చెలియ నీవను తేప గలిగియుండగ	,,	81	71

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
చెలి యిటు కలఁ గని మేల్కొని	2	53	36
చెలులతో నీమాటఁ జెప్పిన	,,	65	38
చెలులార యింత సేపును	3	52	56
చెలువుగ ఫాల్గుణోత్సవము	,,	63	68
జ			
జగతిఁ దులాపురుషహిరణ్య	1	66	14
జనసుతుం డగు రాజచంద్ర	5	55	103
జనసుతుఁ డగు రాజచంద్ర	,,	40	100
జనలోచనోత్సవంబును	3	42	60
జలజముఖివయోలలిత	4	18	78
జవరా లున్న తెఱంగుఁ గాంచి	3	6	52
జాఱుదుపీఁట లెక్కి	2	91	46
ఠ			
ఠీవి విజయాఢ్యు సుతుని	1	52	12
త			
తడలేని నిత్యసత్రము వెట్టి	1	105	21
తనకు నే వస్తువుల్ తలిదండ్రు	3	24	56
తన చక్కదనము కందర్పచంద్రులకును	1	103	20
తనువునఁ బులుకలు నిండఁగ	2	25	27
తమ్మితేనియలను జిమ్ముచు	,,	87	45
తరుణిరో నీవు నాదగ్గఱ రమ్మని	4	12	75
తరుణీజనమానమద	2	9	24
తలఁపుచు నిట్లు నెమ్మదినిఁ	,,	70	40
తలిరుల శయ్యపై బహు	,,	58	36
తామరసాప్తతేజమున ధాత్రిని	4	44	84
తామరసాప్తపుత్రి యయి	,,	33	82
తావులు వెదచల్లెడు నల	2	32	30

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
తిలకంబుఁదీరుగా దిద్దెద	3	32	58
తులలేని నీ గుణంబులు	4	36	82
తెలిసితిమి నీదు కోరికఁ	,,	31	81
తెల్లని యాకుల కవిరెలు	5	62	106
తొయ్యలి నప్పుడు తొడలపై	,,	106	116
తొలుఁదొల్తఁ బసిఁడి యుయ్యాల	1	64	13
ద			
దారితదానవతతికిఁ	1	74	16
దిక్కుల నిండిన కీర్తుల	2	36	31
దిన మొకలక్ష భూదేవతో	1	43	10
దుముకింపుచుఁ దనతేజీ	4	10	75
దేవర యిటకుఁ వచ్చిన	,,	46	84
దొండపండును జూచి తొయ్యలి	,,	13	76
ద్వాపరయుగమునఁ జంద్రుఁడు	,,	32	82
ధ			
ధరఁ దమవంశమందు నొకదంతి	1	98	19
ధర నుతింపఁగఁ దగు ధైర్య	4	30	81
ధారుణిఁ దాపము దీఱఁ	2	103	48
ధారుణిపైఁ బరార్థముల	1	12	2
ధీరాజిలఁ జన వీరా	3	16	55
న			
నక్షత్రముల్ చుట్టునను రాగ	2	37	31
నగరిపురోహితు లప్పుడు	5	24	97
నగరిహజారము చెంగటఁ	,,	90	113
నలవసంతజయంతనలకూబర	3	36	59
నా విభుఁ డైన మన్నారుచాసునిచేత	5	122	112
నిడువాలుగన్నులు నిద్దురనీటును	,,	111	182

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
నీవి వదలించి యెంతయు నేర్పు	5	107	116
నీవు రచియించు నీ కృతి	1	22	6
నీవె శ్రీరాజగోపాల దేవుఁడ	4	35	82
నూటికి నొక్కొక్కటిగా	1	96	19
నూత్నగృహాగ్రసీమను మనోహర	,,	83	17
నెమ్మొగంబున నవనీసురా	,,	26	7
నెలఁత యొక్కతె చేరి	2	16	26

ప

పంచమియు శుక్రవారము	5	5	93
పంచరత్నంబుల బటు	,,	29	98
పండెను నీకోర్కె ఫలియించె	3	79	70
పంతముల్ వల్కి నాపతిని	,,	73	69
పక్షీంద్రుఁ డధిక	1	5	1
పడఁతి యొక్కతె మేన	3	7	52
పదముల హత్తించు పల్లవ	,,	8	,,
పదములు సరిలేని పద్మరేఖలఁ	,,	61	66
పన్నగశాయి చరిత్రము	1	8	2
పరమదయాగుణాభరణ	,,	109	22
పలుఁగన్ జైత్రుఁడు నవ్య	2	6	24
పలికిన మంతోడఁ బ్రతిమాట	,,	59	36
పలుచని చెక్కు నొక్కుచును	2	56	,,
పలుమారు నేఁబిల్వఁ బల్కవదేమిరా	3	14	54
పలుమారు బిలిచినఁ బలుకక	4	17	77
పాపటఁ దీర్చుచు బాగుగా	5	27	97
పాపటు బొట్టు చొప్పడు	,,	28	98
పురమునఁ గల జను లెల్లను	,,	36	100
పురిదెస త్రోవగా నడచిపోవు	1	82	17
పూని మన్నారుదాసుఁ బ్రోవ	4	24	80
పొంగుచు నప్పుడు మిక్కిలి	5	49	102
పొగడన్ మించిన చుక్కచాలు	2	107	49

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
పొడమిన నెమ్మేని బడలికల్	2	81	44
ప్రేమతో నినుఁ బిల్చి ప్రియుఁ	5	76	109
ఫ			
ఫణిపతి తా వహించు	1	4	1
ఫలియించె నీదు కోరిక	4	62	87
బ			
బంగరు తమ్మిదోయి	1	3	1
బంగరు పళ్ళెములోపల	5	57	104
బంగరుపెండ్లిపీఁటపయి బాగుగ	..	23	97
బంగారంపు టనంటి కంబములచే	,,	9	94
బంగారుకుండల బాగు మీరినయట్టి	4	7	74
బంగారు తెంకాయ పండ్లును	5	82	111
బంగారు పడకింట బాగుగా	,,	92	113
బలియును మున్నొక రెండగు	1	97	19
బహువర్ణంబులు బూని	4	50	85
బాగుగాఁ గపురంపు బాగా లొసంగుచు	5	100	115
బాహుబలయుతులు నిజ	1	100	20
బాహుబలశాలి మరుఁడు	2	7	24
బురుసాయిజారు మీఁదను	5	17	95
బృందావనంబునఁ బెంపొందు	2	26	28
భ			
భాసిల్లు రాజగోపాల విలాసంబు	5	118	121
భాసురకీర్తివిశాలా	4	70	90
మ			
మంగళవాద్యంబులతో	5	20	96
మగువ పుక్కిట నించు మధువున	2	77	42

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
మగువపైఁ గలిగిన మక్కువ	4	4	73
మచ్చికతో నాచార్యులు	,,	59	87
మదవద్ద్విరేఫలీలా	2	83	45
మనమునఁ దలఁచిన కోరిక	3	67	68
మనమున నించుక యేనియు	,,	44	61
మనవీథిలో నిన్న మన్నారుదేవుఁడు	,,	31	58
మనసిజకోటివిలాసా	1	107	21
మనసిజధన్వి జీర్ణకుసుమ	,,	87	18
మన్నారుకరగ్రహామహిమ	,,	9	2
మన్నారునకును మహనీయ	,,	38	9
మన్నారురథోత్సవమహిమ	4	55	86
మన్నారులకు నాత్మజుల	,,	9	75
మన్నరుదాసుని పలుకులు	,,	20	79
మన్నరుదాసునిఁ బొడగని	3	45	61
మన్నరుదాసుని సముఖము	,,	77	70
మన్నారుదాసనృపతికి	4	57	87
మన్నారుదాసనృపతియు	,,	68	90
మన్నారుదాసుఁ డప్పుడు	5	3	92
మన్నారుదాసుఁడు మగువరో రమ్మని	,,	105	116
మలయనిలయానిలుం డను	2	10	24
మలయుచు ధాత్రి నింద్రుఁ డగు	,,	105	49
మస్తుమీరుచుఁ జాల మదముతో	,,	46	33
మహనీయతర మైన	1	24	6
మాపులు వెన్నెలం గరగు	,,	85	17
ముందఱ ముత్తైదువగమి	5	35	100
ముదమున నంబులు దనకుఁ	,,	88	112
ముదమున నేవచ్చి ముద్దు	4	22	79
ముదితరో నీముద్దుమోము	,,	16	77
ముద్దు గుల్కెడు వీని మోము	2	47	34
మెచ్చితిమి నీదు కోర్కికి	1	51	11
మేలుకొని యేను మిక్కిలి	3	33	59
మేలైన బంగారుపూల	2	93	46

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
మొనబంట మడుపులు మోహంబుతో	4	6	74
మ్రొక్కిన పుత్రిక నప్పుడు	5	78	110
య			
యాదవతిలకుఁడె యితఁ డని	4	39	83
ర			
రంగుమీరిన యట్టి రతనంపు	2	74	41
రంజిల్లి మ్రొక్కి నిల్చిన	3	55	64
రక్షింతు నని ధాత్రి దక్షిణద్వారక	5	114	119
రతనాల కడియంబు రహిమించు	,,	69	107
రతనాల జంటిచే రహిమీర	,,	15	95
రతిదేవి న్మకరాంకునిఁ	2	96	47
రయముల మారుతమానస	1	99	20
రాజగోపాలుఁ డేటికి రాజవీథి	2	54	36
రాజచంద్ర వినుము రాజ	4	48	84
రాజచంద్రవిభుఁడు రతనాల	5	72	108
రాజచంద్రునకు నీరమణి	2	72	40
రాజీవలోచన రాజగోపాలునే	3	65	67
వ			
వక్షస్థలంబున వన్నె కెక్కి	2	41	32
వచ్చిన యాచార్యులకుఁ	4	25	80
వనితరో శృంగారవనము	2	73	40
వన్నెగ నందందిటువలె	,,	29	29
వరకుమారుం డయి యరుణాబ్జ	1	67	14
వరుఁ డైన విజయరాఘవ	5	39	100
వికచసరోరుహేక్షణ	2	104	48
విజయమునఁ గరుణచేతను	4	42	84
విజయరాఘవధీర విను నేఁడు	5	4	92
విజయరాఘవ నిన్ను వేడ్కతో	3	12	53

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
విజయరాఘవమహీవిభుఁడు దా గట్టించు	2	14	25
విజయరాఘవమహీవిభుఁడు దా నప్పుడు	5	70	108
విజయరాఘవమహీవిభుఁడు ముందుగ	,,	50	102
విజయరాఘవమహీవిభుఁడు సంతసమున	,,	86	112
విజయరాఘవమహీవిభునితో	3	71	68
విజయరాఘవమహీవిభుని బెండ్లాడుతే	2	63	37
విజయరాఘవమేదినీవిభుని గన్న	1	7	2
విజయరాఘవ మేదినీ విభుని నన్ను	2	101	48
విజయరాఘవుఁ గూర్తు వేడ్కతో	3	48	61
విజయరాఘవుఁడును వెలఁదియు	5	110	118
వినవయ్యా యాచార్యా	4	28	80
వినవయ్యా వేడ్కతో	,,	64	87
వినుము రఘునాథజనాథ	1	58	13
విరవాదులు సంపెంగలు	2	97	47
విరహిజనంబుమీఁద నవవిల్తుఁడు	,,	106	49
వెన్నెల యిడు నలజడికిఁ	3	5	51
వెన్నెలరాయఁడు స్మరుఁడు	,,	11	53
వెలలేని తొడవులు వింతతొ	5	74	109
వెలలేని భూషణమ్ములఁ	,,	30	99
వెలహెచ్చు పోరముల్ కొలఁది	4	15	76
వేత్రముఁ గేలఁ బూని	1	6	2
వేదమంత్రంబుల విప్రు లావేళను	5	52	103
వేమారు మంత్రముఁ జెప్పుచు	,,	66	107
వేమరును బ్రియుమాటలె	3	83	71
వైరుల తలమెట్టు వామపాదంబున	2	18	26

శ

శరదరవిందలోచనుని	2	35	30
శృంగారముల మించు చెలువైన	3	18	55
శృంగారైకరసంబు(లో)	1	19	5
శ్రీగలిగి చదువుసాముల	1	95	19

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
శ్రీచెంగమలావల్లభ	3	84	71
శ్రీతాతయార్యదేశికవర్య	1	56	12
శ్రీమత్కళావతీసుత	4	1	73
శ్రీరఘునాథధాత్రీతలాధీశ్వరుం	1	50	11
శ్రీరాజగోపహారికిని	1	71	15
శ్రీరాజగోపాలశౌరి కంకితముగా	,,	65	14
శ్రీరాజగోపాలశౌరి చెంగమ్మయు	3	56	64
శ్రీరామభద్రనిర్మిత మైన	5	121	122
శ్రీరుచిరాంగి యై	1	1	1
శ్రీలలనామనోజ్ఞపదసీమ	,,	28	7
శ్రీలలనావిహారణహారి	5	1	92
శ్రీవిజయరాఘవక్షితి	1	75	16
శ్రీవిజయరాఘవాధిపభావిత	3	1	51
శ్రీవిజయరాఘవాధిపభూవలయ	2	1	23
శ్రీవిద్యానిధి కొల్చువారి	1	2	1
స			
సంగీతము వినిపించఁగ	3	50	63
సంతతకాంతిఁ జెన్నలరుసారస	2	4	23
సంతసంబున నింక కంతుని	2	95	47
సంపూర్ణమనోరథుఁ డై	1	54	12
సకులంద ఱిటువలె సరసత	5	101	115
సతతముఁ దత్పురిఁ ద్విజులు	1	80	17
సమదమాయావాదతిమిరంబు	5	120	121
సమ్యగర్చాసదాసక్త	2	109	49
సరసకు నెగ్గడికత్తెను	3	53	64
సరిలేని దివ్యరత్నము	5	44	101
సారభుజాబలంబునను	1	42	10
సిగ్గుచే నప్పుడు చిఱునవ్వు	5	96	114
సురసన్నుతనిజచరణాం	3	85	71
సురేంద్రమౌళిరత్నకాంతి	4	71	90

పద్యములు	ఆశ్వాసము	పద్య సంఖ్య	పుట
సూర్యోదయంబున శుభ	5	11	94
స్వామి నీతోఁ దెల్పిన	3	69	68
హ			
హరిహయుఁడు మున్ను నఱికిన	1	79	16
హరువులు మీరంగ నల్లిన	2	84	45
హితమతి వైన యచ్చుత	1	60	13
హెచ్చుగ నామీఁద మచ్చిక	3	34	59
హేమారవిందమందిర	2	108	49